ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

4-6-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 125 పేజీలు: 10+4 వెల: 6.50

నటి హేమ హైదరాబాద్‌లో అరెస్టు 2లో

కౌంటింగ్ వేళ.. బిజెపి నేతల కీలక భేటీ 5లో

# జాతకాలు తేలేది నేడే

అసెంబ్లీ, లోక్‌సభ ఓట్ల లెక్కింపునకు అంతా సిద్ధం

అధికార, విపక్షాల మధ్య హోరాహోరీ పోరు

అత్యంత ఉత్కంఠను కలిగించిన ఎన్నికలు

ఫలితాలపై ఎవరి ధీమా వారిదే



**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో 2024 సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేడు జరుగుతుంది. ఈ ఫలితాల్లో ప్రజాతీర్పు ఎటు ఉంటుందో స్పష్టమవుతుంది. 2019 నుంచి 2024 వరకు అయిదేళ్ల పాటు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పరిపాలన సాగించిన ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి ప్రజలు తిరిగి అధికారాన్ని అందిస్తారా?, సంక్షేమంతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్న విపక్షనేత చంద్రబాబు ఆధ్వర్యంలో టిడిపి కూటమిని పాలన పగ్గాలను ప్రజలుఅందిస్తారా! అన్నది నేడు స్పష్టమవు తుంది. ఈ ఎన్నికల్లో అయిదేళ్లపాటు తాము అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలే తమకు పూర్తి విజయాన్ని ఇస్తాయని అధికార వైఎస్సార్సీ ఆశాభావంతో ఉంది. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిన అధికార పార్టీకి వ్యతిరేకంగా ప్రజలు తమకు అనుకూల తీర్పును ఇస్తారని విపక్షాలు అంటున్నాయి. సిఎం జగనా, చంద్రబాబా అనే నరాలు తెగిపోయే ఉద్విగ్నత ప్రజల్లో నెలకుంది. మొత్తం 175 అసెంబ్లీ స్దానాలకు, 25లోక్‌సభ స్దానాలకు వైకాంగ్రెస్‌పార్టీ, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే లక్ష్యంతో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఒక కూటమిగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయి. మొత్తం అన్ని అసెంబ్లీ, ఎంపీ సిగ్మెంటుల్లో కూటమి పోటీలో ఉంది. కాంగ్రెస్, సిపిఐ, సిపిఎంలు ఇండియా కూటమిగా ఈ ఎన్నికల్లో పోటీకి దిగాయి.

ఈ ఎన్నికల్లో ఎవ్వరు గెలుస్తారనే అంశంపై ప్రజల్లో ఉత్కంఠ నెలకుంది. ఇటీవల వచ్చిన వివిధ ఫలితాల అంచనా సంస్థల ఫలితాల్లో అధికారం ఎవ్వరికి దక్కుతుందనే అంశంపై స్పష్టత రాలేదు. అధికార పార్టీకి, విపక్షాలకూటమికి సమాంతర రాష్ట్రంలో ఫలితాలు ఇచ్చాయి, దాంతో ఉభయ పక్షాల్లో గెలుపుపై చెరగని దీమాతో పాటు, సందిగ్దత నెలకుంది. ఈ పరిస్థితుల్లో ఎన్నికలల్లో చివరి అంకమైన కౌంటింగ్ ప్రక్రియ నేడు జరుగుతుంది. అసెంబ్లీ ఎన్నికలు లోక్‌సభ ఎలక్షన్స్‌తో పాటు గత నెల 13న జరిగాయి. అధికారిక లెక్కలను అనుసరించి రికార్డు స్థాయిలో దాదాపు 82శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 4.2 కోట్లకు పైగా ఓటర్లులో దగ్గరదగ్గర 1.2శాతం మంది వివిధ రంగాలకు చెందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సర్వీసు ఎంప్లాయిస్ ఇతరులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు.

175 అసెంబ్లీ స్థానాలకు, 25 పార్లమెంటు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఉదయం 8గంటలకు ప్రారంభమైన ఓటింగ్ పలు కేంద్రాల్లో పోలింగ్ దాదాపు మరుసటి రోజు తొలిగంటలు దాటినా సాగింది., రాష్ట్ర వ్యాప్తంగా ఈవీఎంలన్ని 350 స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచినట్లు అధికారులు >>2



సోమవారం విజయవాడలో ఓ కౌంటింగ్ సెంటర్ వద్ద పహారా కాస్తున్న పోలీసు సిబ్బంది

# భారీ బందోబస్తు

సిఆర్‌పిఎఫ్ ఐజి చారుసిన్హా ప్రత్యక్ష పర్యవేక్షణ

తిరుపతి, అనంతపురం, పల్నాడులో భారీ బందోబస్తు

నిఘా కెమెరాలతో దృశ్యచిత్రీకరణ

హద్దుమీరితే రౌడీషీట్, పిడీ యాక్ట్

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

రాష్ట్రంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ ఎత్తున పోలీసులు, కేంద్ర బలగాలు మొహరించాయి. కేంద్ర రిజర్వ్ బలగాల (సిఆర్ పిఎఫ్) ఇన్స్‌పెక్టర్ జనరల్ చారుసిన్హా స్వయంగా ఎన్నికల బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. రెండు రోజులు ముందుగా ఆమె రాష్ట్రానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. తెలంగాణ కేడర్‌కు చెందిన చారుసిన్హా జమ్ముకాశ్మీర్‌లో మిలటరీ బలగాలను పర్యవేక్షించి అల్లర్లను అరికట్టి అవార్డులను పొందారు. పోలింగ్ అనంతరం జరిగిన అల్లర్లను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఆమె రాష్ట్రానికి చేరుకున్నారు. 50 కంపెనీల బలగాలు రాష్ట్రానికి చేరుకున్నాయి. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎక్కడ చూసినా పోలీసులు మొహరించి ఉన్నారు. ఎన్నికల పోలింగ్ తరువాత అల్లర్లు చెలరేగిన పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాలకు బలగాలను తరలించారు. మరో పక్క సిసి టివి కెమెరాలను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షించే ఏర్పాట్లు చేశారు. కౌంటింగ్ సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పరిసరాల్లో గుంపులు చేరకుండా చర్యలు తీసుకుంటున్నారు.

ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది రౌడీషీటర్లను బైండోవర్ చేశారు, ఎన్నికల ఫలితాల వెలువడి సాధారణ వాతావరణం ఏర్పడే వరకు రౌడీషీటర్లు పోలీసుల కనుసన్నలలోనే మెలగాల్సి ఉంటుంది. సుమారు వెయ్యి మంది రౌడీషీటర్లను నగర బహిష్కరణ విధించారు. ఎక్కడైనా అల్లర్లు చెలరేగడానికి ప్రయత్నాలుచేస్తే వారిపై రౌడీషీట్లతో పాటు పిడి చట్టం కింద కేసులు నమోదు చేస్తారు. పిడి చట్టం కింద కేసు నమోదు అయితే కనీసం సంవత్సరంపాటు జైలుశిక్ష అనుభ >>2

# అద్భుత విజయం సాధిస్తాం

## ప్రజలే మంచి మెజారిటీ ఇవ్వబోతున్నారు: సిఎం జగన్



**విజయవాడ, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ప్రభుత్వానికి అద్భుతమైన విజయాన్ని అందిస్తున్నారని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. వైనాట్ 175 అన్న తమ నినాదానికి ప్రజలు పూర్తి సానుకూలరీతిలో స్పందించారన్నారు. దగ్గరదగ్గరగా 160కిపైగా అసెంబ్లీ సీట్లు, 23 ఎంపీ స్థానాలు మనం గెలుచుకుంటున్నామన్నారు. ఇది దేవుడు మరో సారి మనకు అందిస్తున్న మరో మహత్తర అవకాశం ఉన్నారు. ప్రజలకు అయిదేళ్ళ అనేక అడ్డంకులు, న్యాయపరమైన చిక్కులు అధిగమించి ప్రజలకు, ముఖ్యంగా అక్కచెల్లెమ్మలకు, అవ్వతాతలకు సంక్షేమం అందించామన్నారు. ఎవ్వరు ఉహించని రీతిలో పారిశ్రామిక రంగంలో అంతర్జాతీయ స్థాయిలో రూ.వేల కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. ఉపాధిరంగంలో యువతకు నిండైన నమ్మకం కలిగించామన్నారు. ఇవన్ని మనకు విజయాన్ని అందిస్తాయన్నారు. రాష్ట్రంలో మంగళవారం ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ సందర్భంగా అధికారపార్టీలోని అన్ని స్థాయిల శ్రేణులకు సోమవారం ఆయన సందేశాన్నిచ్చారు. మన ప్రభుత్వాన్ని ప్రజలే నిలబెట్టుకుంటారు. మంచి మేజార్టీ ఇస్తారు. అధికారం కోసం ఎంతగా చంద్రబాబు, పవన్ ఆరాట పడుతున్నారో ప్రజలు గ్రహించారన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు వర్తించకుండా చంద్రబాబు చేయాలనుకున్నాడ న్నారు. న్యాయస్థానం ఆయన ప్రయ త్నాలను అడ్డుకుందన్నారు. గత అయిదేళ్లలో రాష్ట్రంలో విద్యా, ఉపాధి అవకాశాలు పెంచామన్నారు. భారీ పారిశ్రామిక పెట్టుబడులు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెచ్చామన్నారు. అందుబాటులోకి పోర్టులు, షిపింగ్ హర్బర్లు వస్తున్నాయన్నారు. ఇప్పటికే దగ్గర మూడు లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించామన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్దలోనే రెండు లక్షల ఉద్యోగాలు, వైద్య రంగంలో 53వేల ఉద్యోగాలు, అధ్యాపకరంగంలో ,గ్రూప్ సర్వీ స్సులో ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఏ విషయంలోనైనా మనం ఇచ్చిన వాగ్దానం తప్పలేదన్నారు.

ఎన్నికల ప్రణాళికలో లేకుండా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. మనం రూపొందించిన నవరత్నాలు ప్లస్ ఎన్నికల ప్రణాళికలను ప్రజలు దగ్గరకు తీసుకుని వెళ్లామన్నారు. ప్రజలు మన ఎన్నికల ప్రణాళికను నమ్మారు కాబట్టే ఓట్లు వేసారన్నారు. మన పట్ల విశ్వసనీయతే .వారిని మనం అండగా నిలుపుతుంది. నవరత్నాలు ప్లస్‌లో మనం అమలులో ఉన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, వాటి లబ్ది మొత్తాన్ని పెంచుతామన్నారు. వీటితో పాటుగా స్పష్టంగా తొమ్మిది హామీలను ఇచ్చారన్నారు. దేవుని దయతోనే తాను అయిదేళ్ల ప్రభుత్వాన్ని అవినీతి రహితంగా పారదర్శకంగా ప్రభుత్వాన్ని ముందుకు నడిపించాను. ప్రజల చల్లని దీవేనలు నాకున్నాయన్నారు. ఏ అంచనా సంస్థకు అందని ఘనవిజయాన్ని సాధిస్తున్నామన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో కౌంటింగ్ ఏజెంట్లు సమన్వయంతో ఉండాలన్నారు.



# పోస్టల్ బ్యాలట్‌పై జోక్యం చేసుకోలేం

'సుప్రీం' స్పష్టీకరణ

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** పోస్టల్ బ్యాలట్ల లెక్కింపుకు సంబంధించి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల అమలుపై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల కమీషన్ పోస్టల్ బ్యాలట్‌పై ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు న్యాయసమ్మతంగా లేవంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీంకోర్టును ఆదివారం ఆశ్రయించింది. ఈ నెల 4న ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పిటిషన్‌ను త్రోసిపుచ్చింది. కేంద్ర ఎన్నికల సంఘం (ఇసి) నియమాలపై జోక్యం చేసుకోబోమన్న హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులపై వైకాంగ్రెస్‌పార్టీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ విచారణ చేపట్టిన అత్యున్నత న్యాయస్థానం ఆ పార్టీ పిటిషన్‌ను తోసిపుచ్చింది. పోస్టల్ బ్యాలట్లు ఓటరు డిక్లరేషన్‌కు సంబంధించిన 'ఫాం-13ఏ'పై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటేచాలు, ఆయన పేరు, హోదా, అధికారిక ముద్ర (సీలు) లేకపోయినా ఈ >>2

# రాష్ట్ర వ్యాప్తంగా 401 కౌంటింగ్ హాళ్లు



5 గంటల్లో కొవ్వూరు, నరసాపురం ఫలితాలు

అన్ని ఏర్పాట్లు పూర్తి: సిఇఒ ఎంకె మీనా

**విజయవాడ, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల్లో పోలైన ఓట్ల లెక్కింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎపి సిఇఒ ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. సోమవారం ఎన్నికల సంఘం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కొన్ని లెక్కింపు కేంద్రాలకు స్వయంగా వెళ్లి ఏర్పాట్లు పరిశీలించాం. జూన్ 4న ఉదయం 8గంటలనుంచి పోస్టల్ బ్యాలట్, 8.30 నుంచి ఇవిఎం ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈసారి పోస్టల్ బ్యాలట్లు ఎక్కువగా వచ్చాయి. వీటికి ప్రత్యేక కౌంటర్లు ఉంటాయి. >>2

# పిన్నెల్లిపై 'సుప్రీం' ఆంక్షలు

## కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లొద్దని ఆదేశం



**విజయవాడ, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీకి చెందిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఆయనపై ఆంక్షలు విధించింది. ఓట్ల లెక్కింపు రోజు కౌంటింగ్ కేంద్రంలోకి పిన్నెల్లి వెళ్లొద్దని ఆదేశించింది. పాల్వాయిగేటు టిడిపి పోలింగ్ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు ఇటీవల దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ జరి పింది. అనంతరం సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 6వరకు పిన్నెల్లిని అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు వెసులుబాటు ఎత్తివేయాలని శేషగిరిరావు పేర్కొన్నారు. ఇవిఎం ధ్వంసంతో పాటు హత్యాయత్నం చేశారని తనకు ప్రాణహాని ఉందని తెలిపారు. కౌంటింగ్ రోజు కూడా ఆయన హింసకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. ఇదే సందర్భంలో చంద్రగిరి అధికార పార్టీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

చంద్రగిరి నియోజకవర్గంలో ఫారం 17ఏ, ఇతర డాక్యుమెంట్లు విషయాన్ని మరోసారి పరిశీలించాలని నాలుగు కేంద్రాల్లో రీపోలింగ్ జరపాలని ఆయన పిటిషన్ వేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం తాము జోక్యం చేసుకోలే మని స్పష్టంచేసింది. దీనిలో జోక్యం చేసుకునేం దుకు కారణాలేమి కనిపించట్లేదని పేర్కొంది. పిటిషన్ దాఖలు చేశారు.

# బెదరింపులకు పాల్పడితే కఠిన చర్యలు: డిజిపి

**విజయవాడ, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** సామాజికమాధ్యమాలు(సోషల్‌మీడియా) వేదికగా ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా సృష్టించాలని ప్రయత్నిస్తే తీవ్ర చర్యలు ఉంటాయని ఏపీ డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా హెచ్చరించారు. సోషల్ మీడియా ద్వారా హెచ్చరికలు చేయడం, రెచ్చగొట్టే అంశాలు పెట్టడంపై పోలీసు తీవ్రంగా స్పందిస్తుందన్నారు. ఈ పరిధిలో నేరానికి పాల్పడితే చట్టపరంగా నాన్‌బెయిల్ యాక్ట్స్‌తో కేసులు నమోదు చేస్తామన్నారు. డిజిపి హరీష్ కుమార్‌గుప్తా ఆమేరకు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసారు. రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ తరువాత మీ అంతు చూస్తామంటూ కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థి శిబిరాలకు సవాలు విసురుతూ సమాజంలో అశాంతి సృష్టిస్తున్నారు. మరి కొందరు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఉద్రిక్తలు సృష్టిస్తున్నారని పేర్కొన్న డిజిపి అలాంటి వారిని ఎట్టిపరిస్థితిల్లోనూ ఉపేక్షించబోమన్నారు. వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడంతో పాటు రౌడీ షీట్లు ఓపెన్ చేయటం జరుగుతుందన్నారు. పీడీ >>2



# ఎమ్మెల్సీ రఘురాజుపై అనర్హత వేటు

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడి మరో కొద్ది గంటల్లో చోటు చేసుకుంటున్న వేళ రాజకీయంగా ఓ సంచలనం చోటు చేసుకుంది. పార్టీ ఫిరాయించిన వైఎస్సార్సీకి చెందిన శాసనమండలి సభ్యుడు ఇందుకూరి రఘురాజుపై అనర్హత వేటు పడింది. వైఎస్సార్సీ అభ్యర్ధిగా శాసన మండలికి ఎంపికైన ఇందుకూరి రఘురాజు ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనపై వైకాంగ్రెస్ పార్టీ శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజుకు అనర్హత పిటిషన్‌ను అందించింది. దీనిపై విచారించిన శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు ఇందుకూరి రఘురాజుపై అనర్హత వేటు వేసారు. ఆ మేరకు సోమవారం మండలి చైర్మన్ ఉత్తర్వులు జారీ జేసారు.

టిడిపితో కుమ్మక్కయి రఘురాజు ఎస్.కోట అసెంబ్లీ సిగ్మెంట్‌లోను, విశాఖ లోక్‌సభ నియోజకవర్గంలోను పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసారని వైఎస్సార్సీ విప్ విక్రాంత్ మండలి చైర్మన్‌కు ఇచ్చిన ఫిర్యాదుపై ఆయన రఘురాజును పలు సార్లు విచారణకు పిలిచారు. చివరి అవకాశంగా గత నెల31న విచారణకు ఆదేశించారు. ఈ క్రమంలో ఆయనపై మండలి చైర్మన్ అనర్హత వేటు వేసారు.

# కూటమి గెలుపు ఖాయం

ప్రజల ఐదేళ్ల కష్టాలకు ఇక అడ్డుకట్ట

కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు అప్రమత్తం

సంయమనం పాటించండి: చంద్రబాబు



**అమరావతి, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల ఐదేళ్లపాటు పడ్డ కష్టాలకు మంగళవారంతో అడ్డుకట్ట పడబోతోందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆయన తెలిపారు. మంగళవారం ఎన్నికల కౌంటింగ్ జరుగుతున్న నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల్లో ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని, లెక్కింపులో ఏ అనుమానం ఉన్నా వెంటనే ఆర్వోకు ఫిర్యాదు చేయాలని సూచించారు. 'కూటమి' కౌంటింగ్ ఏజెంట్లతో సోమవారం టెలీకాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పలుసూచనలు చేశారు. ఐదేళ్లు ఎంతోకష్టపడ్డారు.. ఈ కష్టాన్ని, శ్రమను వచ్చే 24 గంల పాటూ కొనసాగించాలని అన్నారు. ఎన్నో విపత్కర పరిస్థితులను ఎదుర్కొని నిలబడ్డామని అన్నారు. పోస్టల్ బ్యాలట్ ఓట్లపై రాద్ధాంతం చేయాలనుకున్న వైఎస్సార్సీకి సుప్రీం కోర్టులోనూ మొట్టికాయలు తప్పలేదన్నారు. ఓటమిని జీర్ణించుకోలేని వైఎస్సార్సీ కౌంటింగ్‌లో హింసకు పాల్పడేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. 'కూటమి' ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దని, నిబంధనలకు పట్టుబట్టాలన్నారు. కౌంటింగ్ ఏజెంట్లు ఎలా వ్యవహరించాలో ఇప్పటికే శిక్షణ ఇచ్చామని, ఏజెంట్లు నిర్దేశిత సమయానికి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లాలని తెలిపారు. మొదట పోస్టల్ బ్యాలట్ ఓట్ల లెక్కింపు, తర్వాత ఇవిఎం ఓట్ల లెక్కింపు జరుగుతుందని అన్నారు. అన్ని రౌండ్లు పూర్తయ్యేవరకు ఏజెంట్లు ఎవరూ బయటకు రావొద్దని సూచించారు.

కంట్రోల్ యూనిట్ నెంబర్ ప్రకారం సీల్‌ను ప్రతి ఏజెంట్ సరిచూసుకోవాలని చెప్పారు. ప్రతిఒక్కరూ 17-సీ ఫాం దగ్గర ఉంచుకుని పోలైన ఓట్లను, కౌంటింగ్‌లోవచ్చిన ఓట్లను సరిచేసుకోవాలన్నారు. అన్ని రౌండ్లు పూర్తయ్యాక పోలైన ఓట్లకు, కౌంటింగ్‌లో వచ్చిన ఓట్లలో తేడాలు ఉంటే వివిప్యాట్‌లు లెక్కిస్తారని తెలిపారు. పోస్టల్ బ్యాలట్ ఓట్ల కౌంటింగ్‌కు వెళ్లిన ఏజెంట్లకు ఏమాత్రం అనుమానం ఉన్నా..ఆర్వోకు అభ్యంతరం తెలపవచ్చని అన్నారు. ఆర్వోలకు ఇచ్చిన ఫిర్యాదులపై ఎక్నాలెడ్జ్‌మెంట్ తప్పకుండా తీసుకోవాలని చెప్పారు. మనకున్న అభ్యంతరాలపై నిబంధనలు పాటిస్తూనే అధికారులకు ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. డిక్లరేషన్ ఫామ్ తప్పకుండా తీసుకోవాలని, అనారోగ్య కారణాలతో ఏజెంట్ ఎవరైనా రాలేకపోతే నిబంధనల ప్రకారం కౌంటింగ్‌కు ముందే మరొకరిని నియమించుకునే వెసులుబాటు ఉందని తెలిపారు. నిబంధనలు అమలయ్యేలా చూడటంలో ఎవరూ రాజీపడొద్దని, ప్రతి ఓటూ కీలకమే అనేది ఏజెంట్లు గుర్తుంచుకుని లెక్కింపు ప్రక్రియలు పాల్గొనాలని చంద్రబాబు సూచించారు.

# మావైపే ఓటరు తీర్పు: సజ్జల

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయాన్ని ఎవ్వరు అడ్డుకోలేరని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి దీమా వ్యక్తం చేసారు. టిడిపి ఇప్పటికి మేకపోతుగాంభీర్యం ప్రదర్శిస్తోందన్నారు. జూన్ 4న జరిగే కౌంటింగ్ ప్రజల ఎవ్వరి పక్షాన నిలిచారో స్పష్టమవుతుందన్నారు. ఓటరు తీర్పు మాకే అనుకూలమన్నారు. ఎపిలో తిరిగి సిఎం జగన్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారన్న తమ నమ్మకాన్ని ఎగ్జిట్ పోల్స్ స్పష్టం చేసారు. సిఎం జగన్ తాను మంచి చేస్తేనే >>2


సిక్కిం క్రాంతికారి మోర్చా నేత ప్రేమ్‌సింగ్ తమాంగ్ సోమవారం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్‌తో భేటీ దృశ్యం

# నటి హేమ హైదరాబాద్‌లో అరెస్టు
## బెంగళూరు రేవ్‌పార్టీ కేసు

**బెంగుళూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:** బెంగుళూరు రేవ్‌పార్టీలో పాల్గొన్న తెలుగు క్యారెక్టర్ ఆర్టిస్ట్ హేమాను బెంగుళూరు సిసిబి పోలీసులు సోమవారం ఉదయం హైదరాబాద్‌లో అరెస్టు చేసి బెంగళూరుకు తీసుకువచ్చారు. ఈ మధ్యాహ్నం ఆమెను విచారణ చేసి ఆ తరువాత కేసి జనరల్ ఆసుపత్రికి వైద్య పరీక్షలకు తీసుకువెళ్లారు. ఆమెకు అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి రక్తం, గోళ్ల తలవెంట్రుకలు, మూత్రం నమూనాలు సేకరించారు. హేమ రేవ్‌పార్టీలో డ్రగ్స్ తీసుకున్నారని నిర్ధారణ అయితే ఆమెకు జైల్ శిక్ష పడుతుంది. బెంగుళూరురేవ్ పార్టీ నిర్వహణలో ఈమె పాత్ర ఉందన్న కోణంలో సిసిబి పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో 5 మంది అరెస్టు చేశారు. రేవ్‌పార్టీలో డ్రగ్స్ తీసుకున్న 86 మంది రిపోర్టులు సిసిబి పోలీసుల వద్ద ఉన్నాయి. నటి హేమాను ఇవాళ రాత్రి బెంగుళూరులో జడ్జి ముందు హాజరు పరచిజుడిషియల్ కస్టడీకు తీసుకోనున్నారు. ఈ కేసు పట్ల సిసిబి పోలీసుల వేట కొనసాగుతోంది.

# మావైపే ఓటరు తీర్పు: సజ్జల

>> ఓటు వేయమని ప్రజలను అభ్యర్థించారన్నారు. వారు సిఎం జగన్ నమ్మినందునే తమ పార్టీకి అఖండ విజయం దక్కుతుందన్నారు. సీఎం జగన్ ఎన్నికల ప్రచారాన్ని హుందాగా నిర్వహించారన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై చేసిన విమర్శల్లోను ఆయన పరిధి దాటలేదన్నారు. అందుకు భిన్నంగా పవన్ కల్యాణ్, చంద్రబాబు వ్యవహరించారన్నారు. ప్రజాబలం, మన స్థైర్యం సిఎం జగన్‌కు అండగా నిలిచా యన్నారు. కొన్ని జాతీయ సంస్థల్లో అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఘనవిజయాన్ని చూపిస్తూ ఎంపి స్థానాలకు క్రాస్ ఓటింగ్ జరుగుతుందని అంచనా వేసాయన్నారు. ఎంపీ స్థానాలు తాము గెలుస్తామన్నారు. ప్రజలు జగన్ మాత్రమే సంక్షేమ పాలన అందించగలడనే నమ్మకంతో ఉన్నార న్నారు, కూటమి ఆరు సూత్రాలను, ఎన్నికల ప్రణాళికను అసలు ప్రజలు పట్టించుకోలేదన్నారు. ఎగ్జిట్ పోల్స్ అన్ని తమకు అనుకూలరీతిలోనే ఉన్నాయన్నారు. గెలుస్తాం కాబట్టే తమ పార్టీలో కార్యకర్త నుంచి సిఎం జగన్ వరకు అత్యంత దీమాగా ఉన్నామన్నారు.

# జాతకాలు తేలేది నేడే

>> తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడు అంచల భద్రత కల్పించినట్లు ఎన్నికల సిఇఒ తెలిపారు. అభ్యర్థులకు చెందిన వ్యక్తి కూడా అక్కడ కాపలా ఉండేందుకు వీలు కల్పించారు. ఈ ఎన్నికల్లో 2019 జనరల్ ఎలక్షన్స్‌తో పోల్చితే 2.09 శాతం పోలింగ్ పెరిగింది. గత ఎన్నికల కన్నా ఒక శాతం పోస్టల్ బ్యాలెట్లు అధికంగా వచ్చాయి.. ఈ పర్యాయం అసెంబ్లీతో పోలిస్తే పార్ల మెంటుకు 227 ఓట్లు అధికంగా నమోదయ్యాయి. 2014లో 78.41శాతం, 2019లో 79.77శాతం నమోదైంది. ఈ ఎన్నికల్లో అత్యధికంగా దర్శి అసెంబ్లీ నియోజకవర్గంలో 90.91శాతం, అత్య ల్పంగా తిరుపతిలో 63.32శాతం నమోదు జరిగింది. తిరుపతిలో బోగస్ ఓట్లు తొలిగించి నందువలన అక్కడ ఓటింగ్ శాతం తగ్గినట్లు ఇసీ సమాచారం. లోక్‌సభ స్థానాల్లో అత్యధికంగా ఒంగోలులో 87.06శాతం ,అత్యల్పంగా విశాఖ లోక్‌సభలో 71.11 శాతం పోలింగ్ నమోదైనట్లు సిఇఒ తెలిపారు. తుది ధృవీకరణను అనుసరించి జిల్లా వారిగా అరకులో 73.68శాతం, శ్రీకాకుళం 74.43శాతం, విజయనగరం 81.50 శాతం. విశాఖ 71.11శాతం, అనకాపల్లి 82.03శాతం, కాకినాడ 8.30శాతం. అమలాపురం 83.85 శాతం, రాజమండ్రి 80.93శాతం, నర్సాపురం 82.59శాతం. ఏలూరు 83.63శాతం, కృష్ణాజిల్లా (మచిలీపట్టణం) 84.05శాతం, ఎన్టీఆర్ జిల్లా (విజయవాడ), 79.ప37శాతం. గుంటూరు 78.81శాతం, నర్సరావుపేట 85.65శాతం, బాపట్ల 85.48శాతం, ఒంగోలు 87.06శాతం, నంద్యాల 80.61శాతం, కర్నూలు 76.80శాతం, అనంతపురం 80.51శాతం, హిందుపురం 84.70. కడప 79.57శాతం, నెల్లూరు 79.05 శాతం, తిరుపతి 79.10శాతం, రాజంపేట 79.09శాతం, చిత్తూరు 85.77శాతం పోలింగ్ నమోదైనట్లు వివరించారు. ఈ పర్యాయం ఎన్నికల్లో పెద్ద అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. అయినప్పటికి అనంతపురం, తిరుపతి, నరసరావుపేట పార్లమెంటు నియోజక వర్గాల్లోని కొన్ని అసెంబ్లీ సిగ్మెంట్లు పరిధిలో అల్లర్లు జరిగాయి. ఈ ఘటనలకు సంబంధించి పలువురు ఐఎఎస్., ఐపీఎస్, ఎన్నికల అధికారులు, పలువురు అనుబంధ పోలీసు, రెవెన్యూ అధికారులపై బదిలీ. క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 111 నియోజకవర్గాల్లో 20 రౌండ్లు, 61 నియోజకవర్గాల్లో 21 నుంచి 24 రౌండ్లు, మిగిలిన మూడు నియోజకవర్గాల్లో 25కుపైగా రౌండ్లులో ఓట్ల లెక్కింను ఉంటుందని ఎపి ఎన్నికల ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ తెలిపారు. 111 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2 గంటలకు, 61 నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకు మిగతా మూడు నియోజకవర్గాల్లో సాయంత్రం 6గంటల్లోపు లెక్కింపు ప్రక్రియ పూర్తి చేస్తామని వెల్లడించారు.

లెక్కింపు ఉదయం 8గంటలకు ప్రారంభమవుతుం దన్నారు. ప్రతి అరగంటకు ఒక రౌండ్ పూర్త య్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఉదయం 10గంటల కల్లా ఫలితాలపై ఒక స్పష్టత వస్తుందన్నారు. ఆ వెంటనే ఆ రౌండు ఫలితాలు వెల్లడిస్తామన్నారు. తొలుత సైనిక దళాల్లో పనిచేసే సర్వీసు ఓటర్లుకు సంబంధించిన ఎలక్ట్రానికల్లీ ట్రాన్స్‌మిటెడ్ పోస్టల్ బ్యాలట్ సిస్టమ్‌లో వచ్చిన ఓట్లును లెక్కించి ఆ తరువాత పోస్టల్ బ్యాలెట్ పత్రాల్లోని ఓట్లును లెక్కిస్తారన్నారు. ఆ లెక్కిం పునకు అర్ధగంట కంటే ఎక్కువ సమయం పడితే ఓ వైపు వాటిని లెక్కిస్తునే 8.30 గంటలకు ఈవీఎంలు లెక్కింపు ప్రారంభిస్తారు. ఓట్లు లెక్కింపు విధానంపై కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులకు ముందుగానే అవగాహన కలిగిస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. సమస్యాత్మక జిల్లాల్లో లెక్కింపు రోజున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా 144 సెక్షన్ అమలు చేస్తున్నామన్నారు. అక్కడ ప్రత్యేక పర్యవేక్షణకు సీనియర్ పోలీసు అధికారులను నియమిస్తా మన్నారు. పోలింగ్ అనంతరం హింసాత్మక ఘటనలు జరిగిన జిల్లాల్లో ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. పల్నాడు జిల్లాలో రాష్ట్ర డిజిపితో కలిసి పర్యటించి అక్కడి పరిస్థితులను పరిశీలించామన్నారు. ఎక్కడిక్కడ అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందన్నారు.

రాష్ట్రంలో ఓటింగ్ సరళి, లెక్కింపు ప్రక్రియను అనుసరించి తుది షలితాలు కౌంటింగ్ రోజున రాత్రి 8-9గంటల నడుమ విడుదల కావొచ్చునని వివరించారు. ఈ ఎన్నికల్లో విజయం కోసం అధికార పార్టీ తరపున సిఎం జగన్ అన్ని తానొక్కడై సిద్ధం, మేమంతా సిద్ధం, జైత్రయాత్ర పేరిట విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. కూటమి తరపున విపక్షనేత చంద్రబాబు, జనసేన నేత పవన్ కల్యాణ్ ప్రజాగళం, జనగళం తదితరాల పేరిట విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేసారు.

ప్రధాని నరేంద్రమోడీ కూటమి తరుపున రాష్ట్రంలో మూడు పర్యాయాలు ఎన్నికల ప్రచారం చేసారు. ఎన్టీఏ కీలకనేత అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, ఇండియా కూటమి తరపున ఎఐసీసీ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి. సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ కంకణాల ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.


గువాహతిలో వరదనీరు పెరగడంతో బడి పిల్లలు ఆ నీటిలోనే వెళ్తున్న దృశ్యం

# బెదరింపులకు పాల్పడితే కఠిన చర్యలు: డిజిపి

యాక్ట్ ప్రయోగించడం వంటి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేసారు. ఇటువంటి పోస్టులను ఎవరి ప్రోద్భ లంతో పెడుతున్నారనే కోణంలో కూడా విచారణ చేస్తామన్నారు.

ఈ పోస్టులను, ఫోటోలను, వీడియోటను వాట్సాప్ స్టేటస్ గా పెట్టుకోవడం లేదా షేర్ చేయడం కూడా నిషిద్ధం అన్నారు. ఈ విషయాన్ని అందరు గమనించాలన్నారు. సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలని తన ప్రకటనలో పేర్కొన్నారు ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా. ఏపీలో పోలింగ్ అనంతరం కొన్ని ప్రాంతాల్లో అల్లలర్లు చెలరేగాయి. దీంతో, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ కొందరు అధికారులపై ఎన్నికల కమిషన్ వేటు వేసింది. మరోవైపు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ప్రత్యర్థులను బెదిరించే వ్యక్తులు కూడా లేకపోలేదు. అయితే, సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని డిజిపి హరీష్ కుమార్ గుప్తా వార్నింగ్ ఇచ్చారు.

# జోక్యం చేసుకోలేం

>> ఓట్లు చెల్లుబాటవుతాయంటూ కేంద్ర ఎన్నికల సంఘం మే 30న జారీచేసిన ఉత్తర్వులపై వైఎస్సార్సీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆ పార్టీ ఆదివారం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేయాలని కోరుతూ ఆ పార్టీ దాఖలు చేసిన రిట్ పిటిషన్ పై విచారించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అధికార పార్టీ వాదనలను తిరస్కరిస్తూ జూన్ 1న తీర్పు చెప్పింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత అందులో జోక్యం చేసుకోవడానికి వీల్లేదని, పిటిషనర్‌కు ఏదైనా అభ్యంతరం ఉంటూ ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్వేచ్ఛనిస్తూ జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ న్యాపతి విజయ్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ వైఎస్సార్సీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు పోస్టల్ బ్యాలట్ల వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:03/06/24

DAY - SINGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 901341
2nd Prize Rs.7000/- 99778
3rd Prize Rs.3500/-
08688 30037 39602 43160 61164
62872 69080 75606 87106 99640
4th Prize Rs.200/-
1167 2401 4599 4645 7124 7631 8107
8284 8358 8636
5th Prize Rs.100/-
0424 2964 3164 3308 3526 3766 4263
6824 7219 7286
6th Prize Rs.50/-
0060 1295 2852 4331 6232 7315 9400
0079 1395 2908 4419 6256 7440 9484
0110 1678 3099 4446 6287 7760 9568
0115 1721 3277 4461 6617 8153 9706
0353 1779 3332 4513 6680 8324 9775
0366 1785 3411 4957 6737 8478 9815
0757 1879 3492 4961 6803 8556 9822
0812 2204 3672 5231 6867 8619 9917
0934 2282 4016 5387 6926 8835 9941
0957 2338 4111 5494 7066 8844 9991
0972 2349 4117 5560 7144 9105
0974 2371 4144 5574 7180 9129
1071 2478 4156 5780 7205 9156
1129 2490 4254 6074 7265 9319
1229 2753 4326 6089 7284 9394

DAY - KUIL SERIES Dr No:242
1st Prize Rs.100000/- 381852
2nd Prize Rs.7000/- 60232
3rd Prize Rs.3500/-
11785 20905 27457 51374 58654
74800 79252 79689 97204 99901
4th Prize Rs.200/-
2592 2617 3326 4883 4958 5675 7186
7188 8247 9178
5th Prize Rs.100/-
0167 0785 1567 3841 5097 5287 7107
8413 8601 9968
6th Prize Rs.50/-
0108 2156 3712 5103 6106 7375 8937
0252 2189 3796 5116 6126 7419 9076
0282 2492 3813 5175 6171 7435 9103
0630 2659 3853 5492 6211 7461 9184
0889 2667 4062 5500 6223 7510 9604
0922 2680 4114 5557 6451 7558 9664
0933 2771 4159 5714 6459 7632 9762
1031 2794 4196 5781 6491 7682 9859
1100 2983 4543 5789 6692 7826 9931
1102 3011 4547 5826 6707 7849 9971
1261 3067 4601 5835 6778 7876
1262 3192 4844 5978 6815 8237
1556 3313 4932 5996 6965 8289
1836 3537 4972 6018 7144 8417
1992 3689 5045 6071 7328 8725

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:03/06/24

DAY - ROSA SERIES Dr No:242
1st Prize Rs.100000/- 155536
2nd Prize Rs.7000/- 24996
3rd Prize Rs.3500/-
19247 22901 31440 31925 36489
40666 50491 75538 86422 92875
4th Prize Rs.200/-
0695 1239 1393 2186 3337 3355 5009
5130 6381 8222
5th Prize Rs.100/-
0581 2245 2587 3232 3507 3564 4871
7768 8228 8470
6th Prize Rs.50/-
0042 1422 2333 3769 6029 7532 8855
0113 1463 2405 3815 6091 7623 9064
0173 1503 2467 3889 6152 7750 9192
0275 1569 2539 3899 6175 7777 9193
0433 1619 2673 4402 6524 7794 9214
0551 1643 2868 4473 6577 7902 9373
0584 1724 2880 4724 6681 7992 9575
0595 1768 3100 4802 6707 8149 9795
0713 1795 3111 5057 6714 8157 9840
0763 1961 3135 5165 6860 8480 9982
0938 2073 3238 5384 7051 8487
1082 2083 3259 5722 7191 8725
1118 2201 3276 5844 7268 8787
1205 2230 3413 5878 7521 8823
1218 2253 3451 5947 7527 8834

DAY - DEAR SERIES Dr No:242
1st Prize Rs.100000/- 267723
2nd Prize Rs.7000/- 13146
3rd Prize Rs.3500/-
05460 15611 29435 30703 49184
53894 85144 86260 88116 97198
4th Prize Rs.200/-
1232 1935 3747 3832 4358 4994 6924
8828 9454 9866
5th Prize Rs.100/-
0605 0988 1211 1390 2086 3144 5234
5848 7841 9388
6th Prize Rs.50/-
0125 1223 2957 4688 6428 7236 8844
0147 1305 2972 4837 6438 7274 9000
0148 1340 3075 4889 6457 7290 9062
0246 1619 3336 4959 6501 7309 9230
0334 1649 3412 4969 6656 7502 9281
0463 2295 3631 5001 6710 7671 9297
0466 2369 3662 5270 6739 8005 9448
0533 2394 3802 5412 6831 8026 9643
0556 2413 3905 5499 6866 8027 9763
0565 2516 4173 5846 6912 8077 9909
0567 2624 4177 5934 6939 8179
0608 2746 4219 5986 7100 8191
0793 2768 4292 6075 7177 8328
0891 2837 4468 6129 7185 8498
0964 2861 4535 6277 7232 8778

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:03/06/24

DAY - THANGAM SERIES Dr No:242
1st Prize Rs.100000/- 412106
2nd Prize Rs.7000/- 49798
3rd Prize Rs.3500/-
06510 19352 26860 27305 48898
60547 66958 72422 76303 98696
4th Prize Rs.200/-
0313 0321 1375 2457 3318 4514 6794
7126 8488 9457
5th Prize Rs.100/-
0305 1541 1626 2658 3177 4285 4653
5540 6418 7614
6th Prize Rs.50/-
0102 1489 2985 4913 6547 7743 8742
0288 1860 3161 4938 6592 7788 8857
0290 1959 3169 5056 6670 7888 8926
0515 2090 3213 5061 6697 7912 9087
0578 2231 3228 5112 6701 7925 9516
0597 2261 3494 5258 6744 7979 9531
0695 2266 3811 5325 6754 7986 9704
0788 2363 3857 5351 6938 8065 9758
0833 2489 4117 5476 6950 8092 9824
0950 2553 4322 5495 7049 8115 9907
1099 2583 4398 5534 7415 8345
1116 2611 4443 5814 7556 8468
1123 2654 4453 6094 7580 8483
1237 2744 4491 6467 7585 8529
1245 2820 4494 6517 7731 8724

DAY - VAIRAM SERIES Dr No:101
1st Prize Rs.50000/- 795917
2nd Prize Rs.7000/- 17853
3rd Prize Rs.3500/-
08217 32111 63274 81943 85168
85566 85735 88783 98560 99238
4th Prize Rs.200/-
2011 2588 3665 5158 6866 7006 8240
8652 9636 9673
5th Prize Rs.100/-
0266 0964 1208 3131 3663 5075 6088
6927 9219 9654
6th Prize Rs.50/-
0202 1875 3318 4196 5774 7668 9369
0203 2167 3372 4238 5856 8017 9398
0207 2338 3514 4283 6113 8066 9474
0279 2392 3533 4390 6222 8165 9526
0403 2411 3681 4434 6285 8193 9602
0404 2424 3745 4438 6314 8254 9618
0414 2431 3748 4511 6345 8275 9622
0476 2563 3797 4687 6398 8363 9646
0616 2593 3836 4797 6415 8456 9698
1131 2618 3857 4936 6416 8573 9837
1265 2931 3873 4969 6847 8774
1328 2994 3884 4977 6980 8839
1440 3153 4037 5153 7126 9076
1643 3240 4049 5189 7144 9080
1703 3282 4107 5557 7320 9275

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:03/06/24

DAY - NALLANERAM SERIES Dr No:242
1st Prize Rs.50000/- 572322
2nd Prize Rs.7000/- 12697
3rd Prize Rs.3500/-
06003 08929 17444 27635 31090
34809 39711 57203 67297 72711
4th Prize Rs.200/-
0273 1089 1494 3927 4761 7147 7206
8658 9330 9334
5th Prize Rs.100/-
0121 0797 3715 4862 5051 5100 5581
6019 8844 9581
6th Prize Rs.50/-
0025 1621 2904 4178 5366 6296 8838
0056 1695 3140 4422 5474 6448 8960
0107 1734 3168 4677 5631 6523 9033
0168 1743 3264 4678 5655 6677 9340
0177 1752 3341 4686 5735 6703 9511
0342 1979 3358 4700 5739 6820 9542
0352 2207 3365 4734 5754 6989 9738
0364 2234 3573 4790 5784 7217 9801
0420 2343 3631 4935 5804 7272 9912
0694 2471 3817 4968 5823 7375 9926
0862 2484 3938 5055 5991 7466
1007 2552 3996 5155 6068 7677
1082 2570 4051 5165 6124 7680
1150 2614 4159 5240 6195 8553
1218 2864 4175 5251 6225 8788

DAY - MANI SERIES Dr No:101
1st Prize Rs.50000/- 449466
2nd Prize Rs.7000/- 14131
3rd Prize Rs.3500/-
09145 29185 38418 77340 77348
79328 86800 89807 97076 97827
4th Prize Rs.200/-
1587 2766 2809 3009 3025 4325 4583
5373 8229 8628
5th Prize Rs.100/-
1581 1940 1974 2703 4617 4650 4799
4837 5706 9912
6th Prize Rs.50/-
0137 1157 2485 3761 5820 7171 8517
0303 1245 2514 3940 5880 7281 8604
0332 1285 2816 4109 6058 7413 8620
0347 1385 2888 4143 6112 7450 8806
0431 1556 2889 4549 6146 7524 9071
0433 1564 2895 4681 6184 7568 9152
0472 1794 2920 4762 6557 7606 9242
0522 1885 2996 4780 6591 7608 9343
0626 1944 3252 5095 6749 7679 9728
0670 2190 3330 5163 6750 7769 9769
0846 2236 3335 5271 6874 7798
0907 2275 3394 5437 6942 7880
0933 2384 3468 5471 7032 8055
1010 2431 3605 5525 7035 8068
1031 2436 3623 5739 7122 8420

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:03/06/24

DAY - KUMARAN SERIES Dr No:242
1st Prize Rs.50000/- 882178
2nd Prize Rs.7000/- 66383
3rd Prize Rs.3500/-
03394 20392 21724 22487 22924
41115 66864 69245 70028 86164
4th Prize Rs.200/-
0293 2094 3692 5869 5975 5978 7217
7287 7365 8436
5th Prize Rs.100/-
0447 1305 1765 2584 3147 3679 4970
5974 6370 6820
6th Prize Rs.50/-
0038 1296 3428 5582 6643 7813 9168
0120 1536 3577 5624 6828 7868 9271
0147 2041 3659 5657 6838 7876 9448
0157 2062 3815 5715 6853 7937 9570
0185 2156 4230 5766 6860 8095 9658
0693 2162 4244 5894 6968 8359 9725
0863 2275 4380 5923 7043 8515 9791
0872 2465 4393 5983 7144 8554 9799
0914 2524 4529 6003 7169 8731 9845
0950 2666 4639 6018 7275 8796 9992
1038 2872 4758 6044 7384 8813
1045 2886 5050 6144 7404 8862
1131 3185 5232 6213 7509 8965
1189 3283 5492 6361 7539 9049
1212 3334 5575 6380 7796 9157

DAY - VISHNU SERIES Dr No:242
1st Prize Rs.50000/- 746485
2nd Prize Rs.7000/- 35596
3rd Prize Rs.3500/-
00650 06711 09088 12925 24152
28509 39182 63613 73719 77769
4th Prize Rs.200/-
2857 3883 4127 4925 4940 7142 7627
7716 8969 9624
5th Prize Rs.100/-
1560 3010 3090 5846 7051 7159 7495
8264 9315 9549
6th Prize Rs.50/-
0013 0862 2188 3722 5630 7513 8552
0204 0926 2301 4011 5665 7597 8711
0220 0946 2302 4085 5821 7643 8749
0290 1146 2366 4171 5823 7764 8978
0400 1244 2604 4482 6064 8092 9354
0439 1284 2784 4684 6281 8111 9379
0468 1478 2894 4700 6430 8141 9571
0507 1567 2968 4769 6451 8144 9610
0508 1833 3069 4771 6712 8180 9642
0564 1927 3112 4859 6865 8290 9741
0613 1958 3287 4999 6876 8329
0717 2013 3290 5059 6978 8343
0735 2095 3472 5298 7072 8418
0749 2106 3509 5335 7105 8437
0791 2174 3608 5615 7338 8443

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:03/06/24

DAY - SWARNALAXMI SERIES Dr No:242
1st Prize Rs.50000/- 952293
2nd Prize Rs.7000/- 74955
3rd Prize Rs.3500/-
17103 28404 39658 41661 52715
63968 74447 85402 85954 96586
4th Prize Rs.200/-
1647 4317 5264 5308 5796 6393 6433
7657 8501 9810
5th Prize Rs.100/-
2000 3412 3571 4751 4995 6032 6459
7594 8466 9324
6th Prize Rs.50/-
0002 1425 3300 4939 6111 7441 9136
0008 1427 3337 4946 6203 7673 9164
0303 1435 3395 4956 6254 7834 9191
0402 1791 3597 4990 6319 7847 9196
0656 1820 3694 5128 6487 8217 9322
0736 1900 3763 5151 6588 8224 9406
0761 1906 3790 5185 6644 8641 9510
0834 2036 3808 5239 6692 8725 9679
0838 2440 3916 5330 6884 8741 9746
0862 2443 4023 5461 6982 8844 9797
0869 2492 4119 5463 7125 8899
1029 2667 4156 5581 7128 8918
1285 2834 4284 5593 7236 8962
1295 3172 4417 5730 7314 8974
1360 3243 4799 5851 7328 9080

DAY - LION SERIES Dr No:101
1st Prize Rs.50000/- 816761
2nd Prize Rs.7000/- 51848
3rd Prize Rs.3500/-
16382 27204 38178 49256 51334
62494 62980 73972 84346 95839
4th Prize Rs.200/-
3196 3953 4269 4359 5445 5524 6101
7686 8846 9138
5th Prize Rs.100/-
1284 2599 2786 4292 5675 6469 6629
6684 9488 9993
6th Prize Rs.50/-
0073 1249 3634 4622 6338 8242 9432
0126 1418 3642 4690 6442 8271 9455
0273 1489 3693 4752 6607 8471 9489
0363 1772 3702 4762 6639 8508 9581
0422 1959 3744 4909 6670 8585 9600
0509 2080 3801 5213 7286 8595 9634
0650 2160 3884 5255 7346 8685 9698
0878 2213 3901 5322 7368 8969 9699
0893 2257 3905 5480 7621 9019 9752
0906 2314 4045 5513 7681 9063 9988
0943 2647 4152 5739 7895 9220
0992 2756 4308 6102 7959 9232
1020 3113 4316 6134 8014 9324
1092 3357 4369 6247 8032 9363
1099 3574 4462 6306 8127 9395

# 401 కౌంటింగ్ హాళ్లు

>> రాష్ట్రానికి 119 మంది అబ్జర్వర్లను ఇసి నియమించింది. ప్రతి కౌంటింగ్ హీలులో కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారు. ప్రతి సెంటర్‌లో మీడియా రూమ్ ఏర్పాటు చేశాం. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నాం. ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా భద్రతా బలగాలను మోహరిస్తున్నాం. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠ భద్రత ఉంది.

ఎపిలో మొత్త 3.33 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించు కున్నారు. 4.61 లక్షల మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. 26,473 మంది హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేశారు. 26.473 మంది హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేశారు. 26,721 మంది సర్వీసు ఓటర్లు కూడా ఎలక్ట్రానిక్ విధానంలో ఓటు వేశారు. పార్లమెంటు నియోజకవర్గాలకు 2,443 ఇవిఎం టేబుళ్లు, 443 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేశాం. అసెంబ్లీ నియోజకవర్గాలకు 2,446 ఇవిఎం టేబుళ్లు, 557 పోస్టల్ బ్యాలెట్ టేబుళ్లు ఏర్పాటు చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 401 కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేశాం. అమలాపురం పార్లమెంటు నియోజకవర్గం లెక్కింపునకు 27 రౌండ్లు పడుతుంది. ఫలితాలు వచ్చేందుకు సుమారు 9 గంటల సమయం పడుతుంది.

రాజమహేంద్రవరం, నరసాపురం లోక్‌సభలో 13 రౌండ్లు ఉన్నాయి. ఇక్కడ ఫలితాలు వచ్చేందుకు సుమారు 5 గంటలు పడుతుంది. భీమిలి, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లో 26 రౌండ్లు ఉన్నాయి. కొవ్వూరు, నరసాపురంలో 5 గంటల్లో ఫలితాలు వస్తాయి.

కౌంటింగ్ ప్రక్రియను మీడియా చిత్రీకరణ చేసుకోవచ్చు. కౌంటింగ్ కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు అనుమతించేది లేదు. మీడియాకు మాత్రం నిర్దేశించిన వరకు ఫోన్లు తీసుకెళ్లవచ్చు" అని ఎంకే మీనా తెలిపారు.

కౌంటింగ్ సందర్భంగా ఎటు అనుమానాలున్నా రిటర్నింగ్ అధికారులు ఇసిని సంప్రదించ వచ్చునన్నారు.

# బందోబస్తు

>> వించాల్సి ఉంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించి అనుమానితులను అదుపులో తీసుకున్నారు. సోమవారం రాత్రి నుంచి ప్రధాన రహదారుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు నిర్వహించారు. తెల్లవారే వరకు ఈ తని ఖీలను కొనసాగించారు. అనుమానం కలిగిన వ్యక్తులను అదుపులో తీసుకుని పోలీసు స్టేషన్లకు తరిలించారు.

రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 90 వేల మంది పోలీ సులు కౌంటింగ్ సందర్భంగా బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. డిజిపి హరీష్‌కుమార్ గుప్త అన్ని జిల్లాల ఎస్పీలతో సమీక్షలు నిర్వహించారు. సమస్యాత్మక ప్రాంతాలకు సీనియర్ ఐపిఎస్ అధికారులను ఇన్‌ఛార్జిలు నిర్వహించారు. రాష్ట్రంలో ఉననన 60 వేల మంది సివిల్ పోలీసు లతో పాటు 8వేల మంది కేంద్ర సాయుధ బలగాలు, ఇతర విభాగాలకు చెందిన మరో 20 మంది పోలీసులు ప్రత్యేక బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. 3 వేల 500 మంది కర్నాటక పోలీసులు, 4 వేల 500 మంది తమిళనాడు పోలీసులు బందోబస్తు విధుల్లో పాల్గొంటున్నారు. వీరితో పలు 1,622 మంది హోంగార్డులు, మూడు వేల మంది ఎన్‌సిసి కేడెట్లు, 13 వేల 739 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, 1,614 మంది ఎక్స్ సర్వీస్‌మెన్‌లు, 246 మంది రిటైర్డ్ పోలీసు అధికారులు విధుల్లో పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివాసాల వద్ద ప్రత్యేక బందోబస్తును ఏర్పాటుచేశారు.

ముందుగా అనుమతి పొందిన వారిని మాత్రమే వీరిని కలిసేందుకు అనుమతి ఇస్తారు. వీరిద్దరి నివాసాల వద్ద సుమారు పది వరకు చెక్‌పోస్టులు ఏర్పాటుచేశారు. ఈ చెక్‌పోస్టులు కేంద్రబలగాల పర్యవేక్షణలో ఉంటాయి. పోలింగ్ అనంతరం అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరింపు చేశారు. అల్లర్లకు కారకులుగా అనుమానించి వారిని హౌస్ అరెస్ట్ చేస్తున్నారు. దాదాపుగా కర్ఫ్యూ వాతావరణాన్ని తలపించే విధంగా బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. రాపిడ్ యాక్షన్‌ఫోర్స్‌ను పెద్దసంఖ్యలో మొహరింప చేస్తున్నారు. రాయలసీమలో పలు ప్రాంతాలను పోలీసులు తమ ఆధీనంలో తీసుకున్నారు. ఎన్నికల ఫలితాలను ఇళ్లలో ఉండి పరిశీలించాలని రోడ్లపైకి వస్తే అదుపులో తీసుకుంటామని హెచ్చ రికలు చేశారు. ఫలితాలు వెలువడిన తరువాత ఎట్టిపరిస్థితుల్లోను విజేతలు ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించరాదని హెచ్చరికలు జారీ చేశారు. మద్యం షాపులను మూడు రోజుల పాటు మూసి వేసి ఉంచడంతో పాటు, జనాలు ఎక్కడా నలు గురికి మించి గుమికూడకుండా చర్యలు తీసుకుం టున్నారు. ఎపి పోలీసులకు చెందిన బెటాలియన్ బలగాలను సిద్ధం చేసి ఉంచారు. ఎక్కడైనా సమస్యలు చెలరేగితే కేవలం 30 నిమిషాల్లోగా ఈ ప్రత్యేక బలగాలు ఆయా ప్రాంతాలకు చేరుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేస్తే ఆయా నాయకులను అరెస్ట్ చేయడం జరుగుతుందని హెచ్చరికలు జారీ చేశారు.

ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా అల్లర్లు చెలరేగే విధంగా పోస్టింగ్‌లు చేస్తే వారిని వెంటనే అరెస్ట్ చేసి, అవసరం అయితే రౌడీషీట్ ఓపెన్ చేస్తామని డిజిపి గుప్త హెచ్చరించారు. వాట్సప్ గ్రూపులు నిర్వహించే అడ్మిన్లు అప్రమత్తంగా ఉండి తమ గ్రూపుల్లో పోస్టింగ్‌లు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, ఎవరైనా రెచ్చగొట్టే మెస్సేజ్ చేస్తే వెంటనే డిలీట్ చేయడమే కాకుండా సమీపంలోని పోలీసు స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, లేనిపక్షంలో అడ్మిన్‌లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి ఆంక్షలు, బందోబస్తు మధ్య ఉత్కంఠ వాతావరణంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది.

## వారం - వర్జ్యం

తేది : 04-06-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
త్రయోదశి రా.10.02,
భరణి రా.10.34,
వర్జ్యం ఉ.9.05-10.35,
దు.ఉ.8.18-9.10,
2) రా.12.01-12.53
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** పనులు నత్తనడకన సాగుతాయి, ఇంటా బయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మిథునం:** విందు, వినోదాల్లో చురుకుగా సాగుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :** పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**సింహం :** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** రాబడి కంటే ఖర్చులు అధికంగా వుంటాయి. పనుల్లో ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**తుల :** కొత్తవ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి.

**వృశ్చికం:** మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కారదశ చేరుకుంటాయి. ఉద్యోగాలలో ఒడిదయుకులు తొలగుతాయి.

**ధనుస్సు:** ప్రముఖులనుండి ఆహ్వానాలు అందుతాయి. స్థిరాస్తివృద్ధి చెందుతుంది. పోటీపరీక్షల్లో విజయం సాధిస్తారు.

**మకరం:** కుటుంబసభ్యులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగుతాయి. ఆరోగ్యం పట్ల మెలకువ చాలా అవసరం.

**కుంభం :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మీనం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



చంద్రబాబుకు చెక్కు అందజేస్తున్న మన్నవ మోహనకృష్ణ

## ఎన్టీఆర్‌ఫౌండేషన్‌కు 'మన్నవ' రూ.2 కోట్ల విరాళం

**అమరావతి, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్టీఆర్ ట్రస్టు అనుబంధ విభాగమైన ఎన్టీఆర్ ఫౌండేషన్‌కు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహన్‌కృష్ణ రూ.2కోట్లను విరాళంగా అందించారు. సోమవారం ఉండవల్లిలో టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడును కలిసి చెక్కు అందజేశారు. ఎన్టీఆర్ ట్రస్టు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, ఎంతోమంది పేద విద్యార్థులను ట్రస్టు ద్వారా చదివిస్తున్నారని మోహనకృష్ణ అన్నారు. విరాళం అందించిన మోహనకృష్ణను చంద్రబాబు అభినందించారు. కార్యక్రమంలో ఎన్నారై టిడిపి అధ్యక్షుడు వేమూరి రవి, ఎన్నారై గొట్టిపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ తీర్పుకు సర్వం సిద్ధం

### మూడు వేల మంది సిబ్బందితో లెక్కింపు
### ఒంటిగంటకు దాదాపుగా ఫలితాలు
### ఆరు నియోజకవర్గాల్లో మెజారిటీపైనే పందాలు



కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**ప్రభాతవార్త: నరసాపురం:** ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల్లోని 14 నియోజకవర్గాలలో 2 పార్లమెంటు స్థానాలు కలిపి ఓట్ల లెక్కింపుకు అధికారులు సర్వంసిద్ధం చేసారు.27 లక్షల మంది ఓటర్ల తీర్పు వెల్లడించేందుకు వారం రోజులుగా కసరత్తు చేస్తున్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్నకుమార్, పశ్చిమ జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ లెక్కింపు ప్రక్రియకు అవసరమయ్యే యంత్రాన్ని సిద్దంచేసుకున్నారు. ఆ సమయంకోసం వేచిచూస్తున్నారు రాజకీయ పార్టీలు పోలింగ్ ఏజెంట్లను పంపే క్రమంలో రెండు మూడు రోజుల నుండి కసరత్తు చేస్తున్నారు ఒకవైపు చినుకు గాలి.... మరోవైపు టెనన్స్ టెనన్.... నడుస్తుంది.ఉండిలో ముక్కోణపు పోటీ మిగతా 13 నియోజక వర్గాలలో ప్రధానంగా ముఖాముఖి పోటీ జరుగుతోంది. ఏలూరు ఎంపి స్థానానికి టిడిపి వైసిపి, నరసాపురం ఎంపి స్థానానికి వైసిపి బిజెపి కూటమి అభ్యర్థులు ప్రధానంగా నిలిచారు. 14 నియోజకవర్గాలపైనా ఎగ్జిట్‌పోల్స్ కూటమిదే గెలుపుగా చూపించినా వైసిపి లెక్కలు వైసిపి వారికి వున్నాయి.ఈ ఎన్నికల్లో తాడేపల్లిగుడెం నుంచి ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, తణుకు నుంచి పౌర సరఫరాలశాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు,ఆచంట నుంచి మాజీ మంత్రులు పితాని సత్యనారాయణ శ్రీరంగనాథరాజు, ఉండిలో వైసిపి రెబల్ తెలుగుదేశం నుంచి ఆఖరి క్షణంలో టిక్కెట్ తెచ్చుకొన్న రఘు రామకృష్ణంరాజు, కైకలూరు నుండి మాజీ మంత్రి కామినేని తమ జాతకాలను తెలుసుకునే రోజు నేడే. ఎవరికి వారికి గెలుస్తామనే ధీమావున్నా కొందరిలో ఎగ్జిట్‌పోల్స్ భయం లేకపోలేదు పోలింగ్ అయినప్పటి నుంచి 14 నియోజకవర్గాలలో 6 ప్రధాన నియోజక వర్గాలలో కూటమి అభ్యర్థుల మెజార్టీపైనే పందాలు జరిగాయి 82 నుండి 84శాతం పోలింగ్ జరగడంతో విన్నర్ ఎవరు అనే దానిపై చాలా మందిలో సందిగ్ధతలేకపోలేదు.పశ్చిమలో ఓట్ల లెక్కింపును రెండు ప్రధాన కళాశాలలో పెట్టారు.ఎస్ఆర్‌కెఆర్ కళాశాలలో భీమవరం, ఉండి, తాడేపల్లిగుడెం, విష్ణు కళాశాలలో ఆచంట, పాలకొల్లు, నరసాపురం, తణుకు నియోజకవర్గాలను అసెంబ్లీ పార్లమెంట్ ఓట్ల లెక్కింపును జరుపుతారు.ఏలూరు జిల్లాకు సంబంధించి ఏడు నియోజకవర్గాల ఓట్లను సర్.సిఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో లెక్కిస్తారు. ఈ జిల్లాకు సంబంధించిన ఉంగుటూరు దెందులూరు ఏలూరు పోలవరం చింతలపూడి నూజివీడు కైకలూరు నియోజక వర్గాల ఓట్లను ఒకే ప్రాంగణంలోని వివిధ బ్లాక్‌లలో లెక్కిస్తారు ఇందుకోసం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సిబ్బందికి దిశానిర్దేశం చేసారు ఉదయం 7 గంటల నుండి లెక్కింపును ప్రారంభిస్తారు 14 టేబుల్స్ అసెంబ్లీకి మరో 14 టేబుల్స్ పార్లమెంట్‌కు ఏర్పాటు చేసారు.16 నుంచి 21 రౌండ్లవరకు కౌంటింగ్ జరిగే అవకాశం ఉంది.ఏలూరు జిల్లాలో ప్రధానమైన ఉంగుటూరు కైకలూరు నూజివీడు నియోజక వర్గాలపై ప్రజల్లో తీర్పుకోసం ఎంతో ఉత్కంఠత నెలకొంది 14 నియోజకవర్గాలలోను తొలితీర్పు ఫలితం నరసాపురం నియోజకవర్గం వెలువడు తోంది ఈ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య తక్కువ.

# తిరుమల సమాచారం

## సంపంగి ప్రాకారంలో 19నుండి జ్యేష్టాభిషేకాలు

### - ఉత్సవమూర్తుల పరిరక్షణకు జాగ్రత్తలు



**తిరుమల, జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణంపచ్చతోరణంగా విరాజిల్లుతున్న కలియుగ వైకుంఠం తిరుమలలో కొలువైన వేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులు అరిగి పోకుండా పరిరక్షణకు మూడురోజుల పాటు జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏడాది జూన్‌మాసంలో జ్యేష్టా నక్షత్రానికి ముగిసేలా జరిపించే ఈ జ్యేష్టాభిషేకాల్లో ఉత్సవమూర్తులకు ఉన్న బంగారు కవచాలు తొలగించి రోజుకో కవచం ధరింపజేస్తారు. మళ్ళీ మూడవరోజు బంగారుకవచంలోనే ఉత్సవ మూర్తులను అలంకరింపజేసి ఏడాది పూర్తిగా అలాగే ఉంచుతారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రతిరోజూ ఎన్నో రకాల సేవలు, కైంకర్యాలు నిర్వహిస్తారు. వీటివల్ల ఉత్సవమూర్తులు అరిగిపోకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వైఖానస ఆగమోక్తంగా జ్యేష్టాభిషేకాలు జరిపిస్తారు. సంపంగి ప్రాకారంలోని కల్యాణోత్సవ మండపంలో జరిగే ఈ ఉత్సవాల్లో తొలిరోజు 19వతేదీ బుధవారం రుత్వికులు శాంతి హోమం నిర్వహిస్తారు. హోమాలు, అభిషేకాలు, శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామికి పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఉత్సవమూర్తులకు వజ్రకవచం అలంకరిస్తారు. ఆలయ మాఢవీధుల్లో ఊరే గిస్తారు. రెండవ రోజు యధావిధిగా కైంకర్యాలు నిర్వహించి ఉత్సవమూర్తులకు ముత్యాలకవచం ధరింపజేస్తారు. చివరగా మూడవరోజు జూన్ 21వతేదీ శుక్రవారం విశేష పూజలు, అభిషేకాలు జరిపించి మళ్ళీ బంగారుకవచం ధరింపజేస్తారు. బంగారు కవచంలోనే ఏడాదంతా విశేష పూజలు, ఉత్సవాలు జరిపించుకుంటారు. ఇప్పటికే జూన్‌నెలలో జరిగే ఈ మూడురోజుల జ్యేష్టాభిషేకాలకు ఆన్‌లైన్‌లో సేవా టిక్కెట్లు విడుదల చేశారు.

## దేశంలో మళ్లీ బిజెపిదే అధికారం

### - మోడీ మూడవసారి ప్రధానిగా ప్రమాణం:సినీనటి సుమలత



**తిరుమల,జూన్ 3ప్రభాత వార్తప్రతినిధి:** దేశంలో అనేక రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో మళ్ళీ బిజెపి అత్యధిక స్థానాలు గెలుచుకుని, అధికారంలోకి వస్తుందని సినీ నటి సుమలత జోస్యం చెప్పారు. మూడవసారి ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేస్తారని ఆమె ఉద్ఘాటిం చారు. సినీనటి సుమలత సోమవారం ఉదయం తన అనుచరులతో కలిసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయం వెలుపల ఆమెను చూడటానికి అభిమానులు ఉత్సాహం చూపారు.

## కనకాంబరాలతో బాలాంజనేయునికి అభిషేకం

**తిరుమల,జూన్ 3ప్రభాతవార్తప్రతినిధి:** హనుమంతునికి ఎంతో ప్రీతిపాత్రమైన కనకంబారం, సిందూర వర్ణగన్నేరి పుష్పాలతో విశేష సహస్రనామార్చనను సోమవారం ఉదయం ఆలయ అర్చకులు నిర్వహించారు. కలియుగ వైకుంఠం తిరుమలలోని ఆకాశగంగ ప్రాంతంలో ఉన్న అంజనాద్రిలో జన్మించిన బాలాంజనేయుని జయంతి ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు సోమవారం ఉదయం స్వామి వారికి విశేషంగా అభిషేకాలు జరిపించారు. భక్తులకు దర్శనం కల్పించి ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా టిటిడి వైఖానస ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు అంజనాద్రి, ఆకాశగంగ ఆంజనేయస్వామి జన్మస్థలం, విశేషాలు తెలిపారు. సాయంత్రం



స్వామివారికి పంచామృత స్నపన తిరుమంజనం జరిగింది.

## ఇష్టానుసారం అప్పులు చేస్తూ ప్రభుత్వ అధికార దుర్వినియోగం

### - బినామీ కాంట్రాక్టర్లు, కంపెనీలకు బిల్లుల రూపంలో చెల్లింపులు



**అమరావతి, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** తమ అనుంగ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారం అప్పులు చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని పేర్కొంటూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు సిఈసికి లేఖ రాశారు. అప్పులపై కేంద్ర ప్రభుత్వం విధించిన ఎఫ్ఆర్‌బిఎం పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం జూన్ 1వ తేదీకే దాటేసిందని తెలిపారు. ఈఏడాది చేసిన అప్పుల్లో ఎక్కువశాతం అప్పులు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాతే చేసిందన్నారు. చేసిన అప్పులను బినామీ కాంట్రాక్టర్లకు, కంపెనీలకు బిల్లుల రూపంలో చెల్లించి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. ఆర్‌బిఐ ప్రకటన ఆధారంగా సోమవారం రాష్ట్ర ప్రభుత్వం మరో రూవేల కోట్ల అప్పులకు దరఖాస్తుచేసిందని తెలిపారు. బిల్లులు ముందదే చెల్లించాలన్న సిఎఫ్ఎంఎస్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇపుడు తెస్తున్న రూ.4వేల కోట్ల అప్పులు సైతం కాంట్రాక్టర్లకు చెల్లించాలని ప్రభుత్వం చూస్తోందని పేర్కొన్నారు. జూన్ 4, 2024న ఎన్నికల ఫలితాలు రానున్న నేపథ్యంలో అధికారం కోల్పోతున్న ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో అప్పులు చేయటం రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని ఎన్నికల ఫలితాలు విడుదలయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఎలాంటి అప్పులు,చెల్లింపులు చేయకుండా అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇష్టానుసారం అప్పులు చేసేందుకు సహకరిస్తూ. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న అధికారులపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

## ఓటమి భయంతో ప్రభుత్వ ఉద్యోగులపై వైఎస్సార్సీ బెదరింపులు

### - అల్లర్లు సృష్టించేందుకు వైఎస్సార్సీ కుటిలయత్నాలు -'పేర్ని', 'సజ్జల'ను పోలీసులు అదుపులోకి తీసుకోవాలి: టిడిపి ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి



**అమరావతి, జూన్3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటమి భయంతో వైఎస్సార్సీ నేతలు అవాకులు, చవాకులు పేలుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగులను కూడ బెదిరిస్తున్నారని టిడిపి ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి పేర్ని ఇష్టానుసారంగా మాట్లాడితే ఇక్కడ భయపడే ఉద్యోగులు, టిడిపి కార్యకర్తలు లేరని అన్నారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు టిడిపి అండగా ఉందని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల, ఆయన తనయుడు ఇచ్చిన డైరెక్షన్‌లో ఆరా మస్తాన్ సర్వే ఫలితాలు వెల్లడించారని తెలిపారు. 1వ తేదీ ఆయన ఎక్కడ ఉందో చెప్పాలని సవాల్ విసిరారు. గత ఐదేళ్లుగా హింసించినా మొక్కవోని ధైర్యంతో టిడిపి నేతలు నిలబడ్డారని అన్నారు. వైఎస్సార్సీని ఛీత్కరించిన ఉద్యోగులు పోస్టల్ బాలెట్ ద్వారా ఆ పార్టీకి బుద్ధి చెప్పారని అన్నారు. వైఎస్సార్సీ బెదిరింపులకు ఏ ఉద్యోగులు, ఉపాధ్యాయులు భయపడరని అన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ జరిగేలా ఉద్యోగులు చూడాలని కోరారు.

**పేర్ని, సజ్జలను పోలీసులు అదుపులోకి తీసుకోవాలి:** దాడులు, దౌర్జన్యాలకు దిగేవారే కౌంటింగ్ ఏజెంట్‌గా వెళ్లమని 'సజ్జల' పేర్కొనటం సిగ్గుచేటని అన్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా సజ్జలను అరెస్టు చేయకపోవటం దారుణమని వ్యాఖ్యానించారు. సజ్జల, పేర్ని నాని లాంటి వ్యక్తులు బయట ఉంటే ఉద్రిక్తతలు చోటుచేసుకునే అవకాశం ఉందని, కావున పోలీసులు వారిని అదుపులోకి తీసుకోవాలని కోరారు. ఎన్నికల కౌంటింగ్‌లో గందరగోళాన్ని సృష్టించేందుకు వైఎస్సార్సీ నేతలు శతవిధాలా ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

**ఎన్డీయే 'కూటమి'కి అఖండ విజయం ఖాయం:** ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించబోతోందని రాంభూపాల్‌రెడ్డి చెప్పారు. వైఎస్సార్సీ అరాచక పాలన నుంచి ఎపి ప్రజానీకానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వస్తుందని అన్నారు. ఆమేరకు ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు.

## నేతలు.. అభిమానుల్లో నరాలు తెగే ఉత్కంఠ

### - వైఎస్సార్సీ, టిడిపి కూటమిలో ఎవరి ధీమాలు వారివే!
### - అనంతపురం జిల్లాలో మొదటి ఫలితం ఉరవకొండే

**అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నికల ఫలితాలు మంగళవారం వెలువడనున్నాయి. ఉదయం 11 గంటల ప్రాంతంలో ఎన్నికల ట్రెండ్ తెలిసే అవకాశం ఉంది. మధ్యాహ్నం సమయానికి రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్న దానిపై ట్రెండ్ తెలిసే అవకాశం ఉంది. గెలుపు ఓటములపై అభ్యర్థుల్లో ఎవరి ధీమా వారికి ఉన్నాయి. ఇటు వైసీపీ, అటు టిడిపికూటమి నేతలు రాష్ట్రంలో తామే అధికారంలోకి వస్తామని ధీమాతో ఉన్నారు. అందుకు లెక్కలు చెబుతున్నారు. వైసీపీ వారు రాష్ట్రంలో 110-120 స్థానాలకుపైగా వస్తాయని లెక్కలు చెబుతున్నారు. టిడిపి-జనసేన-బిజెపి కూటమి నేతలు కూడడా తమకు 130 స్థానాలకుపైగా వస్తాయని ధీమాతో లెక్కలు చెబుతున్నారు. ఇటీవల వెలువడిన ఎగ్జిట్ పోల్స్ కూడా ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్నది ఏక పక్షంగా చెప్పలేదు. ఒక్కో ఏజెన్సీ ఒక్కో విధంగా ఎగ్జిట్ పోల్స్ ప్రకటించడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయన్నది అభ్యర్థులు, రాజకీయ నాయకులు అభిమానుల్లో టెన్షన్.. టెన్షన్ నెలకొంది. ఆ టెన్షన్ ఊరికే కాదు..నరాలు తెగే టెన్షన్‌లాగా వారిలో ఉత్కంఠత నెలకొంది. మెజార్టీ అభ్యర్థులు తమ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న లోలోపల ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో ఇరు పార్టీల నేతలు ఎన్నికల ఏజెంట్లకు ప్రత్యేక సూచనలు ఇస్తూ ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యే వరకు డేగ కన్నుల్లాగా నిఘా వేయాలని సూచనలు ఇస్తున్నారు. అనంతపురం జిల్లాలోని ఎనిమిది శాసనసభ నియోజకవర్గాలకు ఓట్ల లెక్కింపు అనంతపురంశివారులోని జెఎన్‌టియు కళాశాలలో ఏర్పాటు చేశారు. జెఎన్‌టియుఏ కళాశాలలో అనంతపురం, రాప్తాడు, రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, శింగనమల, తాడిపత్రి శాసనసభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుతోపాటు లోక్ సభ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కూడా జరుగుతుంది. అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్, జిల్లా ఎస్పీ గౌతమిశాలి నేతృత్వంలో ఓట్ల లెక్కింపుకు అధికారులు, సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా పొరపాట్లకు తావివ్వకుండా ఓట్ల లెక్కింపు జరగాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఆయా నియోజకవర్గాల ఓట్ల లెక్కింపుకు ఎన్నికల పరిశీలకులు కూడా ఉండి ప్రత్యేక నిఘా వేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించి ఓట్ల లెక్కింపు హిందూపురం ప్రాంతంలోని బిట్ కళాశాలలో, లేపాక్షి గురుకుల పాఠశాలలో ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేశారు. బిట్ కళాశాలలో కదిరి, హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాలకు సంబంధించి ఓట్లను లెక్కిస్తారు. అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు లోక్ సభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు కూడా జరుగుతుంది. లేపాక్షి గురుకుల పాఠశాలలో ధర్మవరం, పుట్టపర్తి నియోజకవర్గాల ఓట్లలెక్కింపుతోపాటు లోక్ సభ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు చేస్తారు. శ్రీ సత్యసాయి జిల్లాకు సంబంధించి ఆ జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేశారు. ఓట్ల లెక్కింపు జరిగే బిట్ కళాశాల, లేపాక్షి గురుకుల పాఠశాల ప్రాంతాల్లో ఎక్కడా జనం గుమిగూడకుండా పోలీసు అధికారులు నిషేదాజ్ఞలు విధించారు. అదేవిధంగా అనంతపురం సమీపంలోని జెఎన్‌టియు కళాశాల సమీప ప్రాంతాల్లో ఎక్కడా జనం గుమిగూడకుండా నిషేదాజ్ఞలు విధించారు.

ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, బాణాసంచాలు లాంటివిపేల్చకుండా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.

## మృత్యుంజయునికి అభిషేకాలు భక్తులతో ఆలయం కళ కళ



**శ్రీకాళహస్తి, జూన్ 3 ప్రభాతవార్త** తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.

## ఆచార్య నాగార్జున వర్సిటీలో కౌంటింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్ల పరిశీలన



సోమవారం ఆచార్య నాగార్జున వర్సిటీలో భద్రతా ఏర్పాట్లను రాష్ట్ర ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా, అడిషనల్ డీజీ ఎస్ బాగ్చా. చిత్రంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

**అమరావతి, జూన్ 3, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ కేంద్రం ఆచార్య నాగార్జున వరినసటీలో భద్రతా ఏర్పాట్లను సోమవారం రాష్ట్ర ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్‌మిశ్రా, అడిష నల్ డీజీ ఎస్ బాగ్చి , జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీతో కలిసి పరిశీ లించారు. కౌం టింగ్ హాల్స్ వద్ద, యూనివర్సిటీ ఆవరణలో , ప్రధాన గేటు వద్ద, రహదారులపై ఏర్పాటు చేసిన బందోబస్తు ప్రణాళికను రాష్ట్ర ప్రత్యేక పోలీసు పరిశీలకులు దీపక్‌మిశ్రా పరిశీలించి అధికారులకు సూచనలు జారీ

## మంగినపూడి బీచ్‌లో యువకుడు గల్లంతు

**విజయవాడ,జూన్3,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా మచిలీపట్టణం శివారు మంగినపూడి బీచ్‌లో ఓ యువకుడు గల్లంతయ్యాడు. విజయవాడ. ఉయ్యూరుల నుంచి 9 మంది స్నేహితులు సముద్రస్నానం కోసం మంగినపూడి బీచ్‌కు వచ్చారు.ఒక్కసారిగా అలలు రావడంతో భాను అనే యువకుడు సముద్రంలో కొట్టుకు పోయాడు.భానుతో పాటు మరో వ్యక్తి కుడా కొట్టుకు పోతుండగా, స్థానిక జాలర్లు అతడిని రక్షించారు. యువకుడు మచిలీపట్టణం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు, భాను కొట్టుకుని పోయిన అంశంపై పొంతనలేని సమాధానం చెబుతున్నారని పోలీసులు తెలిపారు.

## ఇంద్రకీలాద్రి హుండీ లెక్కింపుల్లో రు.3కోట్ల 48లక్షలు లభ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 3, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను దర్శించుకోటానికి వచ్చే భక్తులు దుర్గమ్మకు కానుకలను సమర్పించిన హుండీలను సోమవారం లెక్కించగా రు.3కోట్ల 48లక్షల 33వేల 515లు లభించినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. కానుకలుగా బంగారం 535 గ్రాములు, వెండి 7కెజిల 840 గ్రాములుకూడా భక్తులు హుండీల ద్వారా సమర్పించుకున్నారన్నారు. ఇక విదేశీ కరెన్సీ అయిన యుఎస్ఎ డాలర్లు 601, ఇంగ్లాండ్ పౌండ్లు 5, ఓమన్ బైంసాలు 100, కెనెడా డాలర్లు 10, యుఎఇ దిర్హామ్స్ 525, కువైట్ దినార్ 1, సౌదీ రియాల్స్ 132, ఖతార్ రియాల్స్ 9, యూరోలు 10, సింగపూర్ డాలర్లు 2 హుండీ లెక్కింపుల ద్వారా లభించాయన్నారు. ఆన్‌లైన్ ఈ హుండీ ద్వారా రు.1,31,114లు కూడా లభించాయన్నారు. రాష్ట్ర దేవదాయ శాఖాధికారులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, 1టౌన్ పోలీస్, భవానీ సేవాదారులు పాల్గొన్నారు. దుర్గమ్మ ఆల యంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి సోమవారం గుంటూరుకు చెందిన పప్పుల వెంకటేశ్వర్ రు.1,00,116ల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు, ప్రసాదం, శేషవస్త్రం, మెమెం టోలను అందించారు. వేద పండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను ఆరా ధిస్తూ జరిగే ధర్మపథంలో భాగంగా సోమవారం దుర్గమ్మ ఆలయంలో కె సోమశేఖర్ నేతృత్వంలో శిష్యబృందం మహాగణపతి నృత్యాభినయం అందించి ఆహుతుల మన్ననలందుకున్నారు.


पंजाब नैशनल बैंक ...भरोसे का प्रतीक! punjab national bank ...the name you can BANK upon!

జోనల్ కార్యాలయం : 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీ-కా-పూల్, హైదరాబాద్-04, ఫోన్-040-24475118 ఇ-మెయిల్ : zohydsec@pnb.co.in

దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శాఖలు/కార్యాలయాలకు దాని హైదరాబాద్ జోనల్ కార్యాలయం వద్ద AMC ద్వారా CCTV సిస్టమ్ నిర్వహణ మరియు సరఫరా, స్థాపన, పరీక్షలు చేయుట, కమీషనింగ్ (SITC) నిమిత్తం SIs యొక్క జాబితాలో చేర్చుటకు టెండర్ కోరబడుతోంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాద్ జోనల్ కార్యాలయం క్రింద శాఖలు/కార్యాలయాలలో ప్రస్తుతం వున్న మరియు కొత్త CCTV సిస్టమ్‌లు స్థాపనతో CCTV సిస్టమ్ యొక్క SITC మరియు నిర్వహణ నిమిత్తం SIs యొక్క జాబితాలో ఏర్పాటుకు అర్హులైన SIల నుండి సీలు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. OEMలు మరియు వాటి CCTV ఎక్విప్‌మెంట్ బ్యాంక్‌చే జాబితాలోకి తీసుకొనడమైనది. (అనుబంధం VIIగా జతపరచడమైనది).

పంజాబ్ నేషనల్ బ్యాంక్ కేంద్ర కార్యాలయంచే అధీకృత విక్రేత (SI)/ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుని యొక్క ఛానల్ భాగస్వాములు (ఇకపైన OEMలుగా పిలువబడతారు) అయిన సిస్టమ్స్ ఇంటిగ్రేటర్స్ (SIs) VIZ M/s సమృద్ధి ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ (Sparsh) మరియు M/s. ఆడియా ఇన్‌ఫోటెక్ లిమిటెడ్ (CPప్లస్) ఇప్పటికే జాబితాలో చేర్చబడటమైనది. అర్హతా ప్రమాణాలు (అనుబంధం-I) నియమాలు మరియు నిబంధనలు (అనుబంధం-III) జాబితాలోని CCTV ఎక్విప్‌మెంట్ ఏరియాలు ఎమ్‌పానల్‌మెంట్ డాక్యుమెంట్‌లో పేర్కొనబడినవి.

ఆసక్తి గల SIs నిర్దేశిత ఫారమ్ పై వారి దరఖాస్తును ప్రత్యేక డాక్యుమెంట్‌లతో సహా 18-06-2024న సా.16.00గం. ముందు డిప్యూటీ జోనల్ మేనేజర్, పంజాబ్ నేషనల్ బ్యాంక్ జోనల్ ఆఫీస్, హైదరాబాద్, 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్-500004కు చేరే విధంగా దాఖలు చేయవచ్చును. టెండర్ డాక్యుమెంట్‌లు మా వెబ్‌సైట్ https://www.pnbindia.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చు.

తేదీ: 04-06-2024, ప్రదేశం : హైదరాబాద్ డిప్యూటీ జనరల్ మేనేజర్

వార్త

తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించగల ఏ కార్యాన్నీ సాధించలేరు.

-మెకాలే

# టెన్షన్‌కు నేడే తెర!

నరాలు తెగే టెన్షన్‌కు మంగళవారంతో తెర పడనున్నది. కొందరు రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు బెట్టింగ్ రాయుళ్లకు నరాలు చిట్లిపోయే టెన్షన్. ఒక రోజు, రెండు రోజులుకాదు. వారాల తరబడి కొన్ని ప్రాంతాల వారికైతే నెలల తరబడి టెన్షన్ భరించడం మామూలు విషయం కాదు. అది అనుభవించినవారికే తెలుస్తుంది. దేశమంతా ఒక ఎత్తైతే అందులోనూ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికల ఫలితాలపై టెన్షన్ అంతా ఇంతా కాదు. పోలింగ్ ముగిసినప్పటి నుండి కొందరు రాజకీయ నాయకులు పడిన మానసిక సంఘర్షణ మాటల్లో వర్ణించలేం. టెన్షన్ తగ్గించుకునేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలు చేశారు. పుణ్యతీర్థాలకు వెళ్లారు. మనసును మరల్చేందుకు సప్తసముద్రాలు దాటి విదేశీ యాత్రలకు పోయినవారు ఎందరో ఉన్నారు. కానీ వారు ఎంత ప్రయత్నించినా వారి అంతరంగాలు మాత్రం ఇవిఎంల చుట్టే తిరుగుతున్నాయి. జూన్‌నాలుగో తేదీన వెలువడే ఫలితాలపై అందరి దృష్టి. ఇంతకాలం వాటి గురించే లెక్కలు. అంచనాల మీద అంచనాలు కాగితాలపై వేయడం, చించడం, అటూఇటూ తిప్పి తమకు అనుకూలంగా తయారు చేసుకోవడం, గెలుపు మనదే అన్నట్టు తాత్కాలికంగా తృప్తిచెందడం, మరుక్షణంలోనే అనుమానం, ఇతరులు వేసిన లెక్కలపైనే కాదు తాము రాత్రింబవళ్లు చేసుకున్న లెక్కలపైనే సందేహాలు. ఇక ఇంతకాలం సెల్‌ఫోన్లకు విరామం లేకుండాపోయింది. అనుచరులకు, అభిమానులకు కార్యకర్తలకు నిర్విరామంగా పనిచేయడం, బూత్‌ల వారీగా ఓట్లు సేకరించడం, తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడి ఉంటాయో తెలుసుకోవడం, అడిగిందే అడగడం, వారు చెప్పే మాటలతో సంతృప్తి చెందడం మళ్లీ అంతలోనే అనుమానం. ప్రత్యర్థిపార్టీ లెక్కలు ఎలా ఉన్నాయో ఆరా తీయడం, సోమవారం రాత్రి పొద్దుపోయే వరకు ఇదే టెన్షన్. ఇక ఫలితాలు వెలువడే మంగళవారం గురించి ఆలోచించే కొద్దీ టెన్షన్ మరింత పెరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థులకే కాదు. పార్టీ నేతలకు, కార్యకర్తలకు, సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడిన టెన్షన్ వర్ణనాతీతం. ఎక్కడికెళ్లినా ఎవరిని కదలించినా ఎన్నికల ముచ్చట్లే తప్ప మరో ప్రశ్నకు తావులేకుండాపోయింది. ఏ పార్టీ గెలుస్తుందనే ప్రశ్నలే. శనివారం దేశవ్యాప్తంగా చివరి దశ పోలింగ్ పూర్తి కావడంతో సాయంత్రం ఆరున్నర గంటల తర్వాత వెలువడిన ఎగ్జిట్‌పోల్స్ మరింత గందరగోళం చేశాయనే చెప్పొచ్చు. ఈసర్వేలు వాస్తవికతకు ఎంత చేరువలో ఉన్నాయో చెప్పలేని పరిస్థితి. అంచనాలు కూడా ఒక సరళిలో లేవు. కొద్ది తేడాలే కాదు. పూర్తిగా వైవిధ్యంగా ఉన్నాయి. ఒక సర్వే ఒక పార్టీ గెలుస్తుందంటూ, మరొక సర్వేకాదు ప్రత్యర్థిపార్టీ గెలుస్తుందని అంచనాలు ప్రకటించాయి. సర్వేల విషయానికి వస్తే సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశంలో మొదటిసారి డొనాల్డ్ ట్రంప్ పోటీ చేసినప్పుడు ఆయన అధ్యక్షపీఠాన్ని అధిష్టిస్తారని ఒక్క సర్వే కూడా అంచనా వేయలేకపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రాజకీయ నాయకుడు ఒకటి, రెండు సర్వేలతో అంచ నాలు దాదాపు ఫలితాలకు దగ్గరగా ఉండడంతో ఆయన సర్వేలకు ఎక్కడలేని ప్రాధాన్యత వచ్చింది. ఆయన సర్వేల కోసం అప్పట్లో జనం ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. కానీ ఆ తర్వాత జరిపిన సర్వేల్లో ఘోరంగా విఫలం కావడంతో జీవితంలో సర్వేలు చేయనని రాజకీయాల నుంచి విరమించుకుంటున్నానని ప్రకటించి అన్నమాట ప్రకారం నిష్క్రమించారు. గతంలో ఎన్నోసార్లు అంచనాలలో అపార అనుభవం ఉన్న కొమ్ములు తిరిగిన పండితులు సైతం బోర్లపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కొద్ది నెలల క్రితం జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఒక్క తెలంగాణ విషయంలో తప్ప మిగిలిన రాష్ట్రాల విషయంలో ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు తప్పాయి. ఛత్తీస్‌గఢ్ ఫలితాలపైనైతే దాదాపు అన్ని సర్వేలు విఫలమయ్యాయనే చెప్పొచ్చు. అలాని అన్ని సర్వేలు తప్పని చెప్పడం లేదు. కొన్నిసార్లు వాస్తవికతకు చాలాదగ్గరలో ఉన్నాయి. భారత్‌లో ఈ ఎగ్జిట్‌పోల్స్ ప్రక్రియ రెండో సార్వత్రిక ఎన్నికలు జరిగిన 1957 నుంచే ప్రారంభమైంది. 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఒపీనియన్' అనే సంస్థ ఈ సర్వే మొదటిసారిగా నిర్వహించింది. అయితే అంతకుపూర్వం 1937లో యునైటెడ్ ప్రావెన్షియల్ ఎన్నికల్లో తమకు ఎన్ని ఓట్లు వచ్చాయనే అంచనా వేసే ప్రయత్నంకాంగ్రెస్ పార్టీ చేసింది. తమకు ఓటువేసే ప్రతి ఒక్కరూ చిన్న కర్ర తీసుకొని రావాలని కోరింది. ఓటు వేసిన అనంతరం ఆ కర్రను పోలింగ్ స్టేషన్ దగ్గరలో వేయమని చెప్పింది. ఓటింగ్ పూర్తి అయ్యాక ఆ కర్రలన్నీ లెక్కించి తమకు ఎన్ని ఓట్లు పడ్డాయో అంచనాకు వచ్చేవారు.క్రమేపీ లెక్కకు మించి సర్వేలు చేసే ఏజెన్సీలు పుట్టుకొచ్చాయి. ఏదిఏమైనా పోలింగ్ జరిగినప్పటి నుంచి కొందరి నేతలకు కలలో కూడా ఇవిఎంలే కన్పిస్తున్నాయి. ఓటర్లు మాత్రం ఈసారి చాలా గుంభనంగా ఉన్నారు. ఎవరు మీటింగులు పెట్టినా తండోపతండాలుగా వెళ్లారు. ఎవరు అడిగినా నీకే మా ఓటు అన్నారు. ఎవరు ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో ఇంత తక్కువ ఎందుకు ఇస్తున్నారని నిలదీసి అందరి వద్ద తీసుకున్నారు. ఓటు ఎవరికి వేశారో మాత్రం పరమాత్ముడికే తెలియాలి. మంగళవారం కౌంటింగ్‌తో ఈ టెన్షన్‌కు తెరపడుతుంది. అప్పుడే పార్టీలు, అభ్యర్థుల జాతకాలతో పాటు, సర్వే ఏజెన్సీల వాస్తవికత కూడా వెలుగుచూస్తుంది.

# యువతరాన్ని నిర్వీర్యం చేయొద్దు

**లోక్‌నీతి, సిఎస్‌డిఎస్ ఇటీవల జరిపిన సర్వే సందర్భంగా అనేకమంది నిరుద్యోగం, ధరల పెరుగుదలపై తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదు సంవత్సరాలతో పోలిస్తే నేడు ఉద్యోగాలు పొందడం సులభమని మీరు భావిస్తున్నారా? కష్టమని అనుకుంటున్నారా? అని అడిగిన ప్రశ్నకు ఇప్పుడు ఉద్యోగాలు సంపాదించడం కష్టంగా ఉన్నదని 62 శాతం మంది స్పష్టం చేశారు. దేశంలో యేటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే ధ్రువీకరిస్తున్నాయి.**

నాదెండ్ల శ్రీనివాస్

దేశంలో ఆర్థికాభివృద్ధి పరుగులు పెడుతోంది. ఉద్యోగ, ఉపాధి కల్పన కొత్త పుంతలు తొక్కుతోంది. ప్రపంచ దేశాలన్నీ మనవైపే చూస్తున్నాయి. ఇవి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పలుకుతున్న ప్రగల్భాలు. ప్రధాని మోడీ వల్లె వేస్తున్న వికసిత భారత్‌లో నిరుద్యోగం భయంకర స్థాయికి చేరుకుంది. ఉపాధి అవకాశాలు బ్రహ్మాండగా మెరుగుపరిచామని కేంద్రంలోని పాలకులు అదేపనిగా చేస్తున్న ప్రచారాన్ని బట్టి బూటకమని మరోసారి స్పష్టమైంది. భారత్‌లో ఉపాధి పరిస్థితి భయంకరంగా ఉందని, నిరుద్యోగిత రేటు కీలక లేబర్ సూచీలు 2000-2018 మధ్య ఉపాధిలో దీర్ఘకాలిక క్షీణతను సూచిస్తున్నాయని,నిరుద్యోగ సైన్యంలో 83 శాతం మంది యువతేనని అంతర్జాతీయ కార్మికసంస్థ,ఇన్స్టిట్యూట్ ఫర్ హ్యూమన్ డెవలప్‌మెంట్ తాజాగా వెల్లడించాయి. ఈ రెండు సంస్థలు సంయుక్తంగా రూపొందించిన ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు 2024 ప్రకారం దేశంలో నిరుద్యోగ సమస్య యువతలో ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని విద్యావంతుల్లో ఎక్కువగా ఉంది. నిరుద్యోగుల్లో విద్యావంతులైన యువకులు 2000లో 35.2 శాతం ఉండగా, 2022లో ఇది 65.7 శాతానికి అంటే రెండింతలు పెరిగినట్లు ఆ నివేదిక పేర్కొంది. అలాగే చదువుకున్న నిరుద్యోగుల్లో 62.2 శాతం పురుషుల కంటే 76.7 శాతం స్త్రీలు ఎక్కువగా ఉన్నారని తెలిపింది. దేశంలోని పట్టణ ప్రాంత యువ విద్యావంతులలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా కేంద్రీకృతమైందని, 2019లో ఉపాధిలో కొంచెం పెరుగుదల కనిపించినా కోవిడ్ మహమ్మారి సమయంలో మళ్లీ క్షీణించిందని నివేదిక తెలిపింది. 2000లో మొత్తం ఉపాధి యువత జనాభాలో సగంమంది స్వయం ఉపాధిపొందారు. 13శాతం మందిరెగ్యులర్ ఉద్యోగాలు కలిగి ఉన్నారు. మిగిలిన 37 శాతం మంది క్యాజువల్ ఉద్యోగాలు కలిగి ఉన్నారు. మరోవైపు మరో దశాబ్దంలో దేశంలో యువ శ్రామిక శక్తి 70-80 లక్షలకు చేరుకుంటుందని ఈ అధ్యయనం తెలిపింది. ఈ నేపథ్యంలో ఐదు కీలక విధాన రంగాలపై దృష్టి సారించాలని సూచించింది. ఉద్యోగ సృష్టిని ప్రోత్సహించడం, ఉపాధి నాణ్యతను మెరుగుపరచడం, కార్మిక మార్కెట్లో అసమానతలను పరిష్కరించడం, క్రియాశీల కార్మిక మార్కెట్‌తోపాటు లేబర్ మార్కెట్ నైపుణ్యాలు, విధానాలు బలోపేతం చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించింది. 2012తో పోల్చితే నిరుద్యోగ యువత శాతం మూడు రెట్లు పెరిగింది. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయమేమంటే 10 యేళ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన మోడీ యువత నుంచి 12కోట్ల ఉద్యోగాలు లాక్కున్నారు. ప్రధాని ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నిరుద్యోగ సమస్యను ప్రస్తావించారు. గత ప్రభుత్వాలతో పోలిస్తే మా ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించింది. అది మా ట్రాక్ రికార్డు అని ఆయన చెప్పుకున్నారు. అయితే లోక్‌నీతి, సిఎస్‌డిఎస్ ఇటీవల జరిపిన సర్వే సందర్భంగా అనేకమంది నిరుద్యోగం, ధరల పెరుగుదలపై తీవ్రమైన ఆందోళన వ్యక్తంచేశారు. గత ఐదు సంవత్సరాలతో పోలిస్తే నేడు ఉద్యోగాలు పొందడం సులభమని మీరు భావిస్తున్నారా? కష్టమని అనుకుంటున్నారా? అని అడిగిన ప్రశ్నకు ఇప్పుడు ఉద్యోగాలు సంపాదించడం కష్టంగా ఉన్నదని 62 శాతం మంది స్పష్టం చేశారు. దేశంలో యేటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు ఇస్తామని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే ధ్రువీకరిస్తున్నాయి. తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ నివేదిక ప్రకారం 2023-24లో 15 సంవత్సరాలు,అంతకంటే ఎక్కువ వయసున్న వారిలో నిరుద్యోగ రేటు 8శాతంగా ఉంది. అంతకుముందు రెండు సంవత్సరాల్లో ఈ రేటు 7.5 నుండి రూ.7.7శాతం మధ్య నమోదైంది. ఉద్యోగాల కోసం వెతుకుతున్న నిరుద్యోగుల సంఖ్య 3.7 కోట్లకు చేరింది. గత ఏడు సంవత్సరాల్లో నిరుద్యోగ రేటు 8 శాతానికిపైగానే నమోదైంది. 15నుండి 64 సంవ



త్సరాల మధ్య వయసున్న వారిలో పనిచేస్తున్న కార్మికుల రేటు 2016-17లో 46.2 శాతంగా ఉండేది. అయితే ఆ తర్వాతి మూడు సంవత్సరాల్లో ఈ రేటు 42 నుండి 44 శాతానికి పడిపోయింది. 2020-21లో ఇది మరింత తగ్గి 40 శాతానికి చేరింది. అప్పటి నుండి ఈ రేటు తగ్గుతూనే ఉంది.2023-24లో 40.4శాతంగా ఉన్న ఎల్‌పిఆర్ రేటు 2016-17తో పోలిస్తే 5.8 పర్సంటేజ్ పాయింట్లు తగ్గింది. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమంటే దేశంలో నిరుద్యోగ రేటు పెరుగుతోందే తప్ప తగ్గడం లేదు. 2019లో దేశంలో నిరుద్యోగం45సంవత్సరాల గరిష్టస్థాయికి చేరుకుంది. అయితే ఈ వాస్తవాన్ని మోడీ ప్రభుత్వం బయటికి పొక్కనివ్వలేదు. దీనికి ప్రభుత్వ చర్యను నిరసిస్తూ ఇద్దరు అధికారులు రాజీనామా కూడా చేశారు. కార్మిక మంత్రిత్వశాఖ 2019లో విడుదల చేసిన వివరాల ప్రకారం 2017-18లో నిరుద్యోగ రేటు 6.1శాతంగా ఉంది. ప్రభుత్వం ఎంతగా తొక్కిపట్టిన ప్పటికీ 2017 జులై, 2018 జూన్ కాలానికి సంబంధించిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే నివేదిక బయటికి వచ్చింది. ఇందులో నిరుద్యోగం భయానక స్థాయికి చేరిందని, గత 45 సంవత్సరాల్లో ఎన్నడూలేనంతగా నిరుద్యోగం పెరిగిందని ఆ నివేదిక బయటపెట్టింది. అయితే ఇప్పటి నిరుద్యోగుల్లో యువతే అధికంగా ఉండడం ఆందోళన కలిగిస్తోంది. 2022లో దేశంలోని మొత్తం నిరుద్యోగుల్లో యువత 82.9 శాతంగా ఉన్నారు. భారత్‌లో నిరుద్యోగ సమస్య యువతలోనే అధికంగా ఉన్నదని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని విద్యావంతులైన యువత, మహిళల్లో ఇది ఎక్కువగా ఉన్నదని అంతర్జాతీయ కార్మిక సంస్థ తన తాజా నివేదికలో తెలిపింది. మొత్తం నిరుద్యోగుల్లో విద్యావంతులైన యువత యేటా 2000లో 11.5 శాతంగా ఉంటే 2022 నాటికి 65.7శాతానికి పెరిగింది. 2022లో విడుదలైన ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం మనదేశంలో యువత నిరుద్యోగ రేటు 23.22 శాతంగా నమోదైంది. ఇది పాకిస్థాన్ (11.3 శాతం) బంగ్లాదేశ్ (12.9 శాతం) భూటాన్ (14.4 శాతం) దేశాల్లో రేటుకంటే చాలా ఎక్కువ. అదే సంవత్సరం చైనాలో నిరుద్యోగ రేటు 13.2 శాతంగా ఉంది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీల సంఖ్య రికార్డుస్థాయికి చేరింది. వాటిని భర్తీ చేయకపోగా అకస్మాత్తుగా రద్దు చేస్తున్నారు. సురక్షితమైన, గౌరవనీయమైన ఉపాధిని కల్పిస్తున్న సాయుధ దళాల్లో అగ్నివీర్ పేరిట నాలుగు సంవత్సరాల కాంట్రాక్టు సైనిక పథకాన్ని తీసుకొచ్చారు. ఈ అంశాన్ని ప్రధాని తన ఎన్నికల ప్రచారంలో ఎక్కడా ప్రస్తావించడం లేదు. అధికారంలోకి వస్తే ఈ పథకాన్ని రద్దుచేస్తామని ప్రతిపక్షాలు హామీ ఇచ్చాయి. ఉద్యోగ నియామకాల కోసం నిర్వహించేపరీక్షల్లో అనేక అవకతవకలు జరగడం యువతలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా పరీక్షాపత్రాలు లీక్ అవ్వడం పరిపాటిగా మారింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో 10 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వమే లోక్‌సభలో అంగీకరించింది. ఇదిలావుంటే ఐటి రంగంలో ఉద్యోగాల్లో భారీకోత పడుతోంది. నియామకాల సంస్థఫౌండిట్ తెలిపిన వివరాల ప్రకారం హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఐటి కోసం ఆన్‌లైన్ నియామక కార్యకలాపాలు గతసంవత్సరం 18 శాతం మేర తగ్గిపోయాయి.ఇక తెలంగాణ రాష్ట్రానికివస్తే సెకండరీ విద్య, ఆపై ఉన్నత చదువులు చదివిన యువత ఎక్కువగా నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నట్టుగా ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్టు 2024లో నివేదిక వెల్లడించింది. ఈరిపోర్టు ప్రకారం15-29యేళ్ల మధ్య వయసున్నవారిలో30.3 శాతం అమ్మాయిలు, 18.3 శాతం అబ్బాయిలు మొత్తం 48.6 శాతం నిరుద్యోగులుగా ఉన్నారు. అదే జాతీయ స్థాయిలో ఇదే కేటగిరిలో చూస్తే 65.7 శాతంగా ఉంది. రాష్ట్రంలో 2005 నుండి యువతలో నిరుద్యోగిత శాతమనేది క్రమంగా పెరుగుతోందని ఈనివేదిక తెలిపింది. 2005లో చూస్తే యువతలో 14.1 నిరుద్యోగ శాతం ఉండగా, 2012 కల్లా 14.9శాతానికి, 2019 కల్లా 34.9 శాతానికి చేరుకుంది. అదే 2022 సంవత్సరంలో 21.7 శాతానికి తగ్గుముఖం పట్టింది.అయితే 2022లో అమ్మాయిలతో పోల్చితే అబ్బాయిల్లో ఉద్యోగ అవకాశాలు అధికంగా సాధించారు. నిరుద్యోగితశాతం అబ్బాయిల్లో 18.3శాతం ఉండగా, అమ్మాయిల్లో అది 30.3శాతంగా ఉంది. 2022లో రాష్ట్రంలో 27.5 శాతం మంది యువత 'నాట్ ఇన్ ఎంప్లాయిమెంట్, ఎడ్యుకేషన్స్ ఆర్ ట్రైనింగ్' కేటగిరిలో ఉన్నట్టు ఆనివేదికతెలిపింది. 2005 నుంచి 2019 మధ్యలో అది 17.9 శాతం నుంచి 34మధ్యలో ఉంది. రాష్ట్రంలో పదిహేనేళ్లకు పైబడినక్యాజువల్ వర్కర్ల నెలవారీ వేతనం విషయానికొస్తే 2022లో మగవారిది రూ.10,175లుగా, మహిళలది రూ.6,642లుగా ఉంది. దేశ భవిష్యత్‌తో ప్రధాన భూమిక పోషించాల్సిన యువతరాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుంది. ●

> ఒక పని అంటే గాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.
>
> మహాత్మాగాంధీ



> మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలుసొస్తుంది.
>
> జాకబ్‌బ్రోడీ



# కల్తీ మాఫియాపై కఠిన చర్యలేవి?

డి. అశోక్

ఫైవ్‌స్టార్ హోటల్ నుంచి గల్లీలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వరకు స్థాయిఏదైనా వాటిలో లభించే ఆహార పదార్థాల్లో అక్కడక్కడా ఏదో ఒక రూపంలో కల్తీ జరుగుతోందని ఆహార పరిరక్షణ సంస్థ నిర్వహిస్తున్న తనిఖీల్లో వెల్లడవుతున్న వాస్తవాలు నివ్వెరపరుస్తున్నాయి. టీ పొడి,పాలు,పండ్లు, పప్పులు, సాస్‌లు, చక్కెరతో చేసే మిఠాయిలు,నూనె, కారంపొడి, బేకరీ ఉత్పత్తులు,నిల్వ తీపి పదార్థాలు, హోటళ్లలో తయారు చేసిన ఆహారాల వరకు కొన్నిస్టాల్స్‌లో నాణ్యతా ప్రమాణాలు లోపించాయని తనిఖీలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చారిత్రకంగా, సాంస్కృతికంగా ఎంతో గుర్తింపు దక్కించుకున్న హైదరాబాద్ మహానగరంలో ఆహార కల్తీకి అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇప్పటికే నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో గణాంకాల ప్రకారం ఆహార కల్తీలో మొదటిస్థానంలో ఉన్న హైదరాబాద్ ఆహార ప్రియులకు సుచి, శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించలేక చెడ్డపేరు తెచ్చుకుంటున్న వైనం నివ్వెరపరుస్తోంది. జిహెచ్‌ఎంసి, ఫుడ్ సేఫ్టీలోని బృందాలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో నగరంలోని పెద్ద పెద్ద హోటల్స్, రెస్టారెంట్లు, సూపర్ మార్కెట్లలోని డొల్లతనం బయటపడుతున్న పరిస్థితి నగరవాసులను ఆందోళన కలిగిస్తోంది. 10చోట్ల పరిశీలిస్తే కనీసం మూడు చోట్ల గడువు తీరిన ఆహార పదార్థాలు, పాడైపోయిన ఆహారం కనిపించడం ఆహారభద్రతా విభాగం అధికారులను కంగుతినేలా చేసింది. అంతేకాకుండా 80శాతం పెద్ద పెద్ద రెస్టారెంట్లలో గడువు తీరిన ఆహార పదార్థాలను, నాసిరకం వంట సామాగ్రిని వాడుతున్నట్లు గుర్తించారు. రుచికి తప్పశుచి శుభ్రతలకు చాలా హోటల్స్,రెస్టారెంట్లు ప్రాధాన్యత ఇవ్వడం లేదని టాస్క్‌ఫోర్స్ బృందాలు గుర్తించాయి. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌గా నిలిచే బిర్యానీలో కూడా నాణ్యత రోజురోజుకు తగ్గిపోతుంది. నాసిరకమైన పదార్థాలతో పాటు రసాయనాలతో కూడిన రంగులు కలపడం వల్ల చాలా చోట్ల బిర్యానీ కల్తీ అవుతున్నట్లు గుర్తించారు. తందూరి చికెన్, చికెన్ 65 లాంటి మాంసాహార వంటకాలకు దూరంగా ఉంటేనే మంచిదని ఆహార భద్రతా విభాగం సూచిస్తోంది. వంట చేసే పరిసరాల్లో ఎలాంటి శుభ్రత పాటించడం లేదని, దుర్గంధంతో కూడిన వంట గది పరిసరాలు, అపరిశుభ్రంగా వడ్డించే గిన్నెలు, వాటిపై కుప్పలు కుప్పలుగా బొద్దింకలు పారడం టాస్క్‌ఫోర్స్ తనిఖీల్లో బయటపడింది. అంతేకాకుండా ఆహార పదార్థాల నిల్వల్లోనూ కనీస నిబంధనలు పాటించడం లేదని నిర్ధారించారు. రెండు రోజుల క్రితం రంగారెడ్డి జిల్లాలోపి ఒక నగరంలోని రెస్టారెంట్‌లో ఒక వ్యక్తి పెళ్లిరోజు సందర్భంగా కుటుంబంతో కలిసి మండీ బిర్యాని తిన్నారు. వాంతులు, విరేచనాలై పరిస్థితి విషమించింది. కల్తీఫుడ్‌తో ఆరోగ్యం దెబ్బతినడంతోపాటు ఆస్పత్రి ఖర్చులు లక్ష రూపాయలు అయ్యాయి. ఒకవైపు హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్‌సేఫ్టీ అధికారులు దాడులు చేస్తున్నప్పటికీ కొన్నిరెస్టారెంట్ల నిర్వాహకుల్లో మార్పురావడం లేదు. రిఫ్రిజిరేటర్లలో ప్యాకింగ్ లేకుండా మాంసాహారాన్ని నిల్వచేయడం, కోడి, మేక మాంసంతోపాటు శాఖాహారానికి అవసరమైన వాటిని పక్కపక్కనే నిల్వ చేయడం,బూజుపట్టిన కూరగాయలు,పురుగులు పట్టినమైదా, చింతపండుసహా ఇతర పదార్థాలు,గడువుతీరిన పాలప్యాకెట్లు, లేబుల్స్‌లేని ఆహార పదార్థాలు ఎక్కువగా కనిపించాయి. వండిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లలో నిల్వఉంచడం, ఆర్డర్లు వచ్చినప్పుడు వేడిచేసి మాసాలాలు కలిపి ఇస్తున్నట్లు గుర్తించారు. కొరవడిన ప్రమాణాలు సగటు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రభుత్వం దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. నిరంతరం కల్తీపై నిఘా పెట్టాల్సిన అవసరం తప్పక ఉంది. ●

# ప్రజావాక్కు



## పద్ధతిగా మాట్లాడాలి

**ఇతరుల** గురించి తేలిగ్గా మాట్లాడటమే అహంకారానికి పరాకాష్ఠ. ఎదుటివారిని గౌరవించకపోయిన పర్వాలేదు. కాని అపహాస్యం మాత్రం చేయకూడదు. ఎక్కడ అహంకారంఉంటుందో అక్కడ స్వార్థం తప్పకుండా ఉంటుంది. సమాజంలో మనుషుల మధ్య ఆత్మీయత, అనురాగం, ఆప్యాయత,అనుబంధాలు నిండుగాఉండాలంటే పరస్పర పలకరింపులు చాలాముఖ్యం. ఎంత గొప్పవాడైనా ఎంత పెద్ద పదవిలో ఉన్నా అహంకారం లేకుండా ఉంటేనే సమాజంలో గుర్తింపు వస్తుంది. అహంకారం వల్ల నష్టాలే కాని,లాభాలు ఉండవని గ్రహించాలి. మనగురించి మనం గొప్పలు చెప్పుకోవడం గొప్పకాదు. ఎదుటివాళ్లు మన గురించి మంచిగా చెప్పుకోవాలి. ఎదుటివారిని విమర్శించే ముందు మన లోపాలను మనం సరిదిద్దుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## పది రూపాయల నోట్ల కొరత

**విపణిలో** రూ.10 నోట్ల చెలామణి తగ్గిపోయింది. పదినోట్ల కొరతతో మార్కెట్లో వ్యాపారులు,కొనుగోలుదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆర్టీసీ బస్సులు,ఆటోలలో సైతం ఈ ఇబ్బందులు ఎక్కువగా కనబడుతున్నాయి. రూ.100 లేదా రూ.50 నోటు చెల్లించి ఏదైనా వస్తువును కొనుగోలు చేస్తే వ్యాపారుల చిల్లరకు నానా అవస్థలు పడుతున్నారు. వీధి వ్యాపారులు, చిన్న దుకాణదారుల చిల్లర సమస్యలతో తల పట్టుకుంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో రూ.10కు కూడా అటు వ్యాపారులు, ఇటు కొనుగోలుదారులు డిజిటల్ చెల్లింపులవైపు మొగ్గుచూపాల్సి వస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి

**రాష్ట్రవ్యాప్తంగా** ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయకపోవడంవల్ల ఆయా పాఠశాలల ఉపాధ్యాయులే వంతులవారీగా గదులు శుభ్రం చేసుకునే పరిస్థితి వచ్చింది. గత సంవత్సరం మాత్రం ఆయా గ్రామపంచాయతీ సిబ్బందిని పాఠశాలల శుభ్రత కోసం కేటాయించారు. ఈసారి మాత్రం వారికి ఎలాంటి ఆదేశాలు జారీచేయలేదు.ఈసారి అయిన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే స్కావెంజర్ పోస్టుల ను భర్తీ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## సంక్షేమ హాస్టళ్లను సంస్కరించాలి

**నిరుపేద** విద్యార్థులకు ఉత్తమ విద్యతోపాటు వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసింది. పాలకులనిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణలోపంతో సంక్షేమ హాస్టళ్ల సమస్యలకు నిలయాలుగా మారాయి. దశాబ్దాల క్రితం నిర్మించిన భవనాల్లోనే నేటికీ వసతి గృహాలను కొనసాగిస్తున్నారు. ఎప్పుడు కూలుతాయోనని భయం గుప్పిట్లో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు.మరికొన్నిచోట్ల అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గదులు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల సరిపడా సిబ్బంది లేక పర్యవేక్షణ కొరవడింది. ఏ ఒక్క హాస్టల్లో మెనూ పాటించడం లేదనే ఆరోపణలున్నాయి. అపరిశుభ్ర వాతావరణం,నాసిరకం సామగ్రితో విద్యార్థులు తరచూ ఫుడ్‌పాయిజన్‌కు గురవుతున్నారు.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

## ప్రాణాలకు భద్రత కల్పించండి

**నేడు** తినే ఆహారంలోకల్తీ, హోటల్స్‌లో కల్తీ ఆహారం, నాణ్యత లేని వస్తువులతో చేసిన వంటలు,అవి తినే ప్రజలు అనారోగ్య బారినపడుతున్నారు. నగరంలో అనేక హోటల్స్‌లో పాచిన కుళ్లిన ఆహార పదార్థాలు సరఫరా చేస్తున్నారు. వీటిపై సంబంధిత అధికారులు తక్షణంచర్యలు తీసుకోవాలి.అలాగే ఆస్పత్రుల లో కూడా ప్రజల ప్రాణాలకు రక్షణ కరవైంది. ఇటీవలి కాలంలో ఢిల్లీలో పిల్లలఆస్పత్రిలో అగ్నిప్రమాదం జరిగింది. అమాయక పసిపిల్లలు ప్రాణాలుకోల్పోయారు. ఇటువంటి సంఘటనలు కనుక అమెరికా లాంటి దేశాలలో జరిగితే అక్కడ చాలా తీవ్రమైన కఠినమైన చర్యలు చేపడతారు. కానీ మనదేశంలో తూతూ మంత్రంగా భావిస్తారు. నగరంలో అనేక ఆస్పత్రులు కూడా ఫైర్‌సేఫ్టీ లేకుండా ఇష్టానుసారంగా నడిపిస్తున్నారు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## నిస్తేజంగా ఐక్యరాజ్యసమితి

**నిజమే** ఎన్నో ఆశలతో ఆలోచనలతో ఫామ్ అయిన ఐక్యరాజ్య సమితి కూటమి ఇవ్వాల నిష్ఠంగా నిస్తేజంగా నిలబడి ఉండడం వల్లనే బహుళపక్ష కూటములు ఫామ్ అయ్యాయి. స్వావలంబన దిశగా అడుగులు వేయడానికి నాటో రూపంలో ఆకస్ రూపంలో, జి20 రూపంలో ఫామ్‌అయ్యాయి. వాటినుండే నేడు అంతర్జాతీయ బయో ఇంధన కూటమి, వంటి వాతావరణ ప్రయోజితమైన కార్యక్రమాలు రూపొందించబడుతున్నాయి.

-భారత అవినాష్, జనగామ

# సౌర విద్యుత్‌తో వ్యవసాయ ఖర్చు తగ్గింపు!

దుంగ జయరామ్

భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం కీలకపాత్ర పోషిస్తుంది. వ్యవసాయానికి 'వ్యయ'సాయం అవసరం. ఇప్పటికీ వ్యవసాయం చేయడమంటే కత్తిమీద సాము లాంటిదే. విత్తు నుండి కోత వరకూ రోజూ రైతుకు ఒత్తిడే. ప్రతీ రంగంలో మార్పులు వస్తున్నాయి. దీనికి వ్యవసాయ రంగం మినహాయింపు కాదు. సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్టం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. నాణ్యమైన పంటలను అత్యంత సమర్థవంతంగా పండించాలంటే వారికి సరైన సమయంలో సరైన మొత్తంలో నీరు ఉండాలి. చాలా తక్కువ నీరు పంటలు వాడిపోవడానికి దారితీస్తాయి. మొక్కలకు పోషకాలు సరిగా అందవు. దేశం మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60 శాతం భూభాగం ఉపయోగించబడుతుంది. నీతి ఆయోగ్ డేటా ప్రకారం గత సంవత్సరంలో దేశంలోని 14.1 కోట్ల హెక్టార్ల స్థూల విత్తన విస్తీర్ణంలో 52 శాతం అంటే దాదాపు 7.3 కోట్ల హెక్టార్ల నీటిపారుదల సౌకర్యాన్ని కలిగిఉంది. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40శాతం కాలువల మీద, మిగిలినది భూగర్భజలాల మీద ఆధారపడిఉంది. రుతుపవనాలలో ఏమాత్రం తేడా వచ్చినా సరైన సమయంలో వర్షం పడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. అప్పుడు ఇక్కడ కూడా భూగర్భజలాలే శరణ్యం. ఇక కాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. ఈ జలాన్ని బోరుబావి నుండి మోటార్ల ద్వారా బయటకు తీసుకురావడానికి విద్యుత్ అవసరం.అన్ని ప్రాంతాలకు అన్ని రోజులలో నాణ్యమైన విద్యుత్ అందించాలంటే ప్రభుత్వాలకు కష్టంతో కూడుకున్న పని.ప్రతీ రంగంలో మార్పులు వస్తున్నాయి. దీనికి వ్యవసాయరంగం మినహాయింపు కాదు. సాంకేతికతను జోడించి ఖర్చులనుకనిష్టం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. దీనికి సౌరవిద్యుత్ నీటిపారుదల వ్యవస్థ చాలా ఉపయోగపడుతుంది. ఇందులో సూర్యున్నుండి వచ్చే సౌరశక్తి ప్రధానం. ఒక గంటలో భూమిని తాకిన సూర్యుడి నుండి వచ్చే శక్తి ప్రపంచం మొత్తం ఒక సంవత్సరంలో వినియోగించే శక్తి కంటే ఎక్కువ. పంటల పెరుగుదల, అభివృద్ధికి నీరు అవసరం. పంటలకు నీటిని సరఫరా చేసే విధానాన్ని నీటిపారుదల అంటారు. నీటిపారుదల వ్యవస్థకు సౌరశక్తిని వినియోగించడాన్నే సౌరవిద్యుత్ నీటిపారుదల వ్యవస్థ అంటారు. ఇందులో సౌర ఫలకాలు, పంపు, కంట్రోలర్లు, సెన్సార్లు, నీటి పంపిణీ నెట్‌వర్క్‌తోసహా అనేక కీలక భాగాలను కలిగి ఉంటుంది.నీటి పారుదలకు కీలకమైన మోటార్లు సౌర విద్యుత్ ద్వారా పనిచేస్తాయి. సౌర ఫలకాలు సూర్యరశ్మిని విద్యుత్‌గా మార్చుతాయి. కంట్రోలర్‌లు, సెన్సార్‌లు నేల తమ



స్థాయిలు, వాతావరణ పరిస్థితులు వంటి అంశాలను పర్యవేక్షిస్తాయి. నీటి ప్రవాహాన్ని నియంత్రించడం ద్వారా సమర్థవంతమైన నీటి వినియోగాన్ని నిర్ధారిస్తాయి.పంటలకు అత్యధిక నీటిపారుదల నీరు అవసరమయ్యే ఎండాకాలంలో సౌర శక్తి సమృద్ధిగా ఉంటుంది. పగటిపూట సూర్యుడు బలంగా ఉన్నప్పుడు పొలాలకు ఎత్తైన ట్యాంకుల్లోకి నీటిని పంపింగ్ చేయడం ద్వారా ఈ ఉచిత శక్తిని సమర్థవంతంగా వినియోగించుకునే రైతులు భారీ లాభాలను పొందవచ్చు. దీనికి సాంప్రదాయ విద్యుత్ అవసరం లేని కారణాన విద్యుత్ కోతలతో పని ఉండదు. విద్యుత్ బిల్లులను కట్టనవసరం లేదు. పెట్రోల్ లేదా డీజిల్ వంటి ఇంధనం అవసరం ఉండదు. కావున పర్యావరణ అనుకూలమైనది. విద్యుత్ అందుబాటులేని కొండ ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాల్లో నీటిపారుదల సాధ్యం చేస్తుంది. వరి పొలాలు, హార్టికల్చర్ పొలాలు, తోటలకు అనుకూలం. సౌర నీటి పంపింగ్ వ్యవస్థలు మారుమూల ప్రాంతాలలో కూడా నీటి పారుదలని సాధ్యం చేస్తాయి. మన్నిక ఎక్కువ. సౌర ఫలకాల నాణ్యత సాధారణంగా 25 నుండి 30సంవత్సరాల జీవిత కాలం ఉంటుంది. నిర్వహణ ఖర్చులు తక్కువ. చదువైన భూభాగాల నీటి వనరులున్న ప్రాంతాలకు అనువైనది. లోతైన నీటి వనరులు ఉన్న ప్రాంతాలకు అనుకూలం. స్ప్రింక్లర్ సిస్టమ్‌లు నీటిపంపులకు శక్తినివ్వడానికి సౌరశక్తిని ఉపయోగించుకొని బిందువుల రూపంలో నీటిని పొలంలో పంపిణీ చేస్తే పెద్దవ్యవసాయ ప్రాంతాలకు అనుకూలం.బిందుసేద్యం ద్వారా నీటిని నేరుగా మొక్కలకు సరఫరా చేస్తాయి. భాష్పీభవనాన్ని తగ్గించడం ద్వారా నీటిని ఆదా చేస్తాయి. కొండ ప్రాంతాలు,పరిమిత నీటి లభ్యత ఉన్నప్రాంతాల పంటలకు ఉపయోగకరం. శుష్క, పాక్షికశుష్క ప్రాంతాలలో ముఖ్యమైన వనరు అయిన నీటిని సంరక్షించడంలో సహాయపడుతుంది. నీటి వృధాను తగ్గిస్తుంది. భూగర్భజలాలను కాపాడవచ్చు. రైతులు దూరం నుండి నీటిపారుదల వ్యవస్థను పర్యవేక్షించడానికి, నిర్వహించడానికి వీలు కల్పిస్తాయి. సమర్థవంతమైన, స్థిరమైన నీటి నిర్వహణను అనుమతిస్తుంది. సౌరఫలకాలు, పరికరాలతోసహా సౌర విద్యుత్ నీటిపారుదల వ్యవస్థ పరికరాల ఖర్చు ఎక్కువగాఉంటుంది. మేఘావృతమైన రోజులు లేదా రాత్రిసమయంలో ఈ పంపులపనితీరు తగ్గుతుంది. సౌరఫలకాలను సంస్థాపన కోసం అధిక స్థలం అవసరం కారణంగా సాగుభూమి కొంత వృధా అవుతుంది. కొంత మంది రైతులకు సోలార్ ఇరిగేషన్ ప్రయోజనాలు లేదా సాంకేతికతను ఎలా పొందాలో తెలియకపోవచ్చు. నిర్వహించడానికి అవసరమైన సాంకేతిక నైపుణ్యం అందరికీ ఉండకపోవచ్చు. సవాళ్లను అధిగమించడానికి, రైతులకు ఆర్థిక సహాయం అందించాలి. రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. అమ్మకాల తర్వాత సేవలను అందించడానికి ప్రభుత్వం, ప్రైవేట్ రంగం సహకరించాలి. సౌర విద్యుత్ నీటిపారుదల వ్యవస్థలు భారతదేశంలో స్థిరమైన వ్యవసాయానికి మించి పరిష్కారాన్ని అందిస్తాయి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# భారత్ వైపే ప్రపంచం చూపు



## లోక్‌సభ ఫలితాలపై ఉత్కంఠ

**న్యూయార్క్, జూన్ 3:** ప్రపంచవ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఈ యేడాది ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక సంగ్రామం పరిణామాలనూ యావత్ ప్రపంచం ఆసక్తిగా పరిశీలిస్తోంది. సాధారణంగా ఇక్కడి వ్యవహారాలపై అంత ప్రాధాన్యమివ్వని పాశ్చాత్య మీడియా.. తాజా ఎన్నికలకు మాత్రం భారీ స్థాయిలో కవరేజీ ఇవ్వడం గమనార్హం. ఇండో-పసిఫిక్‌లో ఢిల్లీ కీలకం కావడం, ప్రపంచ ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతుండటం, అంతర్జాతీయ వేదికపై తన వాదనలు భారత్ బలంగా వినిపించడం వంటి ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించాయి. దీంతో ఎన్నికల కసరత్తు మొదలు.. ప్రధాన పార్టీల ప్రచారాల తీరు, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ సిఎన్ఎన్ మొదలు బిబిసి, ఫ్రాన్స్24, అల్‌జజీరా, గ్లోబల్ టైమ్స్ వంటి అగ్రశ్రేణి మీడియా సంస్థలు పోటాపోటీగా విస్తృత స్థాయిలో కథనాలు ప్రచురించాయి. తుది ఫలితాల కోసం ఇప్పుడు ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

**సిఎన్ఎన్ మెగా కవరేజీ:** సార్వత్రిక సమరంలో దాదాపు 96కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారని.. ఇది అమెరికా, ఇయు జనాభా కంటే ఎక్కువని పేర్కొంటూ సిఎన్ఎన్ ఏప్రిల్‌లోనే కథనాలు మొదలుపెట్టింది. నిరుద్యోగం, సంక్షేమం, మౌలిక సదుపాయాల వంటి సమస్యలను ప్రస్తావించింది. ఆర్థిక వృద్ధిలో దూసుకుపోతున్నప్పటికీ అసమానతలూపెరిగాయని పేర్కొంది. 'చెరగని సిరా' పేరుతో పోలింగ్ రోజున వేలిపై వేసే గుర్తు, దాని తయారీ రహస్యం వంటి అనేక అంశాలతో ప్రత్యేకంగా ఓ సుదీర్ఘ కథనం రాసింది. ఎన్నికల ప్రచారాల్లో మోడీ చేసిన ప్రసంగాలు, ముస్లింలపై ఆయన చేసిన వ్యాఖ్యలు, వాటిపై విపక్షాల స్పందనలను విశ్లేషించింది. కన్యాకుమారిలోని వివేకానంద స్మారకం వద్ద ప్రధాని మోడీ ధ్యానం చేయడాన్ని ప్రత్యేక స్టోరీగా మలిచింది.

**వాషింగ్టన్ పోస్టు, న్యూయార్క్ టైమ్స్:** భారీ స్థాయిలో ఎన్నికల కసరత్తుతోపాటు నిర్వహణ ప్రక్రియలో సవాళ్లపై 'వాషింగ్టన్ పోస్టు' వరుస కథనాలను ప్రచురించింది. ఆ తర్వాత పొలిటికల్ యాడ్స్‌పైనా స్టోరీలు ఇచ్చింది. దేశంలో మహిళలు,యువత సంప్రదాయవాదులు కారని.. వారు ఈసారి ఎటువైపు మొగ్గు చూపనున్నారనే కోణంలోనూ వార్తలు రాసింది.మోడీ బలాలు, విపక్షాల నుంచి అధికార పార్టీకి ఎదురవుతోన్న సవాళ్లు, ఉచితంగా ఆహార ధాన్యాల పంపిణీపై ప్రజల్లో అభిప్రాయం, ఎగ్జిట్ పోల్స్ వంటి వరుస కథనాలను 'న్యూయార్క్ టైమ్స్' చేసింది. ఇకపోతే లోక్‌సభ ఎన్నికలు భారత్‌కే కాకుండా ప్రపంచానికీ కీలకమని 'బిబిసి' తన కథనాల్లో పలుసార్లు పేర్కొంది. ప్రపంచలోనే అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్‌తో కలిసి పనిచేయాలని ప్రపంచ దేశాలు కోరుకుంటున్నాట్లు పేర్కొంది. దశాబ్దిపాటు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ పాలనకు తాజా ఎన్నికలు రెఫరెండంగానే భావించవచ్చని ఫ్రెంచ్ మీడియా సంస్థ ఫ్రాన్స్ 24 తన కథనంలో అభివర్ణించింది. 2019 ఫలితాలతో పోలిస్తే ఈసారి బిజెపి మరింత మెరుగైన పనితీరు కనబరచనున్నట్లు ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేశాయని అల్‌జజీరా పేర్కొంది.

**వివాదాల చైనా:** సరిహద్దు వివాదాలు కొనసాగుతోన్న వేళ.. భారత్‌లో ఎన్నికలపై చైనా మీడియా ప్రధానంగా దృష్టి సారించింది. ప్రచారంలో బీజింగ్‌పై వ్యతిరేక ప్రకటనలకు దూరంగా ఉండాలంటూ హితవు పలికింది. ప్రధాని మోడీ ఇటీవల అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటించడాన్ని తప్పుపట్టింది. ఇకపోతే.. లోక్‌సభ ఎన్నికల వేళ పాకిస్థాన్ నేతల వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. బిజెపి-ఆర్ఎస్ఎస్ ఓడిపోవాలని ప్రతి పాకిస్థానీ ఆకాంక్షిస్తున్నట్లు అక్కడి మాజీ మంత్రి ఫవాద్ హుస్సేన్ వ్యాఖ్యానించారు. భారత్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రభావితం చేసేందుకు అమెరికా ప్రయత్నం చేస్తోందంటూ రష్యా ఆరోపించింది.

**పాశ్చాత్య ప్రచారాన్ని తిప్పికొట్టిన భారత్:** భారత ఎన్నికలపై పాశ్చాత్య మీడియా నెగెటివ్ కవరేజీని విదేశాంగ మంత్రి జైశంకర్ తిప్పికొట్టారు. భారత్‌పై తమ ప్రభావం చూపాలని వారు అనుకుంటున్నారని, అది కొత్తేమీ కాదని ఆయన మండిపడ్డారు. అదో మైండ్ గేమ్ అన్నారు. మరికొన్ని గంటల్లో వెలువడనున్న ఫలితాల కోసం ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి.

# 'పోల్' పదనిసలు



లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా సోమవారం ముంబయిలో మోడీ మాస్కులు ధరించి స్వీట్లు తయారు చేస్తున్న బిజెపి అభిమానులు

# ప్రధాని మోడీతో సిఎం నితీష్ భేటీ

## ఇరువురి మధ్య బీహార్ రాజకీయాలపై చర్చ



**పాట్నా, జూన్3:** ఓట్ల లెక్కింపునకు ఒకరోజు ముందు జరిగిన ఈ భేటీలో బీహార్ రాజకీయాలతో పాటు ఇతర ప్రాంతాల రాజకీయ అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. సిఎం నితీష్ కుమార్ ప్రధాని నరేంద్ర మోడీని ఢిల్లీలోని ఆయన నివాసంలో కలుసుకున్నారు. సాయంత్రం 4 గంటలకు హోంమంత్రి అమిత్ షాతో నితీష్‌కుమార్ సమావేశం కానున్నారు. ప్రధానితో సిఎం నితీశ్‌కుమార్ భేటీ వెనుక అనేక అంశాలు ఉండవచ్చని విశ్లేషకులు అంటున్నారు. బీహార్ సహా దేశవ్యాప్తంగా ఎన్డీఎ సీట్లను అంచనా వేయడం, నూతన ప్రభుత్వం ఏర్పటయ్యాక కేబినెట్‌లో జెడియు పాత్ర ఎలా ఉండనుంది? భవిష్యత్తులో రెండు ప్రభుత్వాలు కలిసి ఎలా పనిచేయాలి? అనే అంశాలపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అయిన తర్వాత సిఎం నితీష్‌కుమార్ ఢిల్లీ నుంచి పాట్నాకు తిరిగి వెళ్లనున్నారు. సిఎం నితీష్ కుమార్ ఢిల్లీ పర్యటనలో ఆయన వెంట జెడియూ రాజ్యసభ ఎంపి సంజయ్ ఝా కూడా ఉన్నారు. రేపు లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరగనుంది. అనంతరం ఫలితాలు వెలువడనున్నాయి.

# ఫలితాలను సవాల్ చేస్తున్న ఎగ్జిట్‌పోల్స్

## ఎఐసిసి నేత సోనియాగాంధీ



**న్యూఢిల్లీ, జూన్ 3:** ఎగ్జిట్ పోల్స్‌పై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ స్పందించారు. రేపు రానున్న ఎన్నికల ఫలితాలను ఇపుడు ఎగ్జిట్‌పోల్స్ సవాల్ చేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఫలితాలకోసం వేచి చూడాల్సిందేనని సోనియా అన్నారు. జస్ట్ వెయిట్ అండ్ సీ, ఎగ్జిట్‌పోల్స్ చెపుతున్నదానికి పూర్తి విరుద్ధంగా ఫలితాలు వస్తాయనే ఆశతో ఉన్నామని సోనియా అన్నారు. ఇండియా టివి సిఎన్ఎక్స్ ఎగ్జిట్‌పోల్ ప్రకారం నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయే కూటమి మొత్తం 543 స్థానాల్లో 371నుంచి 401 స్థానాలను గెలుచుకుంటుందని అంచనా వేసింది. వీటిలో బిజెపికి 319నుంచి 338 స్థానాలు వస్తాయని జోస్యం చెప్పింది. అదే జరిగితే పార్లమెంటులో ఎన్డీయే దాదాపు మూడొంతులకుపైబడి మెజార్టీతో అవతరిస్తుంది.

# గడువు పొడిగించేదిలేదు..వివరణ ఇవ్వాల్సిందే

## జైరామ్‌రమేష్‌కు కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ



**న్యూఢిల్లీ,జూన్ 3:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షాపై తాను చేసిన వ్యాఖ్యలకు సాక్ష్యాలుచూపించేందుకు తనకు వారం రోజులు వ్యవధి కావాలన్న జైరామ్ రమేష్ విజ్ఞప్తిని ఎన్నికల సంఘం తిరస్కరించింది. సోమవారం రాత్రి ఏడుగంటల వరకూ ఆయనకు గడువు ఇచ్చామని, జైరామ్ రమేష్ స్పందన తెలియజేయాలని, ఆధారాలతో దాఖలుచేయాల్సి ఉంటుందని సిఇసి స్పష్టం చేసింది. హోంమంత్రి అమిత్‌షా జిల్లా అధికారులను భయపెట్టేవిధంగా ఫోన్లుచేసారన్న జైరామ్‌రమేష్ వాదనలకు సాక్ష్యాలు అవసరమని ఎన్నికల సంఘం సూచించింది. ఈ అంశానికి సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి ఫిర్యాదులు రాలేదన్నారు. ఏ ఒక్క జిల్లామేజిస్ట్రేట్‌నుంచి కానీ, మరే ఇతర అధికారులనుంచి కూడా కేంద్ర సంఘానికి ఇప్పటివరకూ ఫిర్యాదులు లేవని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. జైరామ్‌రమేష్ తన ఆరోపణల్లో 150 పార్లమెంటరీ నియోజకవర్గాల్లోని జిల్లా మేజిస్ట్రేట్లపై ఒత్తిడి తెస్తున్నారని, రిటర్నింగ్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు వారే అయినందున వారిపై ఒత్తిడి తగదని ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా ఎన్నికల ప్రక్రియసజావుగా ముగియాలని ఆయన చేసిన ఆరోపణలపై ఇప్పటివరకూ సాక్ష్యాలు అందచేయాలేదని గడువు ముగిసేలోపు వాదనలు వినిపించనట్లయితే చట్టపరంగా చర్యలకు ఉపక్రమిస్తామని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. ఈనెల రెండవ తేదీవరకూ తమకు ఏ ఒక్క జిల్లామేజిస్ట్రేట్, జిల్లా ఎన్నికల అధికారినుంచి ఈతరహా ఫిర్యాదులు రాలేదని అందువల్ల ఈ ఆరోపణలకు వివరణ ఇచ్చేందుకు ఇకపై గడువు పొడిగించలేమని ఎన్నికలసంఘం స్పష్టం చేసింది.గడువులోపు సమర్పించని పక్షంలో మీ వద్ద ఆధారాలు లేకుండా విమర్శలు చేసి నట్లుగా భావించి ఎన్నికల సంఘం తగువిధంగా చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసింది.

# 15 రోజుల్లోనే థాకరే కేంద్ర ప్రభుత్వంలో చేరడం ఖాయం

## అమ్రావతి ఎమ్మెల్యే రవిరాణా



**అమ్రావతి, జూన్ 3:** శివసేన ఉద్ధవ్‌థాకరే అధిపతి మాజీ సీఎం ఉద్ధవ్‌థాకరే రానున్న 15 రోజుల్లోనే మోడీ ప్రభుత్వంలో చేరతారని అమ్రావతి ఎమ్మెల్యే రవివరాణా జోస్యం చెప్పారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెల్లడి అయిన 15 రోజుల్లోనే థాకరే మోడీ ప్రభుత్వంలో చేరిపోతారన్నారు. 15రోజుల తర్వాత మనం థాకరేను మోడీ ప్రభుత్వంలో చూస్తామని రవిరాణా అంచనా వేసారు. అమ్రావతి ఎంపిగా ఆయన భార్య నవ్‌నీత్‌రాణా పోటీచేసిన సంగతి తెలిసిందే. 2019లో ఇండిపెండెంట్‌గా పోటీచేసిన నవనీత్ ఈసారి బిజెపి టికెట్‌పై పోటీచేసారు. తన భార్య నవ్‌నీత్‌రాణా రెండులక్షల ఓట్ల ఆధిక్యంతో గెలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేసారు. నవనీత్ కాంగ్రెస్ ఎమ్మెల్యే బలవంత్ వాంఖడే, జనశక్తిపార్టీనుంచి దినేశ్ బబ్‌లపై బిజెపి అభ్యర్థిగా పోటీచేసారు. 2022 ఏప్రిల్‌లోనే ఎంవిఎ ప్రభుత్వాన్ని సవాల్‌చేస్తూ హనుమాన్‌చాలీసా పఠనం చేసారు. జూన్ నాల్గవ తేదీ తర్వాత విపక్ష నేతలు అంటే మహావికాస్ ఆగాడి, శివసేన యుబిటి, కాంగ్రెస్, శరద్‌పవార్ ఎన్సీపీ ఎస్‌పీ నాయకులు బిపి మందులు దగ్గర పెట్టుకోవాలని, ఎందుకంటే నాల్గవ తేదీ తర్వాత వీరంతా అస్వస్థతకు గురయ్యే ప్రమాదం ఉందని ఛలోక్తులు విసిరారు. అంతేకాకుండా ముందస్తు చర్యలుగా వైద్యులను తమవద్ద సిద్ధంగా ఉంచుకోవాలని ఎగతాళి చేసారు.

# భారీ వర్షాలకు శ్రీలంక అతలాకుతలం.. 15 మంది మృతి

**కొలంబో, జూన్ 3:** రుతుపవనాల ప్రభావంతో ద్వీపదేశం శ్రీలంకను భారీ వర్షాలు అతలాకులం చేస్తున్నాయి. గత కొన్ని రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. భారీ వర్షాలకు వరదలు సంభవించాయి. ఈ వర్షాలకు సుమారు 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. శ్రీలంకలో సుమారు 300 మిల్లీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. బలమైన గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలకు కురిశాయి. దీంతో చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ వర్షాల కారణంగా సుమారు 15 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు.



రాజధాని కొలంబోసహా మొత్తం ఏడు జిల్లాల్లో ఈ మరణాలు నమోదైనట్లు చెప్పారు. ఈ వర్షాలకు 4వేలకుపైగా ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు విపత్తు నిర్వహణ అధికారులు తెలిపారు. 28 ఇళ్లు పూర్తిగా ధ్వంసమైనట్లు చెప్పారు. వరదలకు 5 వేల కుటుంబాలకు చెందిన 19 వేల మంది నిరాశ్రయులైనట్లు పేర్కొన్నారు. రంగంలోకి దిగిన శ్రీలంక సైన్యం వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నట్లు అధికులు వెల్లడించారు. మరోవైపు ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ అత్యవసర ప్రతిస్పందన కోసం వైమానిక దళం మూడు హెలికాప్టర్లను సిద్ధంగా ఉంచిందని వివరించారు. మరోవైపు భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందుజాగ్రత్త చర్యగా ద్వీపం అంతటా పాఠశాలలను మూసివేస్తున్నట్లు ప్రకటించింది.అదేవిధంగా పలు ప్రాంతాలకు విద్యుత్‌సరఫరాను కూడా నిలిపివేసింది.

# ఇజ్రాయెల్ పౌరులపై మాల్దీవులు నిషేధం: గాజాపై దాడుల ఎఫెక్ట్

**మాలె, జూన్ 3:** గాజాపై చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ.. నిరసనగా ఇజ్రాయెల్‌పై ద్వీపదేశం మాల్దీవులు కీలక నిర్ణయం తీసుకుంది. ఇజ్రాయెల్ పౌరులు తమ దేశానికి రావడాన్ని నిషేధించింది. ఆదివారం నిర్వహించిన 'పాలస్తీనాకు సంఘీభావం' ర్యాలీలో మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ మొయిజ్జు ప్రకటించారు. ఇజ్రాయెల్ పాస్‌పోర్టు కలిగిన పౌరులు మాల్దీవులుకు రావడాన్ని నిషేధిస్తున్నామని అధ్యక్షుడి అధికార ప్రతినిధి తెలిపారు. అయితే దీనికి సంబంధించిన చట్టపరమైన పూర్తి వివరాలు ఇంకా వెల్లడించలేదు. పాలస్తీనాకు మాల్దీవుల సంఘీభావం పేరుతో నిధుల సేకరణ కార్యక్రమాన్ని మొయిజ్జు ప్రకటించారు. ఇక.. గతంలో 1990లో ఇజ్రాయెల్ పౌరులపై విధించిన నిషేధాజ్ఞలు 2010లో ఎత్తివేసిన విషయం తెలిసిందే. గాజాపై ఇజ్రాయెల్ దాడులు చేయడంలో మాల్దీవులు ప్రతిపక్షాలు, ప్రజలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తూ ఆ దేశ పౌరులపై నిషేధం విధించాలని ఒత్తిడి తెచ్చారు. దీంతో అధ్యక్షుడు మొయిజ్జు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. నిషేధంపై ఇజ్రాయెల్ అధికార ప్రతినిధి స్పందించారు. ఇజ్రాయెల్ పౌరులను మాల్దీవులకు వెళ్లవద్దని సూచించారు. అక్కడ ఎమైనా జరిగితే సాయం చేయటం కష్టమవుతుంది. అందుకే ఇజ్రాయెల్‌లోనే ఉండాలని తెలిపారు.




# నన్ను జైలుకు పంపితే.. ట్రంప్ పరోక్ష హెచ్చరిక!



**వాషింగ్టన్, జూన్ 3:** శృంగార తార స్టార్మీ డానియల్స్‌కు డబ్బు చెల్లింపు, దానికోసం రికార్డులను తారుమారు చేశారనే వ్యవహారంలో న్యూయార్క్ కోర్టు ట్రంప్‌ను దోషిగా తేల్చిన విషయం తెలిసిందే. అయితే జైలు శిక్ష ఖరారు చేస్తే తన మద్దతు దారులు జీర్ణించుకోలేకపోవచ్చని పరోక్షంగా హెచ్చరించారు. అలాగే తన అభిమానించేవారికి కూడా కొన్ని హద్దులు ఉంటాయని వ్యాఖ్యానించారు. తనని జైలుకు పంపితే రాజకీయ ప్రకంపనలు, హింసాత్మక ఘటనలు తప్పకపోవచ్చని పరోక్షంగా సంకేతమిచ్చారు. తనకు మాత్రం వ్యక్తిగతంగా ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసిన మరోసారి ఆ పదవిని దక్కించుకోవాలని యత్నిస్తున్న రిపబ్లికన్ పార్టీ నేత ట్రంప్‌నకే కోర్టులో గట్టి దెబ్బ తగిలిన విషయం తెలిసిందే. శృంగార తార స్టార్మీ డానియల్స్‌కు డబ్బు చెల్లింపు, దానికోసం రికార్డులను తారుమారు చేశారని వ్యవహారంలో న్యూయార్క్ కోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. మొత్తం 34 అభియోగాల్లో ట్రంప్ దోషిగా తేల్చింది. జులై11 న శిక్ష ఖరారు చేయనుంది. దానిపై తొలిసారి స్పందించిన ఆయన పై వ్యాఖ్యలు చేశారు. తనపై నేరారోపణలు, న్యాయపరమైన చిక్కుల వల్ల సతీమణి మెలానియా ట్రంప్ తీవ్ర ఆవేదనకు గురవుతున్నట్లు తెలిపారు. మొత్తం కుటుంబంపైనా ఈ వ్యవహారం ప్రభావం చూపుతోందని వెల్లడించారు. ట్రంప్ దోషిగా తేలడంతో స్టార్మీ డానియల్స్ ఇంత త్వరగా తీర్పు వెలువడడం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

# మెక్సికో అధ్యక్ష పీఠంపై తొలి మహిళ క్లాడియా షీన్‌బామ్



**మెక్సికోసిటీ, జూన్ 3:** ఉత్తర అమెరికా దేశం మెక్సికోకు తొలిసారి మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికల్లో క్లాడియా షీన్‌బామ్ మెజార్టీ ఓట్లతో గెలుపొందారు. ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయల్ లోపెజ్ ఒబ్రెడార్ షీన్‌బామ్ ఎన్నికయ్యేందుకు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో ఆమె మెజార్టీ ఓట్లతో గెలుపొంది తొలి అధ్యక్షురాలిగా పదవిని చేపట్టనున్నారు. షీన్‌బామ్ గతంలో మెక్సికో సిటీకి మేయర్‌గా కూడా పనిచేసారు. వాతావరణ శాస్త్రవేత్తగా షీన్‌బామ్‌కు మంచి పేరుంది. మెక్సికో ఎన్నికల సంఘం చేపట్టిన ఓట్లలోక్కింపులో ఆమెకు 58.3 శాతంనుంచి 60.7శాతం ఓట్లు లభించాయని తేలింది. మెక్సికో ప్రజాస్వామ్య రికార్డుల్లో ఒక మహిళా నేతకు ఈ స్థాయిలో ఓట్లు లభించడం ఇదే ప్రథమం. ప్రతిపక్ష సెనేటర్ టెక్నాలజీ పారిశ్రామికవేత్త అయిన గ్జోచిటిల్ గాల్వెజ్ విపక్ష కూటమి ప్రతినిధిగా పోటీలో ఉన్నప్పటికీ మెజార్టీఓట్లు సాధించలేకపోయారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్ మాఫియాను కట్టడిచేసేందుకుయత్నిస్తామని కొత్త అధ్యక్షురాలు చెపుతున్నారు. మెక్సికోలో డ్రగ్స్ మాఫియాలు యుద్ధాలు తరహాలో దాడులు చేసుకుంటారు. అంతేకాకుండా ప్రస్తుతం మెక్సికోలో ఎండ వేడిమి, కరువు, వాతావరణ కాలుష్యం, రాజకీయ హింస పెచ్చుమీరిపోయాయి. తాను ఇక మెక్సికోకు మొదటి మహిళా అధ్యక్షురాలిని కాబోతున్నానని, ఆమె బసచేసిన డౌన్ టౌన్ హోటల్‌నుంచి షీన్‌బామ్ సందేశం ఇచ్చారు. ప్రస్తుత అధ్యక్షుడు లోపెజ్ ఒబ్రెడార్ మద్దతు తోనే 61 ఏళ్ల షీన్‌బామ్ ఎన్నికల ప్రచారాన్ని విజయవంతంగా పూర్తిచేయగలిగారు. అంతేకాకుండా ప్రత్యర్థి గాల్వెజ్‌కు సమర్థవంతమైన సవాళ్లను విసిరారు. మెక్సికో చరిత్రలోనే ఇద్దరు మహిళలు అధ్యక్షపదవికి ప్రధాన పోటీదారులుగా రావడం ఇదే మొదటిసారి.

# పాక్ తొలి మహిళా బ్రిగేడియర్‌గా హెలెన్ మేరీ



**ఇస్లామాబాద్, జూన్3:** ముస్లిం మెజారిటీ దేశమైన పాకిస్థాన్‌లో తొలిసారి ఓ మహిళకు అరుదైన అవకాశం లభించింది. ఆ దేశ ఆర్మీ మెడికల్ కోర్‌లో పని చేస్తున్న డాక్టర్ హెలెన్ మేరీ రాబర్ట్స్ బ్రిగేడియర్‌గా పదోన్నతి పొందారు. పాకిస్తాన్ సైన్యంలో బ్రిగేడియర్ హోదా పొందిన తొలి మహిళ, క్రైస్తవ మైనారిటీ వ్యక్తిగా రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అభినందనలు తెలిపారు. సీనియర్ పాథాలజిస్ట్ అయిన డాక్టర్ హెలెన్ సైన్యంలో 26సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. పాకిస్థాన్ గణాంకాల బ్యూరో 2021లో విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఆ దేశ జనాభాలో ముస్లిం‌లు 96.47 శాతం, హిందువులు 2.14 శాతం, క్రైస్తవులు 1.27శాతం, అహ్మదీ ముస్లింలు 0.09శాతం, ఇతరులు 0.03 శాతం ఉన్నారు.

# సీనియర్ ఐఎఎస్ దంపతుల కుమార్తె ఆత్మహత్య



**ముంబయి, జూన్ 3:** మహారాష్ట్ర ప్రభుత్వంలోని సీనియర్ అధికారి 27 ఏళ్ల కుమార్తె ముంబయిలోని హైరైజ్ భవనంనుంచి దూకి ఆత్మహత్యచేసుకుంది. సోమవారం తెల్లవారుతుండగా ఈదుర్ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. మహారాష్ట్ర ఐఎఎస్ అధికారి రాధిక, వికాస్ రస్తోగిల కుమార్తె లిపి రస్తోగి భవనంనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. వెనువెంటనే ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతుండగా మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. న్యాయవిద్యను అభ్యసిస్తున్న లిపి రస్తోగి భవనంలోని పదో అంతస్తునుంచి కిందికి దూకిందని తేలింది. ఆమె గదిలో ఒక లేఖను కూడా గుర్తించామని పోలీసులు తెలిపారు. హర్యానాలోని సోనేపట్‌లో లిపి లా విద్యనభ్యసిస్తోంది. పరీక్షలు వస్తున్నాయని ఆమె తీవ్ర ఒత్తిడికి లోనయినట్లు తెలుస్తోంది.మహారాష్ట్ర విద్యాశాఖలో వికాస్ రస్తోగి ప్రిన్సిపల్ కార్య దర్శిగా పనిచేస్తున్నారు. రాధికా రస్తోగి రాష్ట్రహోంశాఖ ప్రిన్సిపల్ కార్య దర్శిగా ఉన్నారు.ఇదేతరహాల్లో గతంలో అంటే 2017లో మహారాష్ట్ర కేడర్ ఐఎఎస్ అధికారులు మిలింద్, మనిషా మైస్కార్‌లు తమ 18ఏళ్లకు మారుడిని పోగొట్టుకున్నారు. అతడుకూడా లిపి రస్తోగిలాగే 10 అంతస్తుల పైనుంచి దూకి చనిపోయాడు.

# భార్య గెలుపుకోసం సినీ నటుడు పొర్లుదండాలు..



**చెన్నై, జూన్ 3:** దక్షిణాది సినీ ప్రేక్షకులకు సుపరిచితమైన రాధికా శరత్‌కమార్ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. తమిళనాడులోని విరుద్‌నగర్ స్థానంనుంచి బిజెపి అభ్యర్థిగా పోటీచేసారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఆమె విజయం సాధించి పార్లమెంట్‌లో అడుగుపెట్టాలని కాంక్షిస్తూ రాధిక భర్త సీనియర్ నటుడు శరత్‌కుమార్ ప్రత్యేక పూజలుచేసారు. ఆదివారం రాత్రి విరుద్‌నగర్‌లోని శ్రీపరాశక్తి మారియమ్మన్ ఆలయాన్ని రాధిక దంపతులు దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసిన తర్వాత శరత్‌కుమార్ ఆలయప్రాంగణంలో పొర్లుదండాలు పెట్టారు. ఇందుకు సంబంధించిన విడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. రాధిక తరపున ఎన్నికల ప్రచారంలోనూ ఈ నటుడు చురుగ్గా పాల్గొన్నారు. 2006లో రాధిక రాజకీయ ప్రస్థానంప్రారంభించారు. తనభర్త శరత్‌కుమార్‌తో కలిసి అన్నాడిఎంకెలో చేరారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అగ్రనాయకత్వం వారిని తొలగించింది. 2007లో ఆలిండియా సమతువ మక్కల్ కట్చి పార్టీని స్థాపించారు. ఉపాధ్యక్ష హోదాలో రాధిక సేవలందించారు. కొద్దిరోజుల క్రితమే తమ పార్టీని బిజెపిలో విలీనంచేసారు. ఈ క్రమంలోనే ఆమెకు పార్టీ టికెట్ దక్కింది. విరుద్‌నగర్ స్థానంనుంచి నటికి పోటీగా దివంగత నటుడు కెప్టెన్ విజయకాంత్ కుమారుడు విజయప్రభాకరన్ బరిలో ఉన్నారు. అన్నా డిఎంకెతో పొత్తులో భాగంగా డిఎండికె తరపున ఆయన నిలిచారు. కాంగ్రెస్‌నుంచి సిట్టింగ్ ఎంపి మాణిక్కంఠాగూర్ మరోసారి పోటీచేసారు. దీనితో ఇకనకడ త్రిముఖపోరు నెలకొంది. ఈ ఆసక్తికర పోరులో రాధికను గెలుపు వరిస్తుందో లేదో చూడాల్సిందే.

# కౌంటింగ్ వేళ బిజెపి నేతల కీలక భేటీ

## రాజకీయ పరిస్థితులపై వ్యూహాలు



**న్యూఢిల్లీ, జూన్3:** సార్వత్రిక ఎన్నికలు విజయవంతంగా ముగిశాయి. మరికొన్ని గంటల్లో ఫలితాలు వెలువడనున్నాయి. మూడోసారి కూడా కేంద్రంలో బిజెపినే ప్రభుత్వం ఏర్పాటు చేయనుందని ఎగ్జిట్‌పోల్స్ అంచనావేశాయి. ఈ నేపథ్యంలో పార్టీ సీనియర్ నేతలు సోమవారం కీలక సమావేశం నిర్వహించినట్లు సమాచారం. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్ షా, బిజెపి జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొన్నారు. ఫలితాలు వెలువడనున్న తరుణంలో తాజా రాజకీయ పరిస్థితులపై సమీక్ష జరిపేందుకు ఈ సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు వ్యూహాలపై చర్చలు కొనసాగుతున్నాయని సమాచారం. ప్రధాని మోడీ నాయకత్వంలో కాషాయదళం గెలుపు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ భేటీపై బిజెపి అధికారికంగా ప్రకటన చేయాల్సి ఉంది. మరోవైపు ఎన్నికల ఫలితాల విడుదలపై యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో బిజెపి, విపక్ష ఇండియా కూటమి నేతలు ఎన్నికల సంఘంతో ఇటీవల సమావేశమయ్యారు. ఎన్నికల ప్రక్రియ సమగ్రతను దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని బిజెపి ఫిర్యాదు చేసింది. ఓట్ల లెక్కింపు వేళ అన్ని మార్గదర్శకాలు అమలయ్యేలా చూడాలని ఇండియా కూటమి ఇసిని కోరింది.

# ఇంట్లో కూర్చుని తయారు చేశారా?

## ఎగ్జిట్‌పోల్స్‌పై పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ సెటైర్లు



**కోల్‌కతా, జూన్3:** ఎగ్జిట్ పోల్స్ ఫలితాలపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన కామెంట్స్ చేశారు. ఈ ఎగ్జిట్‌పోల్స్‌ను రెండునెలల క్రితమే ఇంట్లో తయారు చేశారు. అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. కాగా, ఎగ్జిట్‌పోల్స్ ఫలితాలపై మమతా బెనర్జీ స్పందించారు. ఈ సందర్భంగా మమతా మాట్లాడుతూ ఎన్నికల ఎగ్జిట్‌పోల్స్ వాస్తవ పరిస్థితికి అనుగుణంగా లేవు. వీటిని రెండు నెలల క్రితమే ఇంట్లో కూర్చుని తయారు చేసి నట్లు అనిపిస్తోంది. బెంగాల్‌లో 2016, 2019, 2021లో ఎగ్జిట్ పోల్స్ ఎలా చేశారో అందరూ చూశారు. వారి అంచనాలేవీ నిజం కాలేదు. ఎన్నికల ప్రచార ర్యాలీల్లో ప్రజాస్పందన ఈ ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను ధృవీకరించడంలేదు అంటూ కామెంట్స్ చేశారు. అలాగే, ఇండియా కూటమికి సంబంధించి కూడా మమత కీలక వ్యాఖ్యలు చేశారు. అఖిలేష్‌యాదవ్, తేజస్వి యాదవ్, స్టాలిన్‌తోపాటు అన్నిచోట్ల ప్రాంతీయ పార్టీలు మెరుగైన పనితీరు కనబరుస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో, ఆమె వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# మంత్రి పదవులు ఎవరికి వస్తాయో..

- వైఎస్సార్సీ, టిడిపిలో మంత్రి పదవుల కోసం ఆశలు - పలు నియోజకవర్గాల్లో పోటాపోటీగా ఎన్నికలు - అనంతపురం జిల్లా నుంచి ఒకరికి.. సత్యసాయి జిల్లా నుంచి ఒకరికి మంత్రి వర్గంలో స్థానం - అధికారంలోకి వచ్చేది టిడిపి కూటమా, వైఎస్సార్సీనా? - అందరి కళ్లూ ఓట్ల లెక్కింపుపైనే!

**అనంతపురం, జూన్ 3 ప్రభాతవార్త బ్యూరో :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 శాసనసభ స్థానాలకు అనంతపురం, హిందూపురం లోక్ సభ స్థానాలకు ఓట్ల లెక్కింపు మంగళవారం జరగనుంది. అనంతపురం లోక్ సభ స్థానానికి వైసీపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారాయణ, టిడిపి అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణల మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటీ జరిగింది. హిందూపురం లోక్ సభ స్థానానికి టిడిపి అభ్యర్థి బికె.పార్థసారధి, వైసీపీ అభ్యర్థి శాంతమ్మ మధ్య గట్టి పోటీ నెలకొంది. అనంతపురం లోక్ సభలో వైసీపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర్‌నారయాణకు, హిందూపురం లోక్ సభలో టిడిపి అభ్యర్థి బికె.పార్థసారధికి ఎక్కువ ఛాన్స్‌లు ఉన్నాయని, ప్రచారం జరుగుతోంది. ఓట్ల లెక్కింపులో వారి భవితవ్యం తేలనుంది. శాసన సభ నియోజకవర్గాల విషయానికి వస్తే మెజార్టీ నియోజకవర్గాల్లో పోటాపోటీగా పోలింగ్ జరిగింది. పోలింగ్ పర్సెంటేజ్‌కూడా ఎక్కువగా జరిగింది. ఆయా నియోజకవర్గాల్లో ఎవరు గెలుస్తారన్నది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉంది. తాడిపత్రి స్థానంలో వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి, టిడిపి అభ్యర్థి జెసి అస్మిత్‌రెడ్డిలు నువ్వా నేనా అన్న రీతిలో పోటీ పడ్డారు. గత ఎన్నికల్లో కూడా వీరిద్దరే పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో మళ్లీ గెలిచి తన పట్టు సాధించుకోవాలని రాష్ట్రంలోనే రికార్డు సృష్టించాలని కేతిరెడ్డి పెద్దారెడ్డి గంపెడు ఆశలతో ఉన్నారు. తాడిపత్రి స్థానం మొదటి నుంచి జెసి సోదరులకు మంచి గుర్తింపు ఇచ్చిందని ఈ ఎన్నికల్లో గెలిచి జెసి కుటుంబానికి పూర్వ వైభవం తీసుకురావాలని జెసి అస్మిత్‌రెడ్డి ఆశతో ఉన్నారు. ఈ పరిస్థితుల్లో తాడిపత్రి స్థానం ఓట్ల లెక్కింపుకు ఉత్కంఠత నెలకొంది. శింగనమల స్థానంలో వైసీపీ అభ్యర్థి వీరాంజినేయులు, టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీల మధ్య గట్టి పోటీ జరిగింది. గత ఎన్నికల్లో బండారు శ్రావణి పోటీ చేసి ఓడిపోయిన విషయం తెలిసిందే. గుంతకల్లు స్థానంలో వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ మ ధ్య గట్టిపోటీ జరిగింది. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లు మంత్రిగా ఉండి చివరి నిమిషంలో టిడిపిలో చేరి గుంతకల్లు అభ్యర్థిగా గుమ్మనూరు జయరాం బరిలో దిగి తన అదృష్ట్యాన్ని పరీక్షించుకుంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి రెండోసారి గెలిచి తన సత్తా చాటాలనుకుంటున్నారు. ఉరవకొండ శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి పయ్యావుల కేశవ్ మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటీ జరిగింది. ఎన్నికల్లో గెలిచి మంత్రి పదవి కొట్టాలని ఇటు పయ్యావుల కేశవ్, అటు విశ్వేశ్వర్‌రెడ్డి ఆశలు పెట్టుకున్నారు. కళ్యాణదుర్గం స్థానంలో వైసీపీ అభ్యర్థి తలారి రంగయ్య, టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు మధ్య గట్టి పోటీ జరిగింది. తలారి రంగయ్య ఎంపిగా పనిచేసి ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగారు. ప్రముఖ పారిశ్రామిక వేత్తగా గుర్తింపు ఉన్న అమిలినేనిసురేంద్రబాబు టిడిపి అభ్యర్థిగా బరిలో దిగారు. ఇక్కడ ఎన్నికల ఫలితాల్లో తమ అదృష్ట్యాన్ని పరీక్షించుకోనున్నారు. రాయదుర్గం శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి, టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు మధ్య గట్టి పోటీ నెలకొంది. ఈ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వస్తే మంత్రి పదవి చేజిక్కించుకోవాలని కాలవ శ్రీనివాసులు ఉన్నారు. వీరిద్దరిలో ఎవరు గెలుస్తారన్నది వేచిచూడాల్సిందే. రాప్తాడు శాసనసభ స్థానంలో వైసీపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, టిడిపి అభ్యర్థి మాజీ మంత్రి పరిటాల సునీత మధ్య నువ్వా నేనా అన్న రీతిలో పోటీ జరిగింది. ఇద్దరిలో ఎవరు గెలుస్తారన్నది వారి అనుచరులు, మద్దతు దారుల్లో టెన్షన్ నెలకొంది. ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ తరపున ఈ నియోజకవర్గం అభ్యర్థికి మంత్రి వర్గంలో చోటు ఉండే అవకాశం ఉంది. రాష్ట్రంలోనే రాప్తాడు శాసనసభ స్తానానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఎన్నికల్లో అక్కడెవరు గెలుస్తారన్నది రాష్ట్రంలోనే ఆసక్తిగా చర్చ సాగుతోంది. పార్టీ అధికారంలోకి వచ్చి ఆ పార్టీ అభ్యర్థి ఓడిపోతే చెప్పలేం. అనంతపురం అర్బన్ స్థానంలో వైసీపీ సీనియర్‌నేత, సిట్టింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, టిడిపి అభ్యర్థి, పారిశ్రామిక వేత్త దగ్గుపాటి ప్రసాద్ మధ్య గట్టిపోటీ నెలకొంది. జిల్లా కేంద్రమైన అనంతపురంలో ఉద్యోగులు, వ్యాపారస్తులు, వివిధ సామాజిక వర్గాల ఓటర్లు ఉండటంతో గెలుపోటములపై ఆసక్తి నెలకొంది. అనంతపురం అర్బన్‌స్థానం నుంచివైసీపీ అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి గెలిచి వైసీపీ ప్రభుత్వంలో మంత్రి వర్గంలో చోటు దక్కించుకోవాలని ఆయన మద్దతు దారులు ఆశిస్తున్నారు. ఇక్కడ ఏం జరుగుతుందో చూడాలి.

# విత్తనాల సరఫరాకు కట్టుదిట్టమైన చర్యలు

## మండలాల వారీగా విత్తనాల సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ

## నాణ్యమైన విత్తనాలు రైతులకు సకాలంలో అందించండి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి

సచివాలయం. జూన్ 3. ప్రభాతవార్త రాష్ట్రంలో రైతులకు ఖరీఫ్ పంటలకు సంబంధించి వివిధ రకాల విత్తనాలపంపిణికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్‌రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం వెలగ పూడి సచివాలయంలో ఖరీఫ్ 2024 సబ్సిడీ, సబ్సిడీయేతర విత్తనాలసరఫరాపై వ్యవసాయశాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ పంటల సాగుకు రైతులు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన వరి, వేరుశనగ, ప్రత్తి తదితర రకాల విత్తనాలను సకాలంలో అందించే విధంగా తగిన చర్యలు తీపసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన రైతు భరోసా కేంద్రాల్లో సకాలంలో అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాల సరఫరా పరిస్దితులను వ్యవసాయశాఖ అధికారులు మండలాల వారీగా నిరంతరం పర్యవేక్షించాలని వ్యవసాయశాఖ అధికారలను సిఎస్ ఆదేశించారు. ఎక్కడైనా నకిలీ లేదా మొలకెత్తని విత్తనాలను రైతులకు పంపిణీ చేస్తున్నట్లు లేదా చేసినట్లు ఫిర్యాదులు వస్తే సకాలంలో స్పందించి అందుకు బాధ్యులైన సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. విత్తనాల పంపిణిపై వ్యవసాయ శాఖ సిబ్బంది అంతా క్షేత్ర సాయిలో పూర్తి అప్రమత్తంగా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది మాట్లాడుతూ ఖరీఫ్ 2024 సీజన్ ప్రారంభం కానున్నందున రైతులకు అవసరమైన వివిధ సబ్సిడీ విత్తనాలను పూర్తి స్ధాయిలో అందుబాటులో ఉంచేందుకు తగిన చర్యలు తీసుకున్నట్లు వివరించారు. వరి విత్తనాలకు సంబంధించి 2 లక్షల 24 వేల 154 క్వింటాళ్ళ అవసరం ఉండగా దానికి మించి అనగా 2 లక్షల 35 వేల క్వింటాళ్ళు అందుబాటులో ఉండగా ఇప్పటికే 67 వేల 617 క్వింటాళ్ళ విత్తనాలను రైతు భరోసా కేంద్రాలు తదితర చోట్ల సిద్ధం చేసి జూన్ 1 నుండి పంపిణికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. అలాగే వేరు శెనగకు సంబంధించి 2 లక్షల 99 వేల 145 క్వింటాళ్ళు అవసరం ఉండగా అవసరానికి మించి 3 లక్షల 5 వేల క్వింటాళ్ళు అందు బాటులో ఉండగా 2 లక్షల క్వింటాళ్ళను పంపిణికి సిద్ధం చేయగా ఇప్పటికే లక్షా 4 వేల 200 క్వింటాళ్ళు వెరుశెనగ విత్తనాలను రైతులకు 40 శాతం సబ్సిడీ పై పంపిణి కూడా పూర్తి చేసినట్లు వివరించారు. అదే విధంగా ప్రత్తి పంట సాగుకు సంబంధించి రాష్ట్రంలో 5 లక్షల 77 వేల హెక్టార్ల సాధారణ విస్తీర్ణం ఉండగా 5 లక్షల 21 వేల హెక్టార్లలో ప్రత్తి సాగు చేస్తారని అంచనా వేయగా అందుకు గాను 26 లక్షల 6 వేల 260 ప్యాకెట్ల ప్రత్తి విత్తనాలు అవసరం ఉందన్నారు. ఇప్పటికే ప్రముఖ కంపెనీలకు చెందిన 13 లక్షల 69 వేల 428 ప్యాకెట్లు , ఇతర రకాలకు చెందిన 4 లక్షల 58 వేల 300 ప్యాకెట్లు కలిపి మొత్తం 18 లక్షల 27 వేల 728 ప్యాకెట్లు ప్రత్తి విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. సబ్సిడీ యేతర విత్తనాలను కూడా రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విక్రయించేందుకు అందుబాటులో ఉంచుతున్నట్లు ద్వివేది తెలిపారు. 40 ప్రముఖ విత్తన కంపెనీలతో ఎంఓయు కుదుర్చుకుని సకాలంలో అవసరమైన విత్తనాలు సరఫరా చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఏక్కడైనా నకిలీ లేదా మొలకెత్తిన విత్తనాలను రైతులకు అమ్మినట్లు తెలిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు వ్యవసాయశాఖ గ్రామ స్ధాయి వరకూ పటిష్ట నిఘా పెట్టినట్టి నిరంతరం మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. గత ఏడాది ఇలాంటి ఫిర్యాదులకు సంబంధించి 6 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర విత్తనాభివృద్ది సంస్ద ఎండి శివ ప్రసాద్, జెడి విడివి కృపాదాస్, మేనేజర్ జలంధర్, తదితరలు పాల్గొన్నారు.

# రాష్ట్రమంతా 50 రోజులుగా పోలీసు దాడులు

## రూ.200.27 కోట్ల నగదు, మద్యం, డ్రగ్స్, నగలు తదితర వస్తువుల జప్తు: డిజిపి రవిగుప్తా

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల వేళ ఎన్నికల కోడ్ అమల్లో వున్న 50 రోజుల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు జరిపిన దాడుల్లో 200.27 కోట్ల రూపాయల మేరకు నగదు, మద్యం, డ్రగ్స్, నగలు ఇతర విలువైన వస్తువులను జప్తు చేసినట్లు డిజిపి రవి గుప్తా తెలిపారు. ఈ మేరకు ఆయ న సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి గత మార్చి నెల 16వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లో వుందని, ఈ నేపథ్యంలో ఈ నెల మూడవ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల సోదాలు, దాడులు నిరంతరం కొనసాగుతూనే వున్నాయని ఆయన తెలిపారు. ఎన్నికల కోడ్ సందర్భంగా అ నేకచోట్ల పోలీసులు తనిఖీలు చేయడంతో పాటు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి సోదాలు నిర్వహిస్తున్నారని, వాహనాలను తనిఖీ చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇందుకోసం 466 ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను రంగంలో దించామని, రాష్ట్ర సరిహద్దులో 89 చెక్‌పోస్టులను నెలకొల్పి సోదాలు చేశామని, దీనికి అదనంగా గస్తీ బృందాలు పనిచేస్తునా న్నయని డిజిపి తెలిపారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు 99 కోట్ల 16 లక్షల 15 వేల 968 రూపాయల నగదు, 11 కోట్ల 48 లక్షల 955 రూపాయల విలువచేసే మద్యం, 14 కోట్ల 52 లక్షల 53 వేల 412 రూపాయల డ్రగ్స్ పట్టుబడ్డాయని ఆయన తెలిపారు. పట్టుబడ్డ డ్రగ్స్‌లో 5068.889 కిలోల గంజాయి, 266.510 గ్రా ముల ఎండిఎంఎ, 7.666 కిలోల అల్ప్రాజోలం, 17.588 కిలోల హాష్ ఆయిల్, 10.80 గ్రాముల ఎక్టాసి పిల్స్, 243 గంజాయి మొక్కలు, 69 గ్రాముల హెరా యిన్, 120 గ్రాముల ఓపియం, అరకిలో మేరకు గంజాయి చాక్లెట్లు, ఐదు ఎల్‌ఎస్‌డి బ్లాట్లు వున్నాయి. 63 కోట్ల 19 లక్షల 83 వేల 40 రూపాయల బంగారు, వె ండి నగలు, 11.91 కోట్ల ఇతర వస్తువులు వున్నాయి. ఇందులో పోలీసులు స్వయంగా జప్తు చేసిన వస్తువుల విలువ 149.54 కోట్ల రూపాయలు కాగా ఎఫ్‌ఎస్‌టి, ఎ స్‌ఎస్‌టి సిబ్బంది జప్తు చేసిన వాటి విలువ 50.73 కోట్ల రూపాయలుగా వున్నాయి. ఎన్నికల సందర్భంగా 7272 లైసెన్స్ ఆయుధాలను స్వాధీనం చేసుకోవడం జరి గింది, లైసెన్స్ లేకుండా వున్న 20 అక్రమాయుధాలను కూడా జప్తు చేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో పోలీసుల దాడుల్లో 46.30 కోట్ల రూపాయల మేరకు నగ దు, నగలు, డ్రగ్స్, మద్యం తదితర వస్తువులు జప్తు కాగా ఈసారి ఇది 200.27 కోట్ల రూపాయల మేరకు పెరగడం గమనార్హం. కాగా రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ ఈ నెల ఆరవ తేదీ వరకు అమల్లో వుండనుంది.

# టెట్-2024 ప్రాథమిక కీ

హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)- 2024 పరీక్షలు ఆదివారంతో ముగిశాయి. టెట్-2024కి సంబంధించి ప్రాథమిక కీని సోమవారం విడుదల చేశారు. ప్రాథమిక కీతోపాటు అభ్యర్థుల రెస్పాన్స్ షీట్స్‌ను కూడా టెట్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు టెట్-2024 కన్వీనర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అభ్యర్థులు ప్రాథమిక కీపై తమ అభ్యంతరాలను ఈ నెల 5వ తేది సాయంత్రం 5 గంటల లోపుగా నమోదు చేయాలని సూచించారు. మే నెల 20 నుంచి టెట్ పరీక్షలు ప్రారంభమై జూన్ 2 వరకు కొనసాగిన విషయం తెలిసిందే. మే 20 నుంచి 24 వరకు పేపర్-2 పరీక్షలు జరగగా.. తిరిగి 28, 29తో పేపర్-2 పరీక్షలు ముగిశాయి. మే 30 నుంచి జూన్ 2 వరకు పేపర్-1 పరీక్షలు జరిగాయి. 10 రోజులపాటు టెట్-2024 పరీక్షలను నిర్వహించారు. మొదటిసారి టెట్ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహించారు. రాష్ట్రంలోని 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. టెట్-2024కి 2,86,381 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో పేపర్-1కి 99,958 దరఖాస్తు చేసుకోగా వారిలో 85,996 మంది పరీక్షలకు హాజరయ్యారు దరఖాస్తు చేసుకున్న వారిలో 86.03 శాతం మంది హాజరయ్యారు. పేపర్-2కి 1,86,423 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తు చేసుకున్న వారిలో1,50,491 మంది పరీక్షలకి హాజరయ్యారు.

పేపర్-2 దరఖాస్తుల్లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు 48,582 మంది ఉన్నారు. మొత్తంగా టెట్ పరీక్షలకి 2,86,381 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 2,36,487 మంది హాజరయ్యారు. మొత్తంగా 82.58 శాతం మంది పరీక్షలకి హాజరయ్యారు.

# రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన జగన్‌రెడ్డి



## కమీషన్ల కోసం బినామీ కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు

## ఐదేళ్లలోనే రూ.8లక్షల కోట్లు అప్పులు తెచ్చిన సిఎం

## మీడియా సమావేశంలో టిడిపి నేత వర్ల రామయ్య ధ్వజం

**అమరావతి, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** కమీషన్ల కోసం జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా దాదాపు రూ.21 వేల కోట్లు అప్పులు తెచ్చి అస్మదీయ కాంట్రాక్టర్లకు కట్టబెట్టి కమీషన్లు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఆర్‌బిఐ బాండ్లు తాకట్టుపెట్టి మరో రూ.4వేల కోట్లు అప్పులు తెస్తున్నారని అన్నారు. 66 సంవత్సరాల్లో 18 మంది సిఎంలు రూ.3,62,375 కోట్లు అప్పు చేస్తే , ఒక్క జగన్‌రెడ్డి ఈ ఐదేళ్లలో రూ.9లక్షల కోట్లు అప్పులు తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రకటన తర్వాత జగన్‌రెడ్డి తెచ్చిన రూ.21వేల కోట్లు ఎవరికి ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని వర్ల డిమాండ్ చేశారు. ఆర్‌బిఐ బాండ్లు ద్వారా వచ్చే రూ.4వేల కోట్లలో ఒక్క రూపాయి కూడా చీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్ సెక్రటరీ సత్యనారాయణ ఎవరికీ విడుదల చేయకూడదని అన్నారు. మంగళవారం ఉదయం 10 గంటల కల్లా ఎవరి ప్రభుత్వం వస్తుందో తేలిపోతుందని చెప్పారు. అప్పుగా వచ్చిన రూ.4వేల కోట్లఉ అలాగే ఉండాలన్నారు. ప్రజా సంక్షేమానికి ఎలా ఖర్చుపెట్టాలో వచ్చే ప్రభుత్వం చూసుకుంటుందని అన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న జవహర్‌రెడ్డి సిఎస్‌గా కొనసాగే నైతిక హక్కులేదన్నారు. మంగళవారం ఉదయం 10.30కల్లా తప్పుకోవటం మేలని చెప్పారు. ప్రతిసోమవారం పోలవరం కోసం చంద్రబాబు పాటుపడితే ప్రతి మంగళవారం వైఎస్సార్సీవారు అప్పులకోసం ఆరాటపడ్డారని అన్నారు. జగన్‌రెడ్డి కూలగట్టిన ప్రజాదర్బార్ మంగళవారమే లేస్తుందని అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని తిరుగుతున్న జగన్ ఇక కోర్టులకు హాజరు కాకుండా తప్పించుకోలేరన్నారు. 'సజ్జల', పేర్ని నానిల కదలికలు, వారి ఫోన్లపై డీజీపి నిఘా పెట్టాలని కోరారు. కౌంటింగ్ సక్రమంగా జరగకుండా అల్లర్లు సృష్టించాలని వారిద్దరూ యత్నిస్తున్నారని చెప్పారు. అల్లర్లకు తాడేపల్లి కేంద్రంలో ఏ ప్రణాళికలు రచిస్తున్నారో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. క్రిమినల్ మైండ్‌తో ఉన్న నేతలు ఏం చేస్తున్నారో దాన్ని అరికట్టటానికి సీఈసి డీజీపికి సరైన డైరెక్షన్ ఇవ్వాలని కోరారు. సీతారామాంజనేయులు, కొల్లి రఘునాధరెడ్డి, మాజీ డీజీపి కొల్లి రాజేంద్రనాధ్‌రెడ్డి కదలికలపై ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ నిఘా పెట్టాలని వర్ల రామయ్య విజ్ఞప్తి చేశారు.

## ఎన్టీఆర్ భవన్‌కు వచ్చిన చంద్రబాబు

# సిఎం నినాదాలతో హోరెత్తిన కార్యాలయం

- అధినేతకు అడుగడుగునా ఘనస్వాగతం పలికిన నేతలు

**అమరావతి, జూన్3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ముగిశాక తొలిసారిగా టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు సోమవారం ఇక్కడి పార్టీ కేంద్ర కార్యాలయానికి విచ్చేశారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున ఘన స్వాగతం పలుకుతూ, ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేయటం విశేషం., సిఎం..సిఎం.. అంటూ నినాదాలతో పార్టీ కార్యాలయం హోరెత్తింది. తొలుత చంద్రబాబు ఎన్టీఆర్ భవన్‌కు చేరుకోగానే పోలీసులు గౌరవ వందనం పలికారు. సందర్శకులు, పార్టీనేతలు, కార్యకర్తలు, అభిమానులతో పార్టీ కేంద్ర కార్యాలయం సందడిగామారింది. పార్టీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తలు జై చంద్రబాబు..సిఎం చంద్రబాబు అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తుండగా, మంగళవారం సంబరాలు చేసుకుందామని శక్తిని అపుడే ఖర్చుచేసుకోవద్దు..అంటూ చంద్రబాబు చమత్కరించారు. అనంతరం పార్టీ బ్యాకాఫీస్‌లో పనిచేసిన నేతలను చంద్రబాబు అభినందించారు. ఎన్నికల్లో పర్యటనల కోఆర్డినేట్ చేసిన బృందాన్ని అభినందించారు. పెందుర్తి వెంకటేష్, వరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు, గంటా గౌతమ్, రవియాదవ్, రాజశేఖర్, శ్రీనివాస్ తదితరులుఎన్నికల ప్రచారాన్ని కోఆర్డినేట్ చేశారు.



ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ట్వీట్ చేసిన ఫొటో

**ట్విట్టర్‌లో సైకిల్ తొక్కుతూ ఉన్న ఫొటో షేర్ :** ప్రపంచ సైకిల్ దినోత్సవం పురస్కరించకుని చంద్రబాబు ట్విట్టర్‌లో ఆయన సైకిల్ తొక్కుతూ ఉన్న ఫొటోను షేర్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి సింబల్ కూడా సైకిల్ కావటంతో. సైక్లింగ్ వ్యక్తులకు, సమాజానికి మంచిదని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# అమెరికాలో తెలంగాణ విద్యార్థిని అదృశ్యం

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** అమెరి కాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో ఓ 23 యేళ్ల తెలుగు విద్యార్థిని అదృ శ్యమైన ఘటన తాజా గా వెలుగు చూసింది. కాలిఫోర్నియా స్టేట్ యూనివర్సిటీ శాన్ బెర్నార్డినో (సిఎస్‌యు ఎస్‌బి)లో చదువు తున్న హైదరాబాద్ నివాసి నితీశ కందుల మే28వ తేదీ నుంచి అదృశ్య మైనట్లు సమాచారం. చివరిసారిగా ఆమె లాస్‌యాంజిల్స్‌లో కనబడి నట్లు కాలిఫోర్నియా యూనివర్సిటీ సామాజిక మాధ్యమం'ఎక్స్'లో ప్రకటించింది. ఆమె ఆచూకీ లభించలేదు. ఈ ఘటనపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఆమెకోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఆమె ఆచూకీ గాలింపు చర్యలలో భాగంగా విదేశీ పోలీసులు అక్కడి ప్రజల సాయం కోరారు.

# ఎస్‌ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 86 శాతం హాజరు

## రాష్ట్రవ్యాప్తంగా 51,237 మంది దరఖాస్తు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. సోమవారం జరిగిన ఫస్ట్ లాంగ్వేజ్‌కి 86.59 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.

రాష్ట్రంలో మొదటి లాంగ్వేజ్‌కి 16,215 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 14,041 మంది పరీక్షకి హాజరైనట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా రాష్ట్రంలో నమోదు కాలేదని తెలిపారు.

పరీక్షలు ఈ నెల 13 వరకు కొనసాగనున్నాయి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 51,237 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్ (కంపోజిట్ కోర్సు) పరీక్షని మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు నిర్వహించారు. మిగిలిన పరీక్షలను 9.30 నుంచి 12.30 వరకు యధావిధిగా నిర్వహిస్తారు.

# లాసెట్, పిజి లాసెట్-2024 పరీక్షలకు 79.45 శాతం హాజరు

## 6న ప్రాథమిక కీ విడుదల

## 7 వరకు అభ్యంతరాల స్వీకరణ

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయశాస్త్ర కోర్సుల్లోని 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల లా కోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్- 2024తోపాటు పీజీ లా కోర్సుల్లో చేరడానికి నిర్వహించే పీజీ లాసెట్-2024కి సంబంధించిన పరీక్షలు సోమవారం జరిగాయి. పరీక్షలకి 79.45 శాతం మంది అభ్యర్థులు హాజర య్యారు. పరీక్షను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించింది. మూడు సంవత్సరాల లాసెట్-2024 పరీక్షలను రెండు సెషన్‌లలో నిర్వహించారు. లాసెట్, పీజీ లాసెట్ పరీక్షలకి మొత్తం 50,684 దరఖాస్తులు రాగా వారిలో 40,268 మంది హాజరయ్యారు. మొత్తంలో 79.45 శాతం హాజరయ్యారు. తెలంగాణతోపాటు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మూడు సంవత్సరాల లాసెట్-2024 పరీక్షకి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోవడంతో.. ఈ సారి రెండు సెషన్‌లలో నిర్వహించారు. 3 సంవత్సరాల లాసెట్ పరీక్షను సోమవారం ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు మరో సెషన్‌ను మధ్యాహ్నం 12,30 గంటల 2 గంటల వరకు నిర్వహించారు. ఇందుకోసం 36,079 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 27,993 హాజరయ్యారు. మొత్తం 68 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు. తెలంగాణలో 64 కేంద్రాలు ఏర్పాటుచేయగా.. ఏపీలో 4 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రాథమిక కీని ఈ నెల 6న విడు దల చేయనున్నట్టు లాసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి తెలిపారు. అభ్యం తరాలను ఈ నెల 7 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించారు.

# రాధాకిషన్‌రావుకు మాతృవియోగం..

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడుగా వున్న టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావుకు మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి సరోజినిదేవి (98)సోమ వారం తెల్లవారు జామున కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. దీంతో రాధా కిషన్ రావుకు నాంపల్లి కోర్టు ఒక రోజుపాటు ఎస్కార్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే విషయమై రాధాకిషన్ రావు సోమవారం నాడు దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించిన కోర్టు ఆయనకు 24 గంటలపాటు ఎస్కార్టు బెయిల్‌ను మంజూరు చేసింది.

# ఆడుతూ గుండెపోటుతో కుప్పకూలిన క్రికెటర్

**థాణె, జూన్ 3:** క్రికెట్ ఆడుతూ సిక్సర్ కొట్టిమరీ ఒక్కసారిగా గుండెపోటుతో ఒక క్రికెటర్ కుప్పకూలిపోయాడు. మహారాష్ట్రలోని థానెకు చెందిన కొందరు వ్యక్తులు స్థానిక మైదానంలో క్రికెట్ ఆడుతున్నారు. ఈ క్రమంలో బ్యాటింగ్ చేస్తున్న 42 యేళ్ల రామ్‌గణేశ్ తేవార్ కాసేపు చురుగ్గా ఆడాడు. సిక్స్‌లతో చెలరేగాడు. మరో బంతిని ఎదుర్కొనే క్రమంలో అస్వస్థతకు గురయ్యాడు. ఒక్కసారిగా నిలుచున్న చోటే కుప్ప కూలాడు. వెంటనే స్పందిం చిన సహచర ఆటగాళ్లు ఆతడిని కాపాడే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. అతడు ప్రాణాలు పోగొట్టు కోవడంతో మైదానంలో విషాదం అలుముకుంది. గతంలోనూ గ్రౌండ్‌లో క్రికెట్ ఆడుతూ ఆటగాళ్ల ప్రాణాలు కోల్పోయిన సందర్భాలున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని నోయి డాకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో ప్రాణాలు కోల్పో యాడు.


గవర్నర్‌కు స్వాగతం పలుకుతున్న చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్

# చిలుకూరు బాలాజీ సేవలో గవర్నర్ రాధాకృష్ణన్

**మొయినాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** చిలుకూరు బాలాజీ టెంపుల్‌ను సోమవారం తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్ రాధాకృష్ణన్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వాగతం పలికారు. ఆలయంలోకి వచ్చిన గవర్నర్ రాధాకృష్ణన్ లోపల ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం చిలుకూరి బాలాజీ వెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ప్రత్యేకంగా సన్మానించి స్వామివారి తీర్థప్రసా దాలను అందజేశారు. చిలుకూరు బాలాజీ దేవా లయానికి వచ్చి వేంకటేశ్వరస్వామిని దర్శించు కోవడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

# ఇండియా కూటమికే అధిక సీట్లు

## పదేళ్లలో ఇచ్చిన హామీలను మోడీ నెరవేర్చలేదు

## మాజీ రాజ్యసభ్యుడు విహెచ్ హన్మంతరావు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి హన్మంతరావు

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 3, ప్రభాతవార్త :** ఎగ్జిట్ పోల్స్‌ను పూర్తిగా నమ్మే పరిస్థితి లేదని ఇండియా కూటమికి అధిక సీట్లు వస్తాయని మాజీ రాజ్యసభ్యుడు విహెచ్ హన్మంతరావు అన్నారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్ల కాలంలో నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. మోడీ సెంటిమెంట్ గేమ్ ఆడుతున్నారని గతంలో ఎన్నికల ముందు ఉత్తరఖాండ్‌కి వెళ్లి ధ్యానం చేశారని, ఈసారి కన్యాకుమారికి పోయి స్వామి వివేకానందస్వామి దగ్గర ధ్యానం చేశారని విమర్శించారు. ఎన్నికల్లో ఎగ్జిట్ పోల్స్ ఎన్‌డిఎ వైపు మొగ్గు చూపుతున్నాయని మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత మీడియా సంస్థలు అయనకు మద్దతు తెలుపడం కనిపిస్తుందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రైతులు చనిపోతే ఇక్కడి రైతులకు సహాయం చేయకుండా పంజాబ్ వెళ్లి అక్కడి రైతులకు పరిహారం ఇచ్చారని దుయ్య బట్టారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడంతో పది సంవ త్సరాలు నష్టపోవడం జరిగిందన్నారు.

తెలం గాణ కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన వారికి, ఉద్యమంలో పాల్గొన్న వారికి సిఎం రేవంత్‌రెడ్డి న్యాయం చేస్తారన్నారు.

# కొనసాగుతున్న ఎక్సైజ్, నార్కోటిక్స్ బృందాల దాడులు

## భారీగా గంజాయి స్వాధీనం, ఇద్దరు నిందితుల అరెస్టు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా ఎక్సైజ్, నార్కోటిక్స్ బృందాల తనిఖీలు కొనసాగూనే ఉన్నాయి. తాజాగా మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన దాడుల్లో భారీగా బెల్లం, అలంతో పాటు నాటుసారాను ఎస్ఎఫ్‌టి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కొత్తకోట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి 44పై హైదరాబాద్ నుంచి కొల్లాపూర్ మండలంలోని నార్లపూర్ తండాకు వాహనంలో తరలిస్తున్న బెల్లం, ఆలంను పట్టుకున్నారు. వాహనంలో తనిఖీలు చేయగా, 962 కిలోల నల్ల బెల్లం, 10 కిలోల ఆలం, 6 లీటర్ల నాటు సారా లభించింది. ఈ కేసులో కొల్లాపూర్ మండలం నార్లపూర్ గ్రామానికి చెందిన సాంబ అనే వ్యక్తిని అరెస్టు చేసి వాహనాన్ని సీజ్ చేశారు. అక్రమంగా తరలిస్తున్న బెల్లం వాహనాన్ని పట్టుకున్నందుకు గాను సిబ్బందిని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎసి విజయభాస్కర్ రెడ్డి అభినందించారు. అలాగే, బాలానగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ అమ్ముతున్న యువకుడిని ఎస్‌టిఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. పక్కా సమాచారం మేరకు కూకట్‌పల్లి పడ్డేపల్లి ఎన్‌క్లేవ్ ప్రాంతంలో డ్రగ్స్ అమ్ముతున్న షేక్ ఫరూక్ అనే యువకుడిని ఎక్సైజ్ సిఐ టి.శ్రీధర్, ఎస్సై ఎస్.రఘు సిబ్బంది పట్టుకున్నారు. ఆదివారం రాత్రి పోలీసులు నిందితుడిని పట్టుకుని అతడి వద్ద 4.1 గ్రాముల ఎడిఎంఎ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. 23 ఏళ్ల వయసున్న షేక్ ఫరూక్ చెన్నైలో బీటెక్ చదువుతున్న సమయంలో ఏర్పడ్డ ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి మిత్రులు ఇచ్చిన సలహాల మేరకు బెంగళూరు నుంచి దొంగచాటుగా డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్న ఎండిఎంఎ విలువ రూ.50 వేల మేరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

# బోడుప్పల్‌లో రూ.50 కోట్ల ఘరానా మోసం


నిందితుడు నాగరాజు

**బోడుప్పల్, మే జూన్ 3, ప్రభాతవార్త:** మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బోడుప్పల్ రాఘవేంద్రనగర్ కాలనీలో రూ.50 కోట్ల ఘరానా మోసం వెలుగు చూసింది. అధిక వడ్డీ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు బాధితులు పేర్కొంటున్నారు. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం.. రాఘ వేంద్రనగర్ కాలనీలో నివసించే బాషెట్టి నాగరాజు కాలనీలో ఉండే వ్యక్తులతో పాటు చుట్టు పక్కల కాలనీల ప్రజల నుండి డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. రూ.10 వడ్డీ ఆశ చూపించి ఒక్కొక్కరి వద్ద రూ.5లక్షల నుండి 20 లక్షల వరకు వసూలు చేసినట్లు తెలిపారు. డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో పాటు బాధితులకు అందు బాటులోకి సైతం రాలేదు. బాధితులు నిందితుని ఇంటి ముందు ధర్నాకు దిగారు. పోలీసులు నాగరాజుపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. కాలనీలో నివసించే వ్యక్తి కావడంతో నమ్మి డబ్బులు ఇచ్చామని తెలిపారు.

# నేడు తెలంగాణలో వైన్‌షాపులు బంద్

## ఎన్నికల ఫలితాల లెక్కింపు నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ ఆదేశం

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల ఫలితాల లెక్కింపు నేపథ్యంలో మంగళవారం వైన్ షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లు మూతపడనున్నాయి. ఈ మేరకు మంగళవారం ఉదయం 6 గంటల నుంచి బుధవా రం ఉదయం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వచేసి అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఆ శాఖ అధికారులు హెచ్చరించారు. కాగా, ఎన్నికల ఫలితాల లెక్కింపు నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల వద్ద ఐదుగురు కంటే ఎక్కువ మంది గుమిగూడటం, సమావేశాలు, ర్యాలీలపై కూడా జూన్ 5 వరకు ఆంక్షలు అమలులో ఉంటాయి. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సురక్షితంగా సాగడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిరోధించడానికి భారీసంఖ్యలో పోలీసులను మోహా రింప జేస్తున్నారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా గత నెల 13న లోక్‌సభ ఎన్నికలతో పాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉపఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలకు సంబంధించిన ఓట్లను మంగళవారం లెక్కించనున్నారు.

# ప్రాచీన కళలకు 'గానసభ' ప్రోత్సాహం

## మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 3, ప్రభాతవార్త:** నేటి యువత సమాజంలో కృత్రిమత పట్ల ఆకర్షితులవుతున్నారని, ప్రకృతి ప్రసాదించిన సహజత్వానికి దూరమవుతున్నారని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ ప్రధానవేదికపై త్యాగరాయ గానసభ 58వ వ్యవస్థాపక దినోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మధుసూదనాచారి మాట్లాడుతూ త్యాగరాయ గానసభ ప్రాచీన కళలను ప్రోత్స హిస్తోందన్నారు. జంటనగరాలలోనే కాకుండా రెండు తెలుగు రాష్ట్రాల్లో గానసభ ప్రాచుర్యం పొందిందని, ఐదున్నర దశాబ్దాలకుపైగా పలు సాంస్కృతిక కార్యక్రమాలకు వేదిక కల్పిస్తూ నిర్వాహకులు త్యాగరాయ గానసభ ప్రతిష్టను కాపాడుతున్నారన్నారు. గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ 58 యేళ్ల ప్రయాణంలో ప్రఖ్యాత సంగీత, నృత్య, నాటక కళాకారుల ప్రదర్శనలకు ఈ ప్రాంగణం వేదికగా నిలిచిందన్నారు. రెండు రోజుల పాటు వ్యవస్థాపక దినోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. గానసభ సంగీత గురువు సంయుక్త శిష్యబృందం, రాగరమ్య ఫైన్ ఆర్ట్స్ మంజుల శిష్య బృందం శాస్త్రీయ గానగోష్టి అందరిని అలరించింది. ఈ సందర్భంగా సంగీత కార్యక్రమంలో పాల్గొన్న వారిని సత్కరించారు.


సంగీత కళాకారులను సత్కరించిన దృశ్యం

# పనికిమాలిన నాటి సిఎం వర్సెస్ నేటి ప్రజా ముఖ్యమంత్రి

## కెసిఆర్‌పై కాంగ్రెస్ ట్వీట్

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** పనికిమాలిన నాటి ముఖ్యమంత్రి వర్సెస్ నేటి ప్రజా ముఖ్యమంత్రి అంటూ కాంగ్రెస్ తన అధికార 'ఎక్స్'వెబ్‌సైట్‌లో తీవ్రమైపదజాలంతో చేసిన విమర్శల దుమారం లేపుతోన్నది. రాజ్యాంగ విలువలకు తూట్లు పొడిచి రాజకీయ ప్రయోజనం కోసం గవర్నర్‌నే పక్కన పెట్టిన గర్వం ఒక వైపు అని రాజ్యాంగ విలువలని పరిరక్షిస్తూ గవర్నర్‌తో సత్సంబంధాలు నెలకొల్పిన గౌరవం మరోవైపు అంటు పేర్కొంది. మార్పు మొదలైందని గర్వం,గౌరవం అంటు ఫోటోను షేర్ చేసింది. అందులో అధికారం నాంది అన్ని తానే అనే గర్వంతో విర్రవీగిన నాటి ముఖ్యమంత్రి పనికిమాలిన ముఖ్యమంత్రి అని కెసిఆర్ ఫోటోను సూచిస్తోంది.

మరోవైపు అధికారం ప్రజలది నేను ప్రజా సేవకుడి అని వినమ్రంగా నడుచుకునే నేటి ముఖ్యమంత్రి ప్రజా ముఖ్యమంత్రి అని రేవంత్‌రెడ్డి ఫోటోకు క్యాప్షన్ ఇచ్చింది. ఈ ట్వీట్‌పై బిఆర్ఎస్ శ్రేణులు కామెంట్స్ ఫైర్ అవుతున్నాయి. గర్వంతో గవర్నర్‌ను దూరంపెట్టి ప్రజాస్వామిక విలువలకు పాతరేసినదొర అంటూ కెసిఆర్ ఫోటో పెట్టారు. మరోవైపు రేవంత్‌ఫోటో కింద ప్రజాస్వామ్యం మీద గౌరవంతో గవర్నర్‌తో సత్సంబంధాలు నెలకొల్పిన ప్రజల ముఖ్యమంత్రి అంటూ క్యాప్షన్ పెట్టారు. అధికారం నాది అన్ని తానే అనే గర్వంతో విర్రవీగిన నాటి ముఖ్యమంత్రి అంటూ కెసిఆర్‌ను ఏకిపారేఈసిన ట్వీట్ మరోవైపు అధికారం ప్రజలది నేను ప్రజాసేవకుడిని వినమ్రంగా నడుచుకునే నేటి ముఖ్యమంత్రిఅనిరేవంత్ చూపారు.

# పక్కరాష్ట్రాలకు విత్తనాల తరలింపు

## కఠిన చర్యలు తప్పవు: వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** తెలంగాణలో విత్తనాలను కొనుగోలు చేసి వాటిని అక్రమంగా పక్క రాష్ట్రాలకు తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హెచ్చరించారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో పచ్చి రొట్ట విత్తనాలను కొనుగోలు చేసి పక్క రాష్ట్రాకు తరలిస్తున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 97,109 క్వింటాళ్ల పచ్చి రొట్ట విత్తనాలను అందుబాటులో ఉంచగా, అందులో 84,412 క్వింటాళ్లను రైతులు కొనుగోలు చేశారన్నారు. అలాగే 84,43,474 పత్తి విత్తనా ప్యాకెట్లను సరఫరా చేయగా, ఇప్పటికే 25,10,430 ప్యాకెట్లు అమ్ముడు పోయాయని తెలిపారు.

ఇంకా సరఫరా చేయాల్సిన ప్యాకెట్లను ఈ మూడు రోజుల్లో అందుబాటులో ఉంచేటట్లు చూడాలని చెప్పారు. కాగా అనుమతి లేకుండా పత్తి విత్తనాను విక్రయిస్తున్న 33 మందిపై కేసులు పెట్ట 200.49 లక్షల రూపాయల విలువైన 118.29 క్వింటాళ్ల విత్తనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా విత్తనాలను బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్న ఇద్దరు డీలర్లపై కేసులు పెట్టారని వెల్లడించారు.

# పెరిగిన అమూల్ పాల ధరలు

## ●లీటరు పాలపై రూ.2 పెంపు●తక్షణం అమల్లోకి కొత్త రేట్లు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ప్రముఖ డెయిరీ సంస్థ గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ అమూల్ పాల ధరలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ పెరిగిన రేట్ల తక్షణం అమల్లోకి వస్తాయని సోమవారం ఫెడరేషన్ అధికారులు ప్రకటించారు. ఇంతకు ముందు 2023 ఫిబ్రవరిలో చివరి సారిగా అమూల్ పాల ధరలను పెంచారు. ఇప్పుడు తాజాగా ఒక్కో లీటర్ పాలపై 2 రూపాయల వరకూ పెంచారు. అన్ని రకాల వేరియంట్లపై కూడా ఈ పెంపు వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో పెరిగిన అమూల్ పాల ధరలు సోమవారం ఉదయం నుండే తెలంగాణతో పాటు, దేశ వ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ధరల పెంపు ప్రభావంతో అమూలన తాజా పాల ప్యాకెట్ ధర 54 రూపాయల నుండి 56 రూపాయలకు పెరిగింది. అలాగే అమూల్ గోల్డ్ ధర 66 రూపాయల నుండి 68 రూపాయలకు చేరింది. అయితే అమూల్ ఆవు పాలపై మాత్రం కేవలం 1 రూపాయి మాత్రమే పెంచారు. అందువల్ల లీటర్ అమూల్ ఆవు పాల ధర 57 రూపాయలు అయింది. ఇదే సమయంలో గేదె పాల ధరను మాత్రం ఏకంగా 3 రూపాయల చొప్పున పెంచారు. దీంతో లీటర్ గేదె పాల ధర 70 రూపాయల నుండి 73 రూపాయలకు పెరిగింది. ఇక అర లీటర్ పాల ప్యాకెట్ పెరిగిన ధరల ప్రకారం 500 మిల్లీ లీటర్ల గేదె పాలు 36 రూపాయలు, అమూల్ గోల్డ్ మిల్క్ 33 రూపాయలు, అమూల్ శక్తి మిల్క్ 30 రూపాయలు చేరింది. కాగా పాల ఉత్పత్తి, నిర్వహణ వ్యయాలు భారీగా పెరగడం వల్లనే ధరలను పెంచాల్సి వచ్చిందని గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ అధికారులు వెల్లడించారు. అంతే కాకుండా తమ అనుబంధ పాల సంఘాలు రైతులకు ఇచ్చే పరిహారాన్ని గత సంవత్సర కాలంలో ఏకంగా 6 నుండి 8 శాతం వరకూ పెంచినట్లు పేర్కొన్నారు. తాజా పెంపు వల్ల పాడి రైతులకు మెరుగైన ధరలు కట్టించేందుకు అవకాశం లభిస్తుందని తెలిపింది. ఇదే సమయంలో వారికి మరింత ప్రోత్సాహం భిస్తుందని వెల్లడించారు.

# రేపటి నుంచి ఐ సెట్-2024 పరీక్షలు

## 6న ఒక సెషన్ నిర్వహణ

## 86,184 మంది దరఖాస్తు

## 116 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఐసెట్-2024 పరీక్షలు రేపటి(బుధవారం) నుంచి జరగనున్నాయి. పరీక్షకి 86,184 మంది దరఖాస్తు చేసుకోగా.. వారి కోసం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 116 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించనున్నట్లు ఐసెట్-2024 కన్వీనర్ ప్రొఫెసర్ నరసింహాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపు(బుధవారం) రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు ఒక సెషన్.. మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఒక సెషన్‌ను నిర్వహిస్తారు. గురువారం ఉదయం సెషన్‌తో పరీక్షలు ముగియనున్నాయి. ఐసెట్ పరీక్షల కోసం తెలంగాణలో 111 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఆంధ్రప్రదేశ్‌లో 5 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఐ సెట్-2024 పరీక్షను కాకతీయ యూనివర్సిటీ నిర్వహించనుంది. ఒక నిమిషం ఆలస్యం అయినా పరీక్షా కేంద్రంలోనికి అనుమతించరు.

# ఔటర్ రింగ్‌రోడ్డుపై అమలులోకి కొత్త టోల్ చార్జీలు

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త:** ఔటర్ రింగ్‌రోడ్డు(ఓఆర్ఆర్)పై పెరిగిన కొత్త టోల్ చార్జీలు అమలులోకి వచ్చాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25కు సంబంధించి సగటున ఐదుశాతం టోల్ చార్జీలను పెంచుతున్నట్లు ఐఆర్‌బి ఇన్‌ఫ్రా లిమిటెడ్ ప్రకటించింది. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జిసిఎల్) నిర్వహణంలో ఉండే ఓఆర్ఆర్‌ను ఐఆర్‌బి సంస్థ గత యేడాది 30 సంవత్సరాల లీజుకు తీసుకుంది. నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం టోల్ చార్జీలను ఐదు శాతం వరకు పెంచుకునే వెసులుబాటు కల్పించింది. పెరిగిన కొత్త చార్జీలు సోమ వారం నుంచి అమలులోకి వచ్చాయి. కొత్త చార్జీల వివరాలు తెలుపుతూ ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయడం తోపాటు వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. కాగా ప్రతి సంవత్సరం టోల్ చార్జీలు ఏప్రిల్ 1న పెంచుతుంటారు. ఈ సారి సార్వ త్రిక ఎన్నికల కారణంగా చార్జీల పెంపు ను వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. పోలింగ్ ముగియడంతో టోల్ పెంపుకు ఈసి అనుమతి ఇచ్చింది. ప్రస్తుతం పెరిగిన ధరలు 2025 మార్చి 31వ తేది వరకు అమలులో ఉండనున్నాయి.

## పెరిగిన ధరలు

| వాహనాల వివరాలు | ప్రతి కిలోమీటర్లు రూ.లో |
| --- | --- |
| 1.కారు, జీబు, వ్యాను, ఎల్‌ఎంవి, ఎస్‌యువి, ఎంపి | రూ.2.34 |
| 2. ఎల్‌సివి, మినీ బస్సు | రూ.3.77 |
| 3. బస్సు, 2 యాక్సిల్ ట్రక్కు | రూ.6.69 |
| 4. 3 యాక్సిల్ వాణిజ్యవాహనం | రూ.8.63 |
| 5. భారీ నిర్మాణ యాంత్రాలు, ఎర్త్‌మూవింగ్, 4,5,6 యాక్సిల్ ట్రక్కులు | రూ.12.40 |
| 6.భారీ వాహనాలు ఏడు కంటే ఎక్కువ యాక్సిల్ | రూ.15.09 |

# ఎపి విద్యుత్ వల్ల ఉచిత్ విద్యుత్‌ను కోల్పోతున్నాం

## ట్రాన్స్‌కో అధికారులకు రైతుల విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 3, ప్రభాతవార్త :** తెలంగాణలో ఉన్న తమ వ్యవసాయ భూములకు ఇక్కడి కరెంటే ఇవ్వాలని రాష్ట్రంలోని కొందరు రైతులు ట్రాన్స్‌కో అధికారులకు విజ్ఞప్తి చేశారు. తమ భూములు తెలంగాణలో ఉన్నా, వాటికి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కరెంటు ఇస్తున్నారని అది సరికాదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత విద్యుత్‌ను కోల్పోతున్నట్లు తెలిపారు.

# ఎసిబి వలలో మేడ్చల్ జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్

## బాధితుని నుంచి రూ.45 వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడిన వైనం


లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడిన మేడ్చల్ జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కె.వెంకట నర్సిరెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 3, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కె.వెంకట నర్సిరెడ్డి ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. సోమవారం మధ్యాహ్నం మేడ్చల్ జిల్లా పరిధిలోని జీడిమెట్లలో ఎసిబి అధికారులకు బాధితుని నుంచి లంచం 45వేల రూపాయలు తీసుకుంటూ ఏడి వెంకట నర్సిరెడ్డి రంగారెడ్డి యూనిట్ ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ముందుగానే కేతావత్ రమేశ్ ఎసిబి అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేశారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కూకట్‌పల్లి ప్రాంతంలోని ఎల్లమ్మ బండకు చెందిన ఫిర్యాదు దారుడు,బాధితుడు కేతావత్ రమేశ్ నుంచి రూ. 45వేలు ఎడి లంచం తీసుకుంటూ ఆయన ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. మేడ్చల్ కలెక్టరేట్‌లోని జిల్లా పరిశ్రమల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ కె.వెంకటనర్సిరెడ్డి నివేదిక ఇవ్వటానికి 45వేల లంచం ఇచ్చారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా పరిశ్రమల కేంద్రంలోనూ ఎసిబి అధికారులు సోమవారం సాయంత్రం విచ్చేసి సోదాలు చేయటం జరిగింది. ఈ విషయంపై రంగారెడ్డి యూనిట్ ఎసిబి డిఎస్‌పి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా పరిశ్రమల కేంద్రంలో యూనిట్ ఉన్నప్పుడు 53లక్షల రూపాయలకు కొనుగోలు చేసిన టిప్పర్ వాహనాన్ని తనిఖీ చేసేందుకు కూకట్‌పల్లిలోని ఎల్లమ్మ బండ నుంచి ఫిర్యాదుదారుడు, బాధితుడు కేతావత్ రమేశ్‌ను సుమారు 50వేల రూపాయల వరకు డిమాండ్ చేయగ వీటిలో 45వేల రూపాయలు లంచం ఇవ్వటానికి ఒప్పుకుని ఇవ్వటంతో వెంటనే ఎడి వెంకట నర్సిరెడ్డి జీడిమెట్లలో రెడ్‌హ్యాండెడ్‌గా ఎఒ డైరీ లోనుంచి లంచం తీసుకుంటు ఉండగ పట్టుకోవటం జరిగిందన్నారు. అయితే (టిఎస్‌పిఆర్ ఐడిఇ) తెలంగాణ స్టేట్ ప్రోగ్రామ్ ఫర్ రాపిడ్ ఇంక్యు బేషన్ ఆఫ్ దళిత ఎంటర్ ప్రెన్యూర్స్ ఇన్సెం టీవ్ స్కీమ్ కింద పై పథకం కింద ప్రోత్సాహం (సబ్సిడీ) మంజూరు కోసం ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించటం కోసం లంచం డిమాండ్ చేశారు. ఎడి డైరీ నుంచి ఆ లంచంను మొత్తం రికవరీ చేసినట్లు డిఎస్‌పి

# బాబుల్‌రెడ్డినగర్‌లో గోడకూలి ఇద్దరు బాలికలు మృతి

## మరో ముగ్గురికి తీవ్రగాయాలు



మృతి చెందిన బాలికలు నూర్జహాన్ ఖాతూన్, ఆఫ్రియా ఫర్వీన్ (ఫైల్)

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), జూన్ 3 ప్రభాతవార్త:** వర్షానికి ఇంటి ఆవరణలోని ప్రహరీ గోడ కూలటంతో ఇద్దరు బాలికలు మృతి చెందిన సంఘటన సోమవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.బాబుల్‌రెడ్డి నగర్‌లో ఐదు మంది చిన్నారులు సోమవారం ఉదయం పది గంటల సమయంలో ఆటుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు ప్రహరీ గోడ కూలింది.సంఘటన స్థలంలోనే ఇద్దరు బాలికలు మృతి చెందగా,ఇద్దరు బాలికలు,మరో బాలుడు తీవ్ర గాయాలు పాలయ్యారు.గాయాల పాలైన చిన్నారులు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.మధు కథనం ప్రకారం.. మృతి చెందిన ఇద్దరు బాలికలతోపాటు తీవ్రగాయాల పాలైన మరో ముగ్గురు చిన్నారులు బిహార్ రాష్ట్రానికి చెందిన వారు.బీహార్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ నజీం దాదాపు ఐదు సంవత్సరాలు క్రితం బతుకు దెరువు కోసం భార్యా పిల్లలతో బాబురెడ్డి నగర్‌కు వచ్చాడు.ఓ ప్లాస్టిక్ కంపెనీలో కార్మికుడిగా పని చేస్తున్న మహ్మద్ నజీం కుటుంబ సభ్యులతో కలిసి బాబుల్‌రెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్నాడు.ఇంటి ప్రహరీ గోడ వద్ద సోమవారం ఉదయం పది గంటల సమయంలో నజీం కుమార్తె నూర్జహాన్ ఖాతూన్ (10),కుమారుడు మహ్మద్ అలీ (9),కుమార్తె అనాబియా (4),అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ అక్బర్ కుమార్తె ఆఫ్రియా ఫర్వీన్ (5),మహ్మద్ అఫ్జల్ కుమార్తె ఆఫ్రిదిలు ఆడు కుంటున్నారు.వర్షానికి ప్రహరీ గోడ నాని పోయి కూలటంతో అక్కడే ఉన్న వీరిపై పడింది.ఈ సంఘటనలో నూర్జహాన్ ఖాతూన్,ఆఫ్రియా ఫర్వీన్‌లు సంఘటన స్థలంలోనే మృతి చెందారు.గాయాలు పాలైన మహ్మద్ అలీ, అనాబియా, ఆఫ్రిదిలు ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.రాజేంద్రనగర్ ఏసిపి శ్రీనివాస్, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ సిఐ మధులు ప్రమాద స్థలాన్ని సందర్శించారు.ఈ కేసును మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ నియోజకవర్గం కంటెస్టెడ్ బిజెపి ఎమ్మెల్యే,స్థానిక మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన వారి కుటుంబాల సభ్యులను పరామర్శించారు.అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కాగా ప్రహరీ గోడ కూలి మరణించిన కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి పదిలక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఏఐటియుటిసి రంగారెడ్డి జిల్లా వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు.

# 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' టైటిల్ సాంగ్ లాంచ్

ఎన్ఆర్ఐ ఎంటర్టైన్మెంట్స్ (యుఎస్ఎ) సమర్పణలో న్యూరీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై చైతన్యరావు, హెబ్బాపటేల్ హీరో, హీరోయిన్‌గా నటించిన చిత్రం 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' తనికెళ్ల భరణి, సుహాసిని ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి బాల రాజశేఖరుని రచయిత దర్శకుడు. కళ్యాణిమాలిక్ సంగీతం అందించగా కెకెఆర్, బాల్‌రాజ్ సంయుక్తంగా ఈ రొమాంటిక్ కామెడీ నిర్మించారు. ఇప్పటికే హనీమూన్ ఎక్స్‌ప్రెస్ చిత్రం నుంచి మూడు పాటలు విడుదల అయి సంగీత ప్రేక్షకుల హృదయాలను దోచాయి. అయితే ఇప్పుడు ఈ చిత్రంలోని టైటిల్ ట్రాక్‌ను దర్శకేంద్రుడు కె.రాఘవేంద్ర రావు విడుదల చేసి తన శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'దర్శకుడు బాల నాకు బాగా కావల్సిన మనిషి, అమెరికాలో చాలా మందికి సినిమా గురించి శిక్షణ ఇచ్చి తర్వాత అన్నపూర్ణ స్టూడియోస్‌లో డీన్‌గా పనిచేసాడు, ఇప్పుడు సొంత డైరెక్షన్‌లో హనీమూన్ ఎక్స్‌ప్రెస్ అనే మంచి టైటిల్‌తో చిత్రాన్ని నిర్మించారు. యువతరం పాప్ సింగర్ స్ఫూర్తి జితేందర్ ఈ టైటిల్ పాటను స్వరపరిచి ఆలపించింది. పాట చాలా మెలోడియస్‌గాఉంది. మా దర్శకుడు బాలకి, నటించిన నటీనటులకు అందరికి శుభాకాంక్షలు, ఈ చిత్రం మంచి విజయం సాధించాలి' అని కోరుకున్నారు. సమర్పణ: ఎన్ఆర్ఐ ఎంటర్టైన్మెంట్స్ (యుఎస్ఎ) బ్యానర్: న్యూరీల్ ఇండియా ఎంటర్టైన్మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్. చిత్రం పేరు: హనీమూన్ ఎక్స్‌ప్రెస్ నటీనటులు: చైతన్యరావు, హెబ్బాపటేల్, తనికెళ్ల భరణి, సుహాసిని, అరవింద్‌కృష్ణ, అలీ, సురేఖవాణి, రవివర్మ తదితరులు. సంగీతం: కళ్యాణిమాలిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్: ఆర్ పి పట్నాయక్, టైటిల్ సాంగ్ కంపోజర్, సింగర్: స్ఫూర్తి జితేందర్, కిట్టూ విస్సాప్రగడ, ఆర్ట్, సినిమాటోగ్రఫీ: శిష్టా విఎమ్‌కె, ఎడిటింగ్: ఉమాశంకర్ జి(యుఎస్ఎ) శ్రీకృష్ణ అత్తలూరి, ఆడియో: టి సిరీస్, పిఆర్ఒ: పాల్‌పవన్, డిజిటల్ పిఆర్ఒ: వంశీకృష్ణ (సినీ డిజిటల్), రచన, దర్శకత్వం: బాలరాజశేఖరుని తదితరులు.





# సుభాస్కరన్ నమ్మకమే 'భారతీయుడు 2': కమల్‌హాసన్

యూనివర్సల్ స్టార్‌కమల్‌హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణసంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణసంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'భారతీయుడు 2'. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జులై 12న ఈ చిత్రం గ్రాండ్ లెవల్లో రిలీజ్ కానుంది. ఈ వేడుకకు హీరోశింబు, డైరెక్టర్ లోకేష్ కనకరాజు, నెల్సన్, నిర్మాత ఏ ఎం రత్నం, ఏసియన్ సినిమాస్ సునీల్ నారంగ్, భరత్‌నారంగ్ వంటివారు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. యూనివర్సల్ స్టార్ కమల్‌హాసన్ మాట్లాడుతూ, '28 ఏళ్ల క్రితం ఇండియన్ సినిమాటైంలో నేను శివాజీ గణేశన్‌తో ఓ సినిమా చేయాలి. ఆ టైంలోనే శంకర్ ఇండియన్ కథతో వచ్చారు. రెండు కథలు కొంచెం దగ్గరదగ్గరగా ఉన్నాయి. అదే విషయాన్ని శివాజీ గణేశన్‌తో చెప్పాను. 'శంకర్‌తోనే సినిమా చేయండి, ఆయన ఆల్రెడీ ఓ సినిమా తీశారు. మనం ఇప్పటికే ఎన్నో సినిమాలు కలిసి చేశాం' అని నాతో అన్నారు. శంకర్ మాట్లాడుతూ, ఈ రోజే ఫైనల్ మిక్సింగ్ విన్నాను. అనిరుధ్ మ్యూజిక్ చేశాడు. సరికొత్త ఎనర్జీ వచ్చింది. ఆడియోన్స్‌కి కూడా సినిమా చూశాక అదే ఎనర్జీ వస్తుంది. ఇండియన్ టైంలోనే కమల్‌హాసన్ పర్సన్. ఇప్పటికే అదే డెడికేషన్, సిన్సియార్టీతో సినిమా తీశారు. ఇండియన్ సినిమా ఎంతబాగుంటుందో. ఈ సీక్వెల్‌లో కూడా అంతే అద్భుతంగా ఉంటుంది. ఏఎం రత్నం మాట్లాడుతూ, 'నేను ఎన్నో సినిమాలు చేసినప్పటికీ ఇండియన్ అనేది చాలా ప్రత్యేకం. ఆ సినిమాతో చేసిన జర్నీని ఎప్పటికీ మర్చిపోలేను. బాబీసింహా మాట్లాడుతూ, 'కమల్ హాసన్ లెజెండరీ యాక్టర్. ఇండియన్2 కోసం ఆయన పడ్డ కష్టం చూశాను అన్నారు. గుల్షణ్ మాట్లాడుతూ, 'కమల్‌హాసన్ ఇండియాలోనే ది బెస్ట్ యాక్టర్. శంకర్ విజనరీ యాక్టర్. లైకా సుభాస్కరన్ భారీ చిత్రాలను నిర్మిస్తున్నారు. ఈ ముగ్గురి కలయికతో రాబోతోన్న ఇండియన్2 భారీ హిట్ కాబోతోంది' అని అన్నారు. రకుల్ ప్రీత్ మాట్లాడుతూ, 'కమల్‌హాసన్ సినిమాలు చూస్తూ పెరిగాను. ఆయన చిత్రంలో నటించడం ఆనందంగా ఉంది అన్నారు. కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ.. ఇండియన్ 2లో నటించడం బెస్ట్ ఎక్స్‌పీరియన్స్. శంకర్ దర్శకత్వంలో పనిచేయడం గొప్ప విషయం. సీక్వెల్ తీద్దామని అన్నారు. శింబు మాట్లాడుతూ, 'నాకు ఇండియన్ సినిమా చాలా ఇష్టం. ఈ విషయాన్ని శంకర్‌తో ఎన్నోసార్లు చెప్పాను. అసలు ఆ సినిమాను ఎన్నిసార్లు చూసి ఉంటానో లెక్కపెట్టలే. కమల్‌హాసన్ నాకు గురువులాంటి వారు అన్నారు. అనిరుధ్ రవిచంద్రన్ మాట్లాడుతూ, ఇండియన్ 2 సినిమాను చేసే అవకాశం ఇచ్చినా లైకా సుభాస్కరన్‌కి థాంక్స్. బ్రహ్మానందం మాట్లాడుతూ, 'శంకర్ చాలా డెడికేటెడ్



# 'కుబేర' మేజర్ యాక్షన్ షెడ్యూల్ షురూ

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, నేషనల్ అవార్డు విన్నింగ్ ఫిల్మ్ శేఖర్ కమ్ముల మోస్ట్ అవైటెడ్ మైథలాజికల్ పాన్-ఇండియా మూవీ 'కుబేర' మెయిన్ యాక్షన్ షెడ్యూల్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. హైదరాబాద్‌లో వేసిన స్పెషల్ సెట్స్‌లో షూటింగ్ జరుగుతోంది. మొత్తం నటీనటులతో కూడిన హ్యూజ్ షెడ్యూల్ ఇది. ప్రస్తుతం జరుగుతున్న ఈ షెడ్యూల్‌లో ధనుష్, నాగార్జున ఇద్దరూ కొన్ని బ్రీత్ టేకింగ్ సంట్స్ పెర్ఫామెన్స్ చేస్తున్నారు. ఈ మాగ్నమ్ ఓపస్ ధనుష్, నాగార్జునలను ఫస్ట్‌లుక్ పోస్టర్‌లలో చూపిన విధం గా డిఫరెంట్ క్యారెక్టర్స్‌లో ప్రెజెంట్ చేస్తోంది. ఇప్పటికే ఈ సినిమా చాలా వరకు టాకీ పార్ట్‌లు పూర్తయ్యాయి. రష్మికమందన్న, జిమ్‌సర్బ్ ఇతర ప్రముఖ పాత్రల్లో కనిపించనున్న ఈ హై బడ్జెట్ సోషల్ డ్రామా పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఏకకాలంలో జరుగుతున్నాయి. సక్సెస్ ఫుల్ డైరెక్టర్ ఈ ప్రాజెక్ట్‌ని డైరెక్టర్ చేయడం, ఇద్దరు బిగ్గెస్ట్ సూపర్ స్టార్ లీడ్‌లో నటించడం, ప్రముఖ నిర్మాణ సంస్థలు నిర్మించ డంతో కుబేర ఇప్పటికే దేశ వ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది.



శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్‌రావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'శేఖర్ కమ్ముల కుబేర' పాన్ -ఇండియా మల్టీ లాంగ్వేజ్ మూవీ. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో షూట్ చేస్తున్నారు.

# 'స్వయంభూ'లో హీరో నిఖిల్

హీరో నిఖిల్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'స్వయంభూ'లో దేశం గర్వించేలా చేసిన టెక్నీషియన్ వర్క్ చేస్తున్నారు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ వంటి అనే ఎపిక్ మూవీస్‌కి పనిచేసిన మాస్టర్ సినిమాటోగ్రాఫర్ కెకె సెంథిల్ కుమార్ 'స్వయంభూ'లో తన మ్యూజిక్ చూపించనున్నారు. మేకర్స్ విడుదల చేసిన వీడియోలో చూపిన విధంగా ప్రస్తుతం జరుగుతున్న షెడ్యూల్‌లో ఈ టాప్ టెక్నీషియన్ ఇప్పటికే టీంలో చేరారు. మ్యాసీవ్‌సెట్స్‌తో గ్రాండ్‌గా ఈ చిత్రం రూపొందుతోందని మేకింగ్ వీడియో చూస్తే అర్థమౌతోంది. నిఖిల్‌కి ఇప్పటి వరకు మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ సినిమా ఇదే. కెకె సింథిల్ కెమెరా డీవోపీగా చేయడంలో సినిమాలోని విజువల్స్ టాప్ నాచ్‌గా ఉండబోతున్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన మ్యూసీవ్ సెట్‌లో జరుగుతోంది. నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా నిఖిల్ స్పెషల్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. పోస్టర్ నిఖిల్‌ను సవ్యసాచి రెండు కత్తులతో, యుద్ధంలో శత్రువతో పోరాడుతున్న లెజెండరీ వారియర్ ప్రజెంట్ చేస్తోంది. మెరూన్ కలర్ కాస్ట్యూమ్ ధరించి, పొడవాటి జుట్టు, మెలితిప్పిన మీసాలు, గడ్డం, మజల్డ్ ఫిజిక్, బైసప్స్‌తో బీస్ట్ మోడ్‌లో కనిపించారు నిఖిల్. తభరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ నిఖిల్ 20వ మైల్‌స్టోన్ మూవీ. ఇందులో లెజెండరీ వారియర్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. క్యారెక్టర్ కోసం వెపన్స్, మార్షల్ ఆర్ట్, గుర్రపు స్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఠాగూర్‌మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియో బ్యానర్‌పై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో సంయుక్త, నభానటేష్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. కెజిఎఫ్, సాలర్‌ఫేమ్ రవి బస్రూర్ మ్యూజిక్ అందించగా, ఎమ్. ప్రభాహరన్ ప్రొడక్షన్ డిజైనర్. రిచ్ ప్రొడక్షన్, టెక్నికల్ స్టాండర్డ్స్‌తో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ పీరియాడికల్ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.



# 'రాజుయాదవ్' సక్సెస్- థ్యాంక్యూ ఆడియన్స్

బుల్లితెర కమల్‌హాసన్‌గా పాపులైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'రాజుయాదవ్'తో హీరోగా ఎంట్రీ ఇచ్చారు. కృష్ణమాచారి దర్శకునిగా, సాయి వరుణవి క్రియేషన్స్, చరిష్మా డ్రీమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె.ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రముఖ నిర్మాత బన్నీవాస్‌ఏపీ తెలంగాణలో గ్రాండ్‌గావిడుదల చేశారు. మే 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఘన విజయం సాధించి థియేటర్స్‌లో సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ నేపథ్యం చిత్రం యూనిట్ సక్సెస్ మీట్‌ని నిర్వహించింది. సక్సెస్‌మీట్‌లో హీరోగెటప్ శ్రీను మాట్లాడుతూ, రాజు యాదవ్ సక్సెస్ మీట్‌కి వచ్చిన అందరికీథ్యాంక్స్. రాజుయాదవ్‌కి ఆడియెన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా వుంది. థియేటర్స్ విజిట్‌కి వెళ్లినప్పుడు ఆడియన్స్ గుండెలు బరువెక్కాయని చాలా ఎమోషనల్‌గా అనిపించింది. వారి నుంచి వచ్చిన రెస్పాన్స్ రియల్ సక్సెస్ అనిపించింది. సినిమా మనసు కదిలిస్తే అది రియల్ సక్సెస్. అలాంటి రియల్ సక్సెస్ అందించిన ఆడియన్స్‌కి థ్యాంక్స్. డైరెక్టర్ కృష్ణమాచారి మాట్లాడుతూ, రాజ యాదవ్‌కు ఇంత మంచి విజయాన్ని అందించిన ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా దన్యావాదాలు. సినిమాకి అన్ని చోట్ల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందన చాలా ఆనందాన్ని ఇస్తోంది. ప్రేక్షకులు రాజు యాదవ్‌కు ఎమోషనల్ కనెక్ట్ అవుతున్నారు. చూసినవారంతా బావుందని అభినందిస్తున్నారు. ఈ జర్నీలో నాకుఎంతో సపోర్ట్ చేసిన శ్రీను అన్నకి థ్యాంక్స్. నాపై ఎంతో నమ్మకం వుంచిన నిర్మాతలకు ధన్యవాదాలు. ఈ సినిమా తెలుగురాష్ట్రాల్లో గ్రాండ్‌గా విడుదల చేసిన బన్నీవాస్‌కు కృతజ్ఞతలు. ఈసినిమాలో పనిచేసినవారందరికి పేరుపేరున థ్యాంక్స్. హీరోయిన్ అంకిత మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు నాకు చాలా స్పెషల్. యాదవ్‌కి సక్సెస్ ఇచ్చినఆడియెన్స్‌కి థ్యాంక్స్.





అవ్నీత్ కౌర్ నయా లుక్

# 'మనమే', నా ఫేవరేట్ మూవీ

డైనమిక్ హీరో శర్వానంద్ తన ల్యాండ్ మార్క్ 35వ మూవీ 'మనమే'తో హోల్సమ్ ఎంటర్‌టైన్మెంట్‌ని అందించడానికి రెడీగా వున్నారు. ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ట్యాలెంటెడ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై రామస్ స్టూడియోస్ ప్రొడక్షన్‌లో నిర్మాత టిజి విశ్వప్రసాద్ అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండ్స్ రెస్పాన్స్‌తో హ్యూజ్ బజ్‌ని క్రియేట్ చేశాయి. మనమే'జూన్ 7 థియేటర్లలో గ్రాండ్ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య మూవీ విశేషాలను విలేకరుల సమావేశంలో పంచుకున్నారు.

**మనమే స్టోరీ ఐడియా ఎప్పుడు స్టార్ట్ అయింది?**

పేరెంట్ ఎమోషన్ గురించికొంచం డిఫరెంట్‌గా చెప్పాలనిఐడియా ఎప్పటినుంచో ఉంది. అది ఫన్‌గా ఫుల్‌చెప్పాలనేది నా ఉద్దేశం. అలాగే పిల్లలతో సినిమా వచ్చి చాలా కాలం అయ్యింది. అందులో తెలియని ఇన్నోసెన్స్ వుంటుంది. ఆ ఇన్నోసెన్స్ టచ్ చేయాలని అనుకున్న కథ.

**బాబు పుట్టాక పేరేటింగ్ గురించి చెయ్యాలనిపించిందా?**

నేను మా పేరెంట్స్‌తో చాలా ఎటాచ్‌గా వుంటాను. బాబు పుట్టాక ఆ ఎటాచ్ మెంట్ ఇంకా పెరిగింది. ట్రైలర్ వినిపించింది ఏడిస్తే ఎవరో ఒకడే ఏడవండి అనే డైలాగ్ మీ పర్సనల్

**ఎక్స్‌పీరియన్స్ నుంచి వచ్చిందా?**

చాలా డైలాగులు రియల్ లైఫ్ నుంచి రిలేట్ చేసుకునేలానే వుంటాయి.

**ఈ సినిమా జర్నీలో మీరు చేసిన ఛాలెంజస్ ఏమిటి?** లండన్‌లో అరవైమంది క్రూ తో వెళ్లి షూట్ చేయడం చాలా రఫ్ టాస్క్ లండన్ క్లైమెట్ కూడా అన్ ప్రిడిక్టబుల్‌గా వుంటుంది. ఒక లొకేషన్ అనుకుని షూట్ స్టార్ట్ చేశాక సడన్‌గా వర్షం పడుతుంది.

**శర్వానంద్‌కి ఈ కథ చెప్పిన తర్వాత ఆయన రియాక్షన్ ఏమిటి?** తనకి 'మనమే' కథ హోల్ నరేషన్ చెప్పాడు. కథ విన్న వెంటనే 'చేసేద్దాం పక్కా' అన్నారు. **కృతిశెట్టి మీరు అనుకున్న క్యారెక్టర్‌కి యాప్ట్ అయ్యారా?**

కృతిశెట్టి నేను అనుకున్న క్యారెక్టర్‌కి ఫర్ఫెక్ట్‌గా సెట్ అయ్యారు. సినిమాలో చాలా బ్రిలియంట్‌గా యాక్ట్ చేసింది. **ఇందులో శర్వానంద్ గారి క్యారెక్టర్ ఎలా ఉంటుంది?** ఇందులో తనది చాలా చిల్ క్యారెక్టర్. సినిమా అంతా ఆయన క్యారెక్టర్‌చాలా లైవ్లీగా వుంటుంది.



-శ్రీరామ్ ఆదిత్య

# క్రైమ్ రీల్ విజయం సాధించాలి: నటుడు సముద్రఖని

అన్నే క్రియేషన్స్ బ్యానర్‌పై సంజన అన్నే దర్శకత్వం వహిస్తున్న సినిమా క్రైమ్ రీల్. పలు సినిమాల్లో హీరోయిన్‌గా నటించిన సంజన అన్నే ఈ సినిమాతో దర్శకురాలిగా మారడం విశేషం. ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్ హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు సముద్రఖని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రైమ్ రీల్ సినిమా మంచి విజయం సాధించాలి, సంజన అనే దర్శకురాలిగా ప్రతిభ చూపించాలని, కొత్త కాన్సెప్ట్‌తో రానున్న ఈ క్రైమ్ రీల్ అందరిని అలరించాలని కోరుకుంటున్నాను. ట్రైలర్, సాంగ్స్ బాగున్నాయి. సినిమా కూడా అదే తరహాలో ఉంటుందని ఆశిస్తున్నాను అన్నారు. సిరి చౌదరి, పింక్ పాక్ సూర్య, జబర్దస్త్ అభి, భారత్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ సినిమా షూటింగ్ పూర్తి అయ్యింది. పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్స్ జరుపుకుంటున్న క్రైమ్ రీల్ చిత్రం జూన్ 14న విడుదలకు సిద్ధంగా ఉంది. బాబు కొల్లా బత్తుల సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాకు సాగర్ ఉదగండ్ల ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు. రచన, దర్శకత్వం సంజన అన్నే. సోషల్ మీడియా వల్ల యువత ఎలా చెడిపోతున్నారో ఈ సినిమా కళ్లకు కట్టినట్లు చూపించడం జరిగింది.




# ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది 'సత్యభామ'

'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న సినిమా 'సత్యభామ'. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈచిత్రాన్ని అవురమ్ ఆర్ట్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. 'మేజర్' చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. ఈనెల 7న 'సత్యభామ' సినిమా గ్రాండ్ థియట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో సినిమాలోని హైలెట్స్ వివరించారు దర్శకులు సుమన్ చిక్కాల. నాకు సినిమాలంటే ఫ్యాషన్. రైటింగ్‌వైపు ఆసక్తి ఉండేది. నేను కార్పొరేట్ ఉద్యోగం చేస్తూనే చిత్ర పరిశ్రమలో అవకాశాల కోసం ప్రయత్నించాను. కొన్నిహిట్ సినిమాల స్టోరీ డిస్కషన్స్‌లో పాల్గొన్నారు. 'సత్యభామ'పాయింట్‌ను శశిగారి మిత్రులు రమేష్, ప్రశాంత్ చెప్పారు. శశికిరణ్ నాకు మంచి మిత్రుడు. ఆయన సినిమాలకు స్క్రిప్ట్ సైడ్‌వర్క్ చేశాను. ఈ సినిమా దర్శకత్వం బాధ్యత అప్పగించారు. సత్యభామ కథలో ఎమోషన్, యాక్షన్ రెండూ ఉన్నాయి. ఈ కథ రాసెప్పుడు ఇది హీరోకా హీరోయిన్‌కా అనేది ఆలోచించలేదు. ఒక పర్సన్‌కోసం అని రాస్తూ వచ్చాం. కథలో అమ్మాయి విక్టిమ్‌గా ఉంటుంది. కాబట్టి ఫీమేల్ అయితే బాగుంటుంది అనిపించింది. కాజల్ ఈ కథ విన్నాక వెంటనే తాను చేస్తున్నట్లు చెప్పారు. యాక్షన్ పార్ట్ కోసం ఆమె ఎంతో కష్టపడ్డారు. డూప్‌లేకుండా యాక్షన్ సీక్వెన్సులు చేశారు. కొందరు పోలీస్‌ఆఫీసర్స్ తాము టేకప్ చేసిన విషయంలో ఎమోషనల్ పనిచేస్తారు. అలా'సత్యాభామ' ఒక కేసు విషయంలో పర్సనల్‌గా తీసుకుంటుంది. ఎమోషనల్ అవుతుంది. బాధితురాలికి న్యాయం చేసేందుకు ఎలాంటి పోరాటానికైనా సిద్ధమవుతుంది. 'సత్యభామ'లో నవీన్ చంద్ర కీరోల్ చేస్తున్నారు. కాజల్ పెయిర్‌గా ఆయన కనిపిస్తారు. నవీన్‌చంద్రది రైటర్ క్యారెక్టర్. కాజల్‌కు సపోర్ట్‌గా ఉంటారు. ఏపీలో దిశా యాప్ ఉంటుంది. తెలంగాణలో షీ సేఫ్ యాప్ ఉంది. మహిళలు తమకు ఏదైనా ఆపద వచ్చినప్పుడు ఈ యాప్‌లో నెంబర్ టైప్‌చసి సెండ్ చేస్తే వారి లొకేషన్ షీటీమ్‌కు వెళ్లిపోతుంది. 'సత్యభామ' పూర్తిగా ఫిక్షన్ కథ. నాకు పోలీస్ డైరీస్ గురించి తెలుసుకోవడం, వారి ఇంటర్వ్యూలు వినడం అలవాటు. అలా కొందరు పోలీసుల లైఫ్‌లో జరిగిన ఇన్సిడెంట్స్ స్ఫూర్తితో ఈ కథను డెవలప్ చేశాం. ఈ వారం రిలీజైన సినిమాలన్నీ బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నాం. మూవీస్‌కు టాక్ బాగుండటం హ్యాపీగా ఉంది. నేను పవన్ కళ్యాణ్ పంజా మూవీకి వర్క్ చేశాను. అప్పటికి ఇంకా డిజిటల్ రాలేదు. ఆ తర్వాత రెడ్ కెమెరాలు వచ్చాయి. ఇప్పుడు ఓటీటీల్లో వరల్డ్ మూవీ కంటెంట్ చూస్తున్నాం. ఓటీటీ ప్రభావం పెరగడం వల్ల మన ఆడియెన్స్ సరికొత్త కంటెంట్‌ను ఇష్టపడుతున్నారు.



- దర్శకుడు సుమన్ చిక్కాల

# వీటితో అందంగా మెరిసిపోదాం !



చర్మాన్ని లోలోపలి నుంచి మెరిపించే సహజసిద్ధమైన పదార్థాల్లో సబ్జా గింజలు ఒకటి. కాస్త తగి తగిలితే చాలు ఉబ్బిపోయే వీటిని ఆహారంగా తీసుకుంటే జీవక్రియలన్నీ సజావుగా సాగుతాయి. ఈ గింజలను తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగానే కాదు.. సౌందర్యపరంగానూ ఎన్నో ప్రయోజనాలు పొందచ్చుంటున్నారు నిపుణులు. అవేంటో తెలుసుకుందాం..



**.డివటాక్సిఫికేషన్ ..** వాహనాల నుంచి వెలువడే పొగ, కాలుష్యం కారణంగా.. చర్మం కాంతిని కోల్పోతుంది. దుమ్ము, ధూళి ప్రభావం వల్ల చర్మంపై మొటిమలు వచ్చే అవకాశం ఎక్కువ. అయితే కాలుష్యం ప్రభావాన్ని తగ్గించడానికి చర్మాన్ని లోలోపలి నుంచి శుభ్రం చేయాలంటే సబ్జా గింజలు అందుకు సరైన ఎంపిక అంటూన్నరు నిపుణులు. వీటిలో ఉండే సహజ డీటాక్స్ గుణాలు చర్మం లోపలి పొరల్లో చేరిన టాక్సిన్లను బయటకు పంపిస్తాయి. దీనివల్ల సౌందర్య సమస్యలు తగ్గి చర్మం మెరుపును సంతరించుకుంటుంది.

**ఇన్ఫెక్షన్లు రాకుండా..** కొంతమందిలో చర్మ సంబంధిత ఇన్ఫెక్షన్లు వచ్చాయంటే ఓ పట్టాన తగ్గవు. అలాంటివారు క్రమం తప్పకుండా సబ్జా గింజలను ఆహారంగా తీసుకోవడం మంచిది. వీటిలో ఉన్న యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్, యాంటీ బయోటిక్ గుణాలు చర్మానికి ఇన్ఫెక్షన్లు కలిగించే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మక్రిములను నశింపచేస్తాయి. దీనివల్ల చర్మం ఇన్ఫెక్షన్లను గురవకుండా ఉంటుంది.

**కాంతివంతంగా..** సబ్జా గింజల్లో చర్మానికి మేలు చేసే విటమిన్ 'ఇ' పుష్కలంగా లభిస్తుంది. ఇది చర్మానికి అవసరమైన పోషణనిచ్చి, కాంతివంతంగా మారేలా చేస్తుంది. అలాగే ఈ గింజల్లో విటమిన్ 'ఎ', విటమిన్ 'సి', పొటాషియం, మెగ్నీషియం, కాపర్.. లాంటి పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. ఇవన్నీ చర్మ సౌందర్యాన్ని ద్విగుణీకృతం చేసేవే. దీంతో చర్మానికి తగినంత పోషణ అంది ఆరోగ్యంగా, మృదువుగా మారుతుంది.

**ముడతలు పడకుండా .....** ఇరవైల నుంచి ముప్ఫైల్లోకి రాగానే మహిళలంతా ఎదుర్కొనే సమస్య చర్మం ముడతలు పడడం, దీనివల్ల చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు కనిపిస్తాయి. అయితే ఇలా కనిపించకుండా ఉండటం కోసం చాలామంది యాంటీఏజింగ్ క్రీంలను వాడుతుంటారు. కానీ ఈ సమస్యకు సబ్జా గింజలు మేలైన పరిష్కారం చూపుతాయంటున్నారు నిపుణులు. వీటితో తయారుచేసిన ఫేస్‌ప్యాక్ వేసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. చెంచా కొబ్బరి నూనెలో సరిపడినంత సబ్జాగింజల పొడిని కలపాలి. ఈ పేస్ట్‌ని ముఖానికి రాసుకొని ఆరిన తర్వాత గోరువెచ్చన నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది.

**కురులు దృఢంగా...** సబ్జా గింజలు చర్మానికే కాదు జుట్టుకు కూడా మేలు చేస్తాయి. దీనిలో విటమిన్ 'కె', బీటా కెరోటిన్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి వెంట్రుకలు, కుదుళ్ల దృఢంగా మారేలా చేస్తాయి. అలాగే ఇవి కురులకు పోషణను అందించి పట్టులా, మృదువుగా మారేలా చేస్తాయి. సబ్జా గింజలను రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే జుట్టు రాలే సమస్య నుంచి కూడా విముక్తి పొందచ్చుంటున్నారు నిపుణులు. □

# పారిస్ సమ్మర్ ఒలింపిక్స్‌కు తొలి ఆసియన్



**కనుచూపుమేర ఎటుచూసినా నీలి సముద్రం. ఎప్పుడెలా మారుతుందో తెలియని వాతావరణం బలమైన ఈదురు గాలులు.. ఎగసిపడే కెరటాలు.. అందుకే సెయిలింగ్ అంటే మగవాళ్లే వెనకడుగు వేస్తారు. కానీ ఆ క్రీడతోనే ఆమె ప్రేమలో పడింది. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై ఎన్నో పతకాలు సాధించింది. 2020 ఒలింపిక్స్‌కు ఎంపికైన తొలి భారతీయ మహిళగా నిలిచింది తాజాగా 2024 పారిస్ సమ్మర్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన 26 ఏళ్ల నేత్ర కుమనన్‌ను గూర్చి తెలుసుకుందాం..**

మాది చెన్నై. నాన్న విసి కుమనన్ సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వహిస్తారు. అమ్మ శ్రీజ. చదువుతోపాటు ప్రతి దాంట్లోనూ ప్రవేశం ఉండాలని వేసవి సెలవుల్లో నన్ను, తమ్ముడు నవీన్‌ను క్యాంప్స్‌లో చేర్చేవారు. అలా ఆర్ట్స్, క్రీడలు, యుద్ధకళ కళరిపయట్టు వంటివన్నీ నేర్చుకున్నా. 2011 తమిళనాడు సెయిలింగ్ అసోసియేషన్ వాళ్ల సమ్మర్ క్యాంప్‌లో చేరా. అదే నా జీవితంలో కీలక మలుపు.

**.. నెదర్లాండ్స్‌లో...** సెయిలింగ్ శిక్షణలో మరచిపోలేని అనుభవాఎన్నో.

మొదటిసారి నెదర్లాండ్స్‌లో సముద్రంలోకి దిగిన వెంటనే చలికి బిగుసుకుపోయా. ఒకరకంగా గడ్డకట్టుకుపోయాననే అనుకున్నా. తిరిగి సాధారణస్థితికి రావడానికి గంటలకు పైగా పట్టింది. శిక్షణప్పుడూ, తరవాత పోటీల్లోనూ పొరబాట్లు చేసే దాన్ని. క్రమంగా వాటి నుంచి కొత్తపాఠాలు నేర్చుకొన్నా. తొలినాల్లలో సెయిలింగ్‌లాంటి సాహసోపేతమైన క్రీడ మరొకటి ఉండదు అనిపించేది. ఎందుకంటే గంటలసేపు ఉప్పు నీళ్లలోనే మునిగి తేలాలి. దీంతో ఒళ్లంతా జిగురుగా అయిపోతుంటుంది. కానీ సముద్రంతో అలా సయ్యాటలాడటం చెప్పలేనంత థ్రిల్లింగ్‌గానూ ఉండేది. దీనికితోడు అమ్మానాన్నల ప్రోత్సాహం, తమిళనాడు ప్రభుత్వం ఆర్థిక చేయూత నన్ను ముందుకు నడిపించాయి.

**.. గాలినీ నీటినీ జయిస్తేనే...**

పోటీ తరవాత వచ్చే ప్రశంసలతో కష్టాన్ని మర్చిపోతాం. కానీ సెయిలింగ్‌లో శిక్షణ చాలా క్లిష్టతరం. రోజుకి మూడు గంటలు సెయిలింగ్, మరో మూడు గంటలు వ్యాయామాలు, మరోగంట తరగతిలో పాఠాలుంటాయి. నీటిలోకి వెళ్లిన వెంటనే ప్రశాంతంగా అనిపిస్తుంది. దాన్ని ఆస్వాదిస్తూ కాస్త ముందుకెళ్లామో లేదో.. పోటెత్తే అలలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటాయి. ఇక్కడి సముద్రంలోకి వెళ్లేసరికి ఉన్నట్టుండి కెరటాలు ఉవ్వెత్తున ఎగసి పడుతుంటాయి. ఉప్పుగాలి వేగంగా వీస్తూ ఈడ్చి కొడుతుంటుంది. ఒళ్లంతా సూదులతో గుచ్చినట్లే ఉంటుంది. వాతావరణం ఎప్పుడెలా మారుతుందో చెప్పలేం. నిర్దేశించిన మార్గంలో వేగాన్ని ఓ పట్టాన అందుకోలేం. మొత్తం మీద ఈ నక్రీడలో సముద్రం. గాలి, ఉష్ణోగ్రత, అటుపోట్లు ప్రతీదీ మన ఓపికని పరీక్షిస్తుంటాయి. వీటిని ఎదుర్కొనేందుకు శారీరక, మానసిక సామర్థ్యం ఉండాలి. అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవాలి. వీచే గాలినీ ఎగసిపడే అలల్నీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలి. అప్పుడే లక్ష్యాన్ని చేరుకోగలం. సెయిలింగ్ చేయడమంటే కెరటాలపై స్వారీ చేయడమే. అయితేనేం. ఆ నీలిసముద్రంలో ఒక్కరమే ఉన్నప్పుడు సువిశాల ప్రపంచాన్ని గెలిచినంత ఆనందం కలిగేది. ఎంతో స్వేచ్ఛగా అనిపించింది. దాంతో ఎంత కష్టమైనా ఇదే జీవితం అనుకున్నా. పట్టుదలతో సాధన చేశా. ప్రతిగా శిక్షణ తీసుకున్న మూడేళ్లకే చెన్నైలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్నేషనల్ రెగట్టా ఈవెంట్‌లో అవకాశం వచ్చింది. తరవాత దేశం తరపున రెండుసార్లు ఆసియా క్రీడల్లో పాల్గొన్నా. అమెరికాలోని మియామిలో జరిగిన 'హెంపెల్ సెయిలింగ్ ప్రపంచకప్ సిరీస్'లో కాంస్య పతకాన్ని గెలిచిన తొలి భారతీయ మహిళగా నిలవడం నాకు మరింత ఉత్సాహాన్నిచ్చింది. ఒమన్‌లో జరిగిన ఆసియా నక్రీడల్లో పాల్గొని ఇండియా తరఫున టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన తొలి ఇండియన్‌గా కాదు, ఆసియన్‌గానూ నిలవడంతో నా మీద నాకు మరింత నమ్మకం పెరిగింది. జాతీయ, అంతర్జాతీయ సెయిలింగ్ ఛాంపియన్‌షిప్‌లలో 20కి పైగా పతకాలు గెలుచుకున్నా. ఇప్పుడు రెండోసారి 2024లో సమ్మర్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించడం గర్వంగా ఉంది. ఈ ఏడాది ఆగస్టులో జరగనున్న పోటీలో విజేతగా నిలవడం నా లక్ష్యం. మెకానికల్ ఇంజినీరింగ్ చదివా. ఎంబిఎ చేస్తున్నా. అమ్మాయిలూ ఈ రంగంలోకి రావాలి. పట్టుదల, సహనం ఉంటే ఎంతటి సాహస క్రీడలోనైనా పాల్గొని విజయాన్ని అందుకోవచ్చు. □



## చెలి చిట్కా

కొత్తచీపురు ఎక్కువ కాలంరావాలంటే కొంచెం నీటిలో ఉప్పు వేసి వేడి చేయండి వేడి చేసిన నీటిలో చీపురు మొదళ్ళను నాన బెట్టండి. □

# శరీరాన్ని చల్లబరిచే చంద్రభేదన !

వేసవిలో ఉపశమనం కోసం ఒకసారి చంద్రభేదన ప్రాణాయామాన్ని ప్రయత్నించి చూడండి. ఇది పిల్లల నుంచి పెద్దల వరకూ ఎవరైనా సుళబంగా చేయవచ్చు.



ముందుగా పద్మాసనంలో కూర్చోవాలి. వెన్నెముక నిటారుగా ఉంచి కళ్లుమూసుకోవాలి. ఎడవ చేతిని చిన్‌ముద్రలో ఉంచి, కుడిచేతిని నాసికా ముద్రలో అంటే.. చూపుడువేలు, మధ్యవేలు లోనికి మడిచి బొటనవేలిలో ఉంచి కుడిచేతిని నాసికా ముద్రలో అంటే.. చూపుడువేలు, మధ్యవేలు లోనికి మడిచి బొటనవేలితో మీ కుడివైపు నాసికా రంధ్రాన్ని మూసి, ఎడమ నాసికా రంధ్రం ద్వారా దీర్ఘశ్వాస తీసుకోవాలి. ఆపై ఉంగరం, చిటికెన వేళ్లని దగ్గరగా చేర్చి రెండిటితో ఎడమ నాసికా రంధ్రాన్ని మూసి, కుడివైపు నుంచి శ్వాసను బయటకి వదలాలి. ఈ క్రమంలో ఊపిరి బిగపట్టడం వంటివి చేయకూడదు. ఇలా ఎడమ వైపు నుంచి శ్వాస తీసుకుని కుడివైపు వదులుతూ, 15 సార్లు, చొప్పున రోజూ పావుగంట చేయాలి. చివరగా కళ్లుమూసుకొని విశ్రాంతి తీసుకోవాలి. ఈ ప్రాణాయామం చేయడంవల్ల వేసవిలో శరీర ఉష్ణోగ్రత తగ్గి, హాయిగా అనిపిస్తుంది. రక్తపోటు, ఫైల్స్ అదుపులో ఉంటాయి. మానసిక ప్రశాంతత చేకూరు తుంది. వీటితోపాటు శరీరాన్ని చల్లగా ఉంచదానికి మంచినీటితో పాటు మజ్జిగ, కొబ్బరినీళ్లు, పండ్ల రసాలు తీసుకుంటే మంచిది. కఫం, ఆస్తమా ఎక్కువ ఉన్నవారు ఈ ఆసనానికి దూరంగా ఉండాలి. టీ, కాఫీలు తగ్గించాలి. □

# మౌనానికి కారణం

**కొంత మంది అమ్మాయలు ఆకస్మాత్తుగా మాట్లాడటం తగ్గిస్తారు. పలకరించినా కూడా సరైన సమాధానమివ్వకుండా నిత్యం ఏదో కోల్పోయినట్లు ఉండటం చూసి తల్లిగా ఏం చేయాలో తెలియడం లేదు. ఇటువంటప్పుడు పిల్లలను సాధారణ స్థితికెలా తీసుకురావాలో చెబుతున్నారు నిపుణులు.**

పిల్లలు ఎదుగుతున్నప్పుడు పలురకాల భావోద్వేగాలకు గురవుతుంటారు. చదువులో అనుకున్న ర్యాంకు సాధించలేకపోవడం, ఇంట్లోవాళ్లు అడిగింది ఇవ్వకపోవడం వంటివి ఏవైనా కావొచ్చు. ఇటువంటి సందర్భాల్లో మౌనాన్ని వారెక్కువగా ఆశ్రయిసానతరు. అలాగే ఏదో కోల్పోయిన భావన వాళ్లలో కనిపిస్తుంది. ఈ మార్పును అమ్మానాన్నలే గుర్తించగలగాలి. ఆపై ముందు వాళ్ల మనసు తెలుసుకోవడానికి ప్రయత్నించాలి. ప్రేమగా దగ్గరకు తీసుకుని ఏది ఏమైనా మేమున్నామనే బరోసానివ్వాలి. వాళ్ల మనసులోని మాటను బయటకు చెప్పే ధైర్యాన్నివ్వగలగాలి. నిందించకూడదు..



ఏదైనా పొరపాటు జరిగినా, మార్కులు తగ్గినా, అనుకున్న సీటు సంపాదించలేకపోయినా.. పిల్లలను వెంటనే నిందించకూడదు. నిన్ను చదివించడానికి మేమెంత కష్టపడుతున్నాము.. నీకు చదువు వృథా వంటి మాటలతో గాయపరచకూడదు. అప్పటికే వారెంతో ఆందోళన చెందుతుంటారు. అటువంటి సమయంలో వారికి వేదన కలిగిస్తే కుంగుబాటుకు దారితీసే ప్రమాదం లేకపోలేదు. అలా కాకుండా మరోసారి ప్రయత్నిస్తే అనుకున్నది సాధించగలమనే ధైర్యాన్నిస్తే మంచిది. ప్రతి చిన్న విషయాన్ని ప్రతికూలతగా ఆలోచించకుండా సానుకూల ధోరణి అలవడేలా చేయాలి. అప్పుడే వారిలో తిరిగి మరోసారి కృషి చేద్దామనే ఆలోచన మొదలవుతుంది.

**స్ఫూర్తి నింపాలి...** ఏ విషయాన్నైతే తమ సమస్యగా భావిస్తున్నారో దాన్ని పరిష్కరించుకునే పలు మార్గాలను వారెదుట ఉంచాలి. తీరని సమస్య అంటూ లేదని అవగాహన కలిగించాలి. ఇవన్నీ వారిలోని ఆత్మన్యూనతను దూరం చేసి, ప్రేరణ పొందేలా చేస్తాయి. అంతేకాదు, దేన్నైనా సాధించగలిగే సామర్థ్యం నీలో ఉందంటూ ఉత్సాహపరచాలి. గతంలో తను చేసిన సాధనలను గుర్తు చేసి ప్రశంసించాలి. ప్రతిభను మెచ్చుకుంటూ.. ముందడుగు వేసేలా ప్రోత్సహిస్తే చాలు. చదువులోనే కాదు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకూ ఎదురు నిలిచి పోరాడే తత్వాన్ని నేర్చుకుంటారు. అనుకున్నవన్నీ సాధించి విజేతలుగా నిలుస్తారు. □

# ప్లాస్టిక్‌తో ముప్పు



ప్లాస్టిక్ వినియోగం విషయంలో చాలామందికి ఈ సందేహం ఉంటుంది. ప్లాస్టిక్, క్యాన్సర్ మధ్య గల సంబంధాన్ని పరిశీలిస్తే.. ప్లాస్టిక్ తయారీ వాడే రసాయన సమ్మేళనాలు ఇందుకు కారణమవుతుంటాయి. ప్లాస్టిక్ తయారీ పరిశ్రమల్లో ఈ సమ్మేళనాలు గ్యాస్ రూపంలో బయటకు వస్తాయి. వాటిని పీల్చినప్పుడు కొంత ప్లాస్టిక్ కరిగి జీర్ణకోశంలోకి ప్రవేశించే అవకాశం ఉంది. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. కాబట్టి, ఫుడ్ గ్రేడ్ కాని ప్లాస్టిక్ వస్తువుల్లో వేడి పదార్థాలను పెట్టకపోవడం, అవెన్‌లో పెట్టి వేడి చేయకపోవడం, అలాంటి వస్తువులను వాడకపోవడం మంచిది. అలాగే క్యాన్సర్‌ను కారణమయ్యే రసాయనాలను విడుదల చేసే పరిశ్రమలకు దూరంగా ఉండడం అన్ని రకాలుగానూ మంచిది. ఏ రకంగా ఇనా సర్వే ప్లాస్టిక్ వినియోగానికి సాధ్యమైనంత వరకు దూరంగా ఉన్నప్పుడే ఇటు క్యాన్సర్ అటు ఇతర ఆరోగ్యాల ముప్పును తగ్గించు కోవచ్చు. □

# బుజ్జాయిలకూ జలకాలాట..

**అడపా దడపా వర్షాలు పడినా.. ఆ చల్లదనం కొద్దిసేపే కదూ! పగలు వేడి,** దానికితోడు ఉక్కబోత, ఈ చిరాకుకి ఎన్నిసార్లు స్నానం చేసినా తక్కువే అనిపిస్తుంది.



అయితే ఈ ఇబ్బంది మనకే కాదు పసివాళ్లకీ ఉంటుంది. అందుకే వాళ్లనీ నీటిలో కాసేపు అడుకోనివ్వడం. దీనివల్ల బోలెడు అదనపు ప్రయోజనాలు ఉన్నాయి.

◆ చక్కకగా నిద్రపడుతుంది. చర్మం మృదువుగా అవుతుందని రోజూ వేడినీటి స్నానాలు, నలుగు పెట్టడం వంటివి చేయొద్దు. అసలే సున్నితమైన చర్మం. ఎరుపెక్కడం, అలర్జీలకు దారితీస్తాయి. నూనె మర్దనా, గోరువెచ్చని నీటితో స్నానం చాలు. అలాగని సబ్బునీ అతిగా వాడొద్దు. ఒకపూట దాంతో చేయించినా.. మరోపూట కేవలం నీటిని పోస్తూ చేత్తో రుద్ది కడిగితే సరి పోతుంది అంటారు నిపుణులు.

◆ఒక టబ్బుని గోరువెచ్చని నీటితో నింపి, అరకప్పు పాలు పోయండి. ఆ నీటిలో చిన్నారులను కూర్చోబెట్టి, ఆడుకొనిస్తే సరి. వాళ్లకీ హాయిగా ఉంటుంది. చర్మానికీ కావాల్సిన తేమ అందుతుంది. తేనె, కస్త్రా వెనెగర్ కలిపినా మంచిదే. వీటిల్లోని యాటీ బ్యాక్టీరియల్ గుణాలు దద్దుర్ల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. చివర్లో గోరువెచ్చని నీటితో మరోసారి ఒళ్లంతా కడిగితే చాలు.

◆ టబ్బులో గోరువెచ్చని నీటిని పోసి, కొన్ని బొమ్మలు వేసి కూర్చోబెట్టండి. నీటిని కొడుతూ, బొమ్మలతో ఆడుగతూ ఉంటారు. కదా! దీని వల్ల వారిలో మోటార్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయట. కంటకీ, చేతికీ, మధ్య సమన్వయం కూడా ఏర్పడుతుంది. అంతేకాదు, నీటితో ఆట వాళ్లల్లో విశ్రాంతి భావననీ కలిగిస్తుంది. దీన్ని కేవలం ఆటగానే భావించొద్దు. ఇది వారికి ఏకాగ్రతను పెంచే సాధనం కూడా. అందుకే జలకాలాటను చిన్నారి రోజువారీ ప్రక్రియలో తప్పక భాగం చేయమంటారు నిపుణులు. అయితే.. నెలల నుంచి ఆరేళ్ల వయసు వరకు పిల్లల నీటితో ఆడుతోంటే ఎవరో ఒకరు పెద్దవాళ్లు పక్కనే ఉండటం తప్పనిసరి. అప్పుడే ఎలాంటి ప్రమాదాలకూ తావుండదు. □

# 'రామభక్త హనుమాన్'



**రామానామాన్ని స్మరించినంతలో** ఆ రామునికన్నా ముందుగా ఆంజనేయుడు పలుకుతాడని నమ్ముతారు భక్తులు. 'రామభక్త హనుమాన్' అంటూ ప్రేమగా పిలుచుకుంటారు. తమను సర్వదా రక్షిస్తాడని నిండైన భక్తితో ఆరాధిస్తారు.

భక్తి నవవిధాలు. అందులో స్మరణ భక్తికి, దాస్యభక్తికి ఆంజనేయుడు ప్రబల ప్రతీక. అంజనీదేవి పుత్రుడు కనుక ఆంజనేయుడని, వాయుదేవుని అంశతో పుట్టినవాడు కనుక మారుతి, పావని అని, హనువు (దవడ) దెబ్బతిన్న కారణంగా హనుమతుడని ఆ పవనతనయుడికి ఎన్ని పేర్లో!

హనుమంతుడు జన్మతంః వానరం. పరమశివుని మరో రూపమైన రుద్రుని అంశతో, అగ్నితేజంతో, వాయుబలంతో జన్మించినవాడు. పసివాడుగానే ఆకాశంలోకి ఒక్క ఎగురు ఎగిరి, భానుడి వద్దకు వెళ్లాడు. ఏకంగా 24 లోకాలను తల్లడిల్ల చేయగల మహోగ్ర తేజోసంపన్నమైన సూర్య బింబాన్నే మింగబోయాడు మహాశక్తిమంతడూర ఆంజనేయుడు. జ్ఞానం, బలం, ధైర్యం, వీరం, సాహసం, యోగం, వేగం, భక్తి, శక్తి–ఇలా అన్నిటినీ కలిగి ఉన్న పరాక్రమశాలి హనుమంతుడు. లోకైక శక్తికి ఏకైక ప్రతీక హనుమ. అందుకే దైహిక శక్తినిచ్చే వ్యాయామ శాలలకు



'హనుమాన్' అని పేరు పెట్టుకుంటారు. □

ఆధ్యాత్మికం

# ఆరోగ్యానికి ఆవ ఆకు

**తాలింపులో వేసే అర చెంచా ఆవాలు కూర,** చారుల రుచిని అమాంతం పెంచేస్తాయి. ఆవాల పొడి వేయడం వల్లే కూరగాయ పచ్చళ్లు గొప్పగా ఘుమాయిస్తాయి. ఇలా మన ప్రాంతాల్లో ఆవాలను ఎక్కువగానే ఉపయోగిస్తాం. కానీ ఆ ఆకు తినే అలవాటు పెద్దగా లేదు. నిజానికి ఇది చాలా మంచిదంటున్నారు ఆహార నిపుణులు. పాలకూర, మెంతికూరల్లా ఆవాకు కూడా శ్రేష్ఠమైందని, వీలైనప్పుడల్లా ఏదో ఒక రూపంలో తినేందుకు ప్రయత్నించమని చెబుతున్నారు. ఆవాకును కంది, పెసర, శనగ, పప్పులతో కలిపి వండొచ్చు. దీన్నిఆలివ్ నూనెలో వేయించి, కారం, ఉప్పు, వెల్లుల్లి, నిమ్మరసం వేస్తే సైడ్ డిష్ అయిపోతుంది. సలాడ్ రూపంలో అయితే పిల్లలూ పెద్దలూ అందరికీ చేసేబజ్జీలు పాలకూర పకోడీల్లానే ఘుమాయిస్తాయి. ఆవాకు ఎ, బి1, బి3, బి6, సి, ఇ, కె మిటమిన్లు, ప్రొటీన్లు, కాపర్ ఇలా శరీరానికి అవసరమైనవెన్నో ఉన్నాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాధులను తరిమి కొట్టేయాంటీఆక్సిడెంట్స్ ఆవాకులో విస్తారంగా ఉన్నాయి. ఇది టైప్–2 డయాబెటిస్, గుండెజబ్బులను నిరోధిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. ఒత్తిడి, ఆందోళనల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. రక్తం గడ్డకుండా చేస్తుంది. ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. కంటిచూపును మెరుగుపరుస్తుంది. ఆవాకు మతిమరపును కూడా తగ్గిస్తుందని ఇటీవలి పరిశోధనల్లో తేలింది. ఇన్ని లాభాలున్న ఈ ఆకును మనమూ తిందామా. □



# భారత్, పాక్‌కు షాకే లక్ష్యం



## హేమా హేమీలను ఢీ కొట్టే దిశగా ఐర్లాండ్

### ఎ గ్రూప్‌లోని జట్ల బలాబలాలు ఇవే

### టి 20 వరల్డ్ కప్ కోసం పోటీలో దిగ్గజాలు

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీలో భారత్, పాకిస్థాన్ జట్లకు షాక్ ఇచ్చే లక్ష్యంతో ఐర్లాండ్ బరిలోకి దిగుతోంది. వీటితో పాటు గ్రూప్ ఏ లోని హేమా హేమీలను సైతం ఢీ కొట్టి గ్రూప్ దశ దాటాలన్న పట్టుదలతో ఆ జట్టు టోరీలో అడుగు పెడుతోంది. అయితే దాయాది దేశాల భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య సమరం పైనే అందరి దృష్టి కేంద్రీకృతమైంది. ఆ జట్లే భారతన, పాకిస్థాన్ జట్ల మధ్య హై ఓల్టేజీ పోరు కారణంగా గ్రూప్ ఏ పైనే ఆసక్తి నెలకొంది. ఈ గ్రూప్‌లో వీటితో పాటు, ఐర్లాండ్, అమెరికా, కెనడా ఉన్నాయి. ఈ ప్రపంచ కప్ లీగ్ దశలో భారత్ జట్టు తమ మ్యాచ్‌లన్నీ అమెరికాలోనే ఆడనుంది. ఈ నేపథ్యంలో న్యూయార్క్ లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ నెల 5వ తేదీన టీమిండియా, ఐర్లాండ్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. ఇదే సమయంలో గ్రూప్ ఏ లోని జట్ల బలాబలాలను పరిగణలోకి తీసుకుంటే వరుసగా ఎనిమిదో టీ 20 ప్రపంచ కప్ ఆడనున్న ఐర్లాండ్ జట్టును తక్కువ అంచనా వేయడానికి వీలు లేదు. కొన్నేళ్లగా ఆటలో మంచి ఫామ్ కనపరచి ఆకట్టు కుంటోంది. పాకిస్థాన్‌పై టీ 20లో గెలుపొందిన ఉత్సాహంతో గతంలో ఆఫ్గానిస్థాన్, బంగ్లాదేశ్‌పైనానూ విజేతగా నిలిచింది. దీంతో ఈ గ్రూపంలోనూ అమెరికా, కెనడాపై ఐర్లాండ్ ఆధిపత్యాన్ని సంపాదించేందుకు సిద్ధమవుతోంది. ఇదే సమయంలో భారత్ లేదా పాకిస్థాన్‌కు షాకిచ్చి గ్రూప్ దశ నుండి బయటపడాలన్న లక్ష్యంతోనే ఐర్లాండ్ జట్లు టోర్నీలోకి ప్రవేశిస్తోంది. కెప్టెన్ స్టిర్లింగ్, బల్‌బిర్నీ, టెక్టార్, టకర్, అడైర్, కాంఫర్‌తో జట్టు పొజిషన్ బలంగానే ఉంది. బౌలింగ్‌లో మెకార్తి, క్రెయిగ్ యంగ్, జోష్ లిటిల్ కీలకం కానున్నారు. ఐపీఎల్‌లో గుజరాత్‌కు ఆడుతున్న లిటిల్‌పై మంచి అంచనాలే ఉన్నాయి. జట్లులోని స్పిన్నర్లు బైన్ వైట్, గారెత్ డెలాని కూడా ప్రభావం చూపేందుకు సిద్ధమవుతున్నారు. కాగా 2007 ఆరంభ ఐసీసీ టీ 20 వరల్డ్ కప్‌లో విజేతగా నిలిచిన తర్వాత టీమిండియా ఈ ఎనిమిది సీజన్లలో మరో సారి దక్కించుకోలేకపోయింది. 2014 ఫైనల్‌లో ఓటమిని చవి చూసింది. చివరిగా 2022లో సెమీస్‌లోనే ఇంటి బాట పట్టింది. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత మరో ఐసీసీ టోర్నీలో నెగ్గని భారత్, ఇప్పుడు ఈ టీ 20 గెలుపుతో కమ్ బ్యాక్ ఇవ్వాలని ఆశిస్తోంది. నంబర్ వన్ టీ 20 జట్టుగా బరిలో దిగనున్న రోహిత్ సేనపై అభిమానుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. జట్టుకు కూడా వరల్డ్ కప్ గెలిచే సత్తా ఉంది. టైటిల్ ఫేవరెట్లలో ఒకటైన భారత్ సీనియర్లు, జూనియర్లతో సమతూకంగా కన్పిస్తోంది. విధ్వంసకర బ్యాటర్లు, మెరుపు వేగంతో వికెట్లు పడగొట్టే నైపుణ్యం కలిగిన బౌలర్లు భారత్ జట్టును విజయతీరాల వైపు తీసుకెళ్లేందుకు పట్టుదలతో ఉన్నారు. మరోపక్క 2009 టీ 20 వరల్డ్ కప్‌ను ముద్దాడిన పాకిస్థాన్ జట్టు ఈ టైటిల్‌ను కూడా చేజిక్కించుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. 2022లో చివరి వరకూ వచ్చి ఓటమిపాలైన పాక్ జట్టు, ఈ సారి కప్‌ను కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. నిరుడు వన్డే ప్రపంచ కప్‌లో పాక్ ఘోర వైఫల్యం వల్ల కెప్టెన్‌గా వేటు ఎదుర్కొన్న బాబర్ అజామ్ మళ్లీ జట్టు సారధ్య బాధ్యతలు చేపట్టాడు. కాగా 2011 వన్డే ప్రపంచ కప్‌లో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన కోచ్ కిర్‌స్టెన్ ఇప్పుడు పాక్‌కు కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. తన శిక్షణలో జట్టు మంచి ఫామ్ కనపరుస్తుందని భావిస్తోంది. ఇక పేస్ బౌలింగ్‌లో పాక్ దుర్భేద్యంగా కనిపిస్తోంది. నసీం షా, షహీన్ షా ఆఫ్రిది, ఖరీస్ రవూఫ్, సీనియర్ మహ్మద్ అమీర్, అబ్బాస్ ఆఫ్రిది కూడా జట్టులో కీలకం కానున్నారు. కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లో 54 మ్యాచ్‌లాడిన పాక్ స్పిన్నర్ ఇమాద్ వసీంకు అక్కడి పరిస్థితులు కొట్టిన పిండే. ఇక టీ 20 వరల్డ్ కప్‌లో డెబ్యూ (ప్రారంభం/తొలి) ఇవ్వనున్న అమెరికా, కెనడాపై ఈ టోర్నీలో పెద్దగా అంచనాల్లేవు. అయితే ఇందులో తమేంటో నిరూపించుకోవాలని రెండు జట్టు ఉవ్విళూరుతున్నాయి.



## ఎఫ్ఐహెచ్ ప్రో లీగ్‌లో భారత్ ఓటమి

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ (ఎఫ్‌హెచ్) ప్రో లీగ్‌లో భారత్ పురుషుల జట్టు ఓటమి పాలైంది. లండన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య బ్రిటన్ చేతిలో పరాజయం చెందింది. స్టార్ ఆటగాళ్లు విఫలం కావడంతో 1-3తో మ్యాచ్ చేజార్చుకుంది. తొలి మ్యాచ్‌లోనే వర్డ్ ఛాంపియన్ జర్మనీకి షాకిచ్చిన హర్మన్‌ప్రీత్ సింగ్ సేన బ్రిటన్‌పై ఆధిపత్యాన్ని సంపాదించే లేకపోయింది. భారత్ జట్టు నుండి అభిషేక్ ఏకైక గోల్ చేయగా, బ్రిటన్ జట్టు అద్భుత విజయంలో బందూరక్ నికోలన్, కల్నన్ విల్‌లు కీలకపాత్ర పోషించారు. జర్మనీపై విజయోత్సాహంతో బ్రిటన్‌తో తలపడిన టీమిండియా తన జోరు చూపించ లేకపోయింది. ఏకంగా ఎనిమిది పెనాల్టీ కార్నర్స్ లభించినా వాటిని హర్మన్‌ప్రీత్ సేన గోల్స్‌గా మలచలేకపోయింది. మరోవైపు బ్రిటన్ సైతం కొన్ని ఛాన్సలు మిస్ చేసుకుంది. అయినా సరే ఆ జట్టు ఆటగాళ్లు మూడు గోల్స్ బాదడంతో భారత్ హాకీ జట్టుకు ఘోర పరాభవం ఎదురైంది.

## తైవాన్ ఓపెన్‌లో స్వర్ణంతో మెరిసిన నయన



ఢిల్లీ: తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్‌లో భారత్ లాంగ్ జంపర్ నయనా జేమ్స్ స్వర్ణంతో మెరిసింది. తైపీలో జరిగిన అథ్లెటిక్స్ ఓపెన్ ఫైనల్‌లో 6.43 మీటర్లు దునికిన ఆమె పసిడి పతకం నెగ్గంది. భారత్‌కు వెలుపల ఇతర దేశాల్లో ఆమెకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం. కాగా ఇదే ఏడాది మార్చి నెలలో బెంగుళూరులోని అంజు బాబీ హై పెర్‌ఫార్మెన్స్ సెంటర్‌లో జరిగిన 3వ ఇండియన్ ఓపెన్ జంప్స్ పోటీల్లో సీజనడ్ లాంగ్ జంపర్ నయన జేమ్స్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణ పతాకాన్ని దక్కించుకుంది. తన రెండవ ప్రయత్నంలో నయన 6.67 మీటర్ల జంప్‌తో తన మునుపటి వ్యక్తిగత అత్యుత్తమ 6.55 మీటర్లను అధికమించింది.



## సూపర్ ఓవర్‌లో నమీబియా విజయం

### సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపించిన మ్యాచ్

### టి 20 వరల్డ్ కప్‌లో నరాలు తెగే ఉత్కంఠ

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024, సీజను 9లో ఒమన్, నమీబియా మధ్య పోరు సస్పెన్స్ థ్రిల్లర్‌ను తలపించింది. విజయం కోసం ఇరు జట్ల ఆటగాళ్లు సమాన స్థాయిలో పోరాడడంతో మ్యాచ్ ఫలితం సూపర్ ఓవర్‌లో తేలింది. ఒమన్‌పై సూపర్ ఓవర్‌లో నమీబియా విజయం సాధించింది. బార్బడోస్ వేదికగా ఒమన్-నమీబియా మధ్య సోమవారం జరిగిన మ్యాచ్‌లో నరాలు తెగే ఉత్కంఠ నెలకొంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్ చేసిన నమీబియా డేవిడ్ వీస్, ఎరాస్మస్ చెలరేగడంతో 6 బంతుల్లో 21 పరుగులు చేసింది. అనంతరం 22 పరుగుల లక్ష్యంతో ఒరిలోకి దిగిన ఒమన్ 6 బంతుల్లో వికెట్ కోల్పోయి కేవలం10 పరుగులు మాత్రమే చేసింది. సూపర్ ఓవర్ బౌలింగ్ చేసిన దేవిస్ వీస్ ఒమన్ బ్యాటర్లకు ఎటువంటి ఛాన్స్ ఇవ్వ లేదు.

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఒమన్ నమీబియా బౌలర్ల ధాటికి 19.4 ఓవర్లలో కేవలం 109 పరుగులకే కుప్ప కూలింది. నమీబియా పేసర్ రూబెన్ ట్రాంపెల్మాన్ 4 వికెట్లతో ఒమన్ పతాకాన్ని శాసించగా, ఆల్ రౌండర్ దేవిస్ వీస్ 3, కెప్టెన్ గైర్హార్ట్ ఎరాస్మస్ 2, స్కోల్డ్ 1 వికెట్ సాధించారు. ఒమన్ బ్యాటర్లలో ఖలీద్ కైల్ 34 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, కెప్టెన్ మక్సూద్ 22 పరుగులతో రాణించాడు. ఇక 110 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నమీబియా కూడా నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి సరిగ్గా 109 పరుగులు చేసింది. దీంతో మ్యాచ్ టై అయింది. కాగా ఈమ్యాచ్ సూపర్ ఓవర్ వరకూ రావంతో ఒమన్ ఆల్ రౌండర్ మెహ్రాన్ ఖాన్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరి ఓవర్‌లో నమీబియా విజయానికి కేవలం 5 పరుగులు మాత్రమే అవసరవ్వగా, ఒమన్ బౌలర్ మెహ్రాన్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేసి తన జట్టును పోటీలో ఉంచాడు. కానీ దురదృష్ట వశాత్తూ సూపర్ ఓవర్‌లో ఒమన్ ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో 3 ఓవర్లు బౌలింగ్ చేసిన మెహ్రాన్ ఖాన్ కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు పడగొట్టడం విశేషం.


## హాకీ ప్రో లీగ్‌లో భారత్ జట్లకు నిరాశ



ఢిల్లీ: ఇంటర్నేషనల్ హాకీ ఫెడరేషన్ ప్రో లీగ్‌లో భారత్ జట్లకు తీవ్ర నిరాశ ఎదురైంది. భారత్ మహిళల, పురుషుల హాకీ జట్లకు, గ్రేట్ బ్రిటన్‌తో లండన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లలో ఓటమి ఎదురైంది. మహిళల విభాగంలో భారత్ ప్లేయర్లు 2-3త పరాభవాన్ని మూటగట్టుకున్నారు. కౌర్ నవ్‌నీత్, దేవి షర్మిల భారత్‌కు రెండు గోల్స్ అందించగా, బ్రిటన్ నుండి చార్లెస్ వాట్సన్ రెండు, పీటర్ ఇసాబెల్లె ఓ గోల్ చేసి ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఇక తొలి మ్యాచ్‌లో జర్మనీని చిత్తు చేసిన పురుషుల జట్టు తాజాగా జరిగిన మ్యాచ్‌లో 1-3తో బ్రిటన్ చేతిలో అపజయం పాలైంది. భారత్ తరపున అభిషేక్ ఒక్కడే గోల్ చేయగా, బ్రిటన్ నుండి నికోలన్ రెండు, కల్నస్ విల్ ఓ గోల్ చేశారు.

## అమూల్, మదర్‌డైరీ పాల ధరల పెంపు

**ముంబై, జూన్ 3:** సామాన్యులకు మరో షాక్ తగిలింది. ద్రవ్యోల్బణం ప్రభావంతో ఇప్పటికే పప్పులు, కూరగాయలు వంటి నిత్యావసరాల ధరలు పెరిగి గుదిబండగా మారిన తరుణంలో ఇప్పుడు పాలధరలు కూడా పెరిగాయి. అన్ని రకాల పాల ఉత్పత్తులపై ధరలు పెంచినట్లు అమూల్ ప్రకటించింది. ఈ మేరకు అమూల్‌బ్రాండ్ పేరిట డెయిరీ ఉత్పత్తుల్ని విక్రయిస్తున్న గుజరాత్ కో ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఒక్కో లీటర్ పాలపై రూ.2 వరకు పెంచుతున్నట్లు ప్రకటన చేసింది. సోమవారం ఉదయం నుంచే పెరిగిన పాల ధరలు అమల్లోకి వచ్చాయి. మిల్క్ ప్రొడక్ట్స్ మాన్యుఫ్యాక్చరింగ్, నిర్వహణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలోనే ఇలా ధరలు సవరించాల్సి వస్తుందని జిసిఎంఎంఎఫ్ పేర్కొంది. తమ అనుబంధ పాల సంఘాలు రైతులకు ఇచ్చే పరిహారాన్ని యేడాది వ్యవధిలో 6 నుంచి 8శాతం మేర పెంచినట్లు తెలిపింది. తాజా పెంపుతో వారికి మరింత మెరుగైన ధర కట్టించేందుకు అవకాశం ఉందని వివరించింది. తాజా పెంపుతో అమూల్ తాజా ధరలు లీటర్‌కు రూ.56గా ఉండగా, అమూల్ గోల్డ్ రూ.68, అమూల్ ఆవు పాలు రూ.57, అమూల్ ఎ2 గేదె పాలు రూ.73గా ఉన్నాయి. అదేవిధంగా అమూల్ బాటలోనే మదర్‌డైరీ కూడా పాల ధరల్ని పెంచేసింది. ఇది కూడా లీటర్‌పై రూ.2 చొప్పున పెంచగా, ఇది జూన్ 3 నుంచే అమల్లోకి వచ్చింది. దీంతో ఇప్పుడు మదర్‌డైరీ ఫుల్ క్రీమ్ మిల్క్ లీటర్‌కు రూ.68కి చేరింది. టోన్డ్, డబుల్ టోన్డ్ మిల్క్ ధరలు వరుసగా రూ.56, రూ.50కి చేరాయి.




## ఒక్కరోజులోనే ఇన్వెస్టర్లకు రూ.14 లక్షల కోట్ల లాభం

### మూడేళ్లలో మొట్టమొదటిసారి సెన్సెక్, నిఫ్టీ ర్యాలీ

**ముంబయి, జూన్ 3:** స్టాక్ మార్కెట్లకు కనీవినీ ఎరుగని లాభాలు వచ్చాయి. మూడేళ్లలో ఎన్నడూలేనివిధంగా నిఫ్టీ 50 రికార్డు స్థాయికి చేరింది. సెన్సెక్స్‌కూడా 2009 ఎన్నికల తర్వాత ఎన్నడూలేనంతగా పెరుగుదల నమోదుచేసింది. ఇన్వెస్టర్లు ఒక్కరోజులోనే 14 లక్షలకోట్లు లాభపడినట్లు తేలింది. నెల రోజులపాటు అప్రమత్తంగా వ్యవహరించిన ట్రేడర్లు తమ కొనుగోళ్లను మళ్లీప్రారంభించారు. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలతో స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా రివ్వున దూసుకుపోయాయి. మరో 24 గంటల్లో దేశ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికల ఫలితాలు వెలువడనుండటంతో ఇన్వెస్టర్లు కూడా ముందస్తు అంచనాలతో కొనుగోళ్లు ముమ్మరం చేసారు. ఒకటవ తేదీ విడుదలచేసిన ఎగ్జిట్‌పోల్స్‌లో మెజార్టీ సంస్థలు ప్రధానినరేంద్రమోడీ ఆధ్వర్యంలోని ఎన్డీయేకూటమి హ్యాట్రిక్ సాధిస్తుందని అంచనాలు వెలువడ్డాయి. కనీసం పదిసంస్థల ఎగ్జిట్‌పోల్స్ ఇదే అంచనాలు తెలిపాయి. దీనితో సెన్సెక్స్ నిఫ్టీలు రెండూ కూడా గరిష్టస్థాయిలో ముగిసాయి. సెన్సెక్స్ 2622పాయింట్ల ఎగువన ప్రారంభం అయి చివరకు 76,583.29 పాయింట్లవద్దముగిసింది. అంతకుముందురోజు 73,961.31 పాయింట్లకు భిన్నంగా 3.8శాతం ఎగువన ముగిసింది. 30షేర్ సెన్సెక్స్ చివరకు 2507 పాయింట్ల ఎగువన ముగిసింది. 76,4489,78 పాయింట్ల వద్ద స్థిరపడింది. 25 కంపెనీల స్టాక్స్ భారీఎత్తున లాభపడ్డాయి. అలాగే నిఫ్టీ 50 సూచీ కూడా 807 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభించి గరిష్టంగా 23,337.90 పాయింట్లు నమోదుచేసింది. ముందురోజు 22,530.70 పాయింట్లవద్ద స్థిరపడితే సోమవారం 808 పాయింట్లు పెరిగి 3.6శాతం లాభపడింది. చివరకు 23,263.90పాయింట్ల వద్ద స్థిరపడి 733 పాయింట్లు ఎగువన స్థిరపడినట్లు తేలింది. ఇన్వెస్టర్లకు భారత్ స్టాక్ మార్కె ట్‌పై విశ్వాసం పెరగడమే ఇందుకు కీలకం. బిఎస్ఇ మిడ్ క్యాప్ సూచి 44,570.97 పాయింట్ల వద్ద స్థిరపడితే స్మాల్‌క్యాప్‌సూచి 48,973.96 పాయింట్ల వద్ద స్థిరపడింది. బిఎస్ఇలో జాబితా అయిన కంపెనీల మార్కెట్ విలువలు 412లక్షల కోట్ల నుంచి 426 లక్షలకోట్లకు చేరాయి. ఇన్వెస్టర్లు ఒక్కరోజులోనే 14 లక్షలకోట్లు ఒక్క సింగిల్ సెషన్‌లోనే లాభపడినట్లు తేలింది. 284స్టాక్స్ రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్‌బిఐ, ఐసిసిఐబ్యాక్, యాక్సిస్, ఎల్అండ్‌టి, మహీంద్ర, ఎయిర్‌టెల్, ఎన్టీపీసి, పవర్‌గ్రిడ్ వంటిసంస్థలు 52వారాల గరిష్టంలో ముగిసాయి. నిఫ్టీలో 43కంపెనీల స్టాక్స్‌లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ,ఎన్టీపీసి, పవర్‌గ్రిడ్, ఓఎన్‌జిసిలు వంటివి టాప్‌స్థాయికి ర్యాలీ తీసాయి. దిగువస్థాయిలో ముగిసిన స్టాక్స్‌లో ఐషర్ మోటార్స్, ఎల్అండ్‌టి మైండ్‌ట్రీ, హెచ్‌సిఎల్‌టెక్,సన్‌ఫార్మా, ఏసియన్ పెయిట్స్, బ్రిటానియా, డాక్టర్‌రెడ్డిస్ ల్యాబ్స్ స్వల్ప హెచ్చు తగ్గులకు లోనయ్యాయి.



## విలాస్ ట్రాన్స్‌కోర్ మెగా లిస్టింగ్




**ముంబై, జూన్ 3:** దేశీయ మార్కెట్లో విలాస్ ట్రాన్స్‌కోర్ లిమిటెడ్ ఐపిఒ ఎంట్రీ ఇచ్చింది. 2006లో స్థాపించబడిన కంపెనీ ప్రధానంగా విద్యుత్ పంపిణీ అండ్ ట్రాన్స్‌మిషన్ భాగాల తయారీ, సరఫరాలో ప్రత్యేకత కలిగి ఉంది. సోమవారం మార్కెట్లోకి అడుగుపెట్టిన విలాస్ ట్రాన్స్ కోర్ షేర్లు రూ.215 వద్ద లిస్టింగ్ నమోదు చేసి ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో అడుగుపెట్టాయి. వాస్తవానికి ఇది కంపెనీ ఒక్కో షేరును ఇష్యూ సమయంలో విక్రయించిన ధర రూ.147 కంటే 46.25 శాతం అధికం. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి రూ.95.26 కోట్లను విజయవంతంగా పూర్తి చేసింది. ఐపిఒలో కంపెనీ 64.8 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఇష్యూ మూడు రోజుల్లో 204 సార్లు సబ్‌స్క్రైబ్ అయింది. నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు తమకు కేటాయించిన కోటాకంటే 400రెట్లు ఎక్కువ కొనుగోలుచేయడంలో ముందంజలో నిలిచారు. ఇక రిటైల్ ఇన్వెస్టర్లు 151సార్లు, క్యూఐబిలు 114 సార్లు సభ్యత్వాన్ని పొంది ఐపిఒపై భారీ ఆసక్తిని కనబరిచారు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరించిన మొత్తాన్ని వ్యూహాత్మక పెట్టుబడులు, వర్కింగ్ కేపిటల్ అవసరాలు, ఫ్యాక్టరీ భవన నిర్మాణంతో పాటు ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించాలని నిర్ణయించింది. అలాగే విస్తరణ ప్రణాళికల్లో భాగంగా మెషినరీ, ప్లాంట్ ఏర్పాటుకు ఖర్చుచేయనుంది. కంపెనీ వ్యాపారాన్ని పరిశీలిస్తే, ప్రాథమికంగా భారతదేశంతో పాటుగా అంతర్జాతీయంగా ట్రాన్స్‌ఫార్మర్ అండ్ పవర్ పరికరాల తయారీదారులకు సేవలనుఅందిస్తోంది. వారి ఉత్పత్తిశ్రేణిలో విద్యుత్ పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్‌లకు అవసరమైనసిఆర్‌జిఒ కోర్లు, కాయిల్స్ వంటి వివిధ ఎలక్ట్రికల్ లామినేషన్ ఉత్పత్తులు ఉన్నాయి.


## మస్క్ రూ.24వేల కోట్లు ఇచ్చేయాల్సిందే..పిటిషన్ దాఖలు

**వాషింగ్టన్, జూన్ 3:** టెస్లా వ్యవస్థాపకులు ఎలాన్‌మస్క్ ఇన్‌సైడ్ ట్రేడింగ్ ద్వారా సంపాదించిన దాదాపు 3 బిలియన్ డాలర్లను అంటే దాదాపు రూ.24వేల కోట్లు తిరిగి వాటాదారులకు ఇవ్వాలని కోర్టులో పిటిషన్ దాఖలైంది. మైకేల్ పెర్రీ అనే టెస్లా షేర్ హోల్డర్ ఈ మేరకు అమెరికాలోని డెలావేర్ ఛాన్సరీ కోర్టులో పిటిషన్ దాఖలు. అందులోని వివరాల ప్రకారం 2022లో టెస్లా కార్లకు భారీగానే డిమాండ్‌ఉంది. కానీ నవంబర్ నెలలో కంపెనీ అంచనాల కంటే అమ్మకాలు తగ్గిపోయాయి. జనవరి 2023లో వెలువడిన నాలుగో త్రైమాసిక ఫలితాల కంటే ముందే మస్క్ చాకచక్యంగా షేర్లు విక్రయించి లాభాలు పొందారు. కంపెనీ సేల్స్ ఇతర విషయాలు తెలుసుకునేందుకు మస్క్‌కు యాక్సెస్ ఉంటుంది. అందుకే ఇన్‌సైడ్ ట్రేడింగ్ ద్వారా ఫలితాల ముందే షేర్లు విక్రయించారు. 2022లో మస్క్ మొత్తం 7.5బిలియన్ డాలర్లు విలువ చేసే షేర్లను అమ్మారు. నవంబర్-డిసెంబర్‌లో ఇన్‌సైడ్ ట్రేడింగ్ ద్వారా మస్క్ 3బిలియన్ డాలర్లు లాభం పొందారు. టెస్లా సిఇఒ పదవిలో ఉన్న ఎలాన్‌మస్క్ నిబంధనలకు విరుద్ధంగా సంపాదించిన లాభాలను వెంటనే వాటాదారులకు తిరిగిచ్చేలా ఆదేశించాలని మైకేల్ పెర్రీ కోర్టునుకోరారు. మస్క్ షేర్లను విక్రయించేలా టెస్లా డైరెక్టర్లు కూడా కార్పొరేట్ నియమాలకు విరుద్ధంగా వ్యవహరించాలని ఆరోపించారు. అయితే ఈ విషయంపై రాయిటర్స్ టెస్లాను వివరణ కోరగా ఎలాంటి స్పందన రాలేదని కొన్ని కథనాలు తెలిపాయి.



## విమాన సంస్థల రాబడి రూ.2.49 లక్షల కోట్లు: ఐఎటిఎ

**ముంబై, జూన్ 3:** 2024లో ప్రపంచ విమానయాన సంస్థలు 30 బిలియన్ డాలర్లు అంటే రూ.2.49 లక్షల కోట్ల నికర ఆదాయాన్ని ఆర్జించగలవని ప్రపంచ ఎయిర్ లైన్స్ అసోసియేషన్ అంచనా వేసింది. ఇది దాని మునుపటి అంచనా 25.7 బిలియన్‌ల నుంచి పెరిగింది. అలాగే 2024 లో విమానాల్లో దాదాపు ఐదు బిలియన్ల మంది ప్రయాణికులు ప్రయాణించవచ్చని, ఇది మహమ్మారి గరిష్ట స్థాయిని అధిగమించి కొత్త రికార్డు అని ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఈ యేడాది ఎయిర్‌లైన్ పరిశ్రమ మొత్తం రాబడులు దాదాపు 10శాతం పెరిగి 996 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నట్లు ఐఎటిఎ తెలిపింది. దుబాయ్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ (ఐఎటిఎ) వార్షిక జనరల్ మీటింగ్ సందర్భంగా డైరెక్టర్ జనరల్ విల్లీ వాల్ష్ మాట్లాడుతూ, కరోనా కాలంలో తీవ్ర ఇబ్బందులు పడినటువంటి విమాన పరిశ్రమ క్రమంగా వృద్ధి చెందుతుంది. మహమ్మారి నష్టాలను పరిగణనలోకి తీసుకుంటే ఇది గొప్ప విజయం అని అన్నారు. నిస్సందేహంగా, వ్యక్తులు, ఆర్థిక వ్యవస్థల ఆశయాలు, శ్రేయస్సుకు విమానయానం చాలా ముఖ్యమైనది. ఎయిర్‌లైన్ లాభదాయకత ను బలోపేతం చేయడం, ఆర్థిక స్థితిస్థాప కత పెరగడం చాలా ముఖ్యం అని ఆయన అన్నారు. బలమైన గణాంకాలు ఉన్నప్పటికీ, విడిభాగాలు, కార్మికుల కొరత, వాతావరణ మార్పులకు సంబంధించిన సవాళ్ల కారణంగా విమానయాన సంస్థల ఖర్చులలో తీవ్ర పెరుగుదల కనిపిస్తుందని, మొత్తం ఖర్చులు కూడా ఈ యేడాది రికార్డుస్థాయికి చేరుకోవచ్చని, అవి 9.4 శాతం పెరిగి 936 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని ఐఎటిఎ తెలిపింది.



# వాణిజ్యం

## క్రోనాక్స్ ల్యాబ్ సైన్సెస్ ఐపిఒ షురూ..

**న్యూఢిల్లీ, జూన్ 3:** స్పెషాలిటీ కెమికల్ కంపెనీ క్రోనాక్స్ ల్యాబ్స్ సైన్సెస్ ఐపిఒ సోమవారం ప్రారంభమైంది. జూన్ 5న షేర్ల సబ్‌స్క్రిప్షన్ ప్రక్రియ ముగియనుంది. షేరు ధరల శ్రేణిని రూ.129-136గా నిర్ణయించింది. ఇన్వెస్టర్లు కనీసం 110 షేర్లపై రూ.14,960 పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఈ ఐపిఒలో పూర్తి షేర్లు ఆఫర్ ఫర్ సేల్ కింద అందుబాటులో ఉండనున్నాయి. ఎలాంటి కొత్త షేర్లను జారీ చేయడం లేదు. గరిష్ఠ ధర రూ.130.15 కోట్లు సమీకరించనుంది. ఈ నిధులన్నీ షేర్లు విక్రయించనున్న ఇన్వెస్టర్లు, ప్రమోటర్లకే చెందనున్నాయి. వడోదర కేంద్రంగా పనిచేస్తున్న క్రోనాక్స్ కొంత ప్రత్యేక రసాయనాలను తయారు చేస్తోంది. ఫార్మా, బయోటెక్- శాస్త్ర పరిశోధనలు- పరీక్షలు, వ్యక్తిగత సంరక్షణ, అగ్రోకెమికల్స్, పశువుల ఆరోగ్యం, మెటలర్జీవంటి పరిశ్రమల్లో వీటిని ఉపయోగిస్తారు. వడోదరలో క్రోనాక్స్ ల్యాబ్‌కు మూడు పరిశోధన, తయారీ కేంద్రాలున్నాయి. దహేజ్‌లో మరో తయారీ యూనిట్‌లో ఏర్పాటు చేయడానికి స్థలం కొనుగోలు చేసింది.

## టెక్ మహీంద్రా 'కామ్‌వివా'కి కొత్త సిఇఒ

**ముంబై, జూన్ 3:** టెక్‌మహీంద్రా అనుబంధసంస్థ అయిన డిజిటల్ సొల్యూషన్స్ ప్రొవైడర్ కామ్‌వివాకి కొత్త సిఇఒనియమితులయ్యారు. రాజేష్ చంద్రమణిని సిఇఒ, హోల్ టైమ్ డైరెక్టర్‌గా నియమిస్తున్నట్లు కంపెనీ ప్రకటించింది. 2014 మేలో పదవీ విరమణ చేసిన మనోరంజన్ 'మావో' మహాపాత్ర నుంచి రాజేష్‌చంద్రమణి పగ్గాలు చేపట్టారు. కాగా కామ్‌వివా బోర్డులో నాన్‌ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా మహాపాత్ర కొనసాగుతారని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. రాజేష్ చంద్రమణి గతంలో టెక్ మహీంద్రాలో సీనియర్ నాయకత్వ బాధ్యతలను నిర్వహించారు. ఆయన అక్కడ కమ్యూనికేషన్స్, మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్‌విభాగంలో యూకే, యూరప్, మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా, ఆసియా పసిఫిక్, జపాన్, భారత్‌లో వ్యూహాత్మక మార్కెట్లకు బిజినెస్ యూనిట్ హెడ్‌గా పనిచేశారు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.